RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

తెలంగాణ తల్లి

**మూడు రాష్ట్రాల్లో రెండు రోజుల పర్యటన**

ప్రధాని మోడీ పర్యటన షెడ్యూల్ ఖరారు

21న విశాఖలో అంతర్జాతీయ యోగాకు హాజరు

2

వివరాలకు
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సపుంటి:17 | సంచిక:62 | ఎడిటర్. బి. వెంకన్న | శుక్రవారం,జూన్20,2025 | పేజీలు:12 వెల: రూ.5/-

## నిధులు జమ కాకుంటే
# అధికారులను కలవండి

**రైతులకు మంత్రి తుమ్మల సూచన**



**హైదరాబాద్, జూన్19 తెలంగాణ పత్రిక: :** రైతు భరోసా నిధులు జమకాని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హత ఉండి.. బ్యాంకు అంకౌట్లలో డబ్బులు పడని రైతులు స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మరోవైపు.. రాష్ట్రంలో కొత్తగా భూముల యాజమాన్యం పొందిన రైతులకు కూడా రైతు భరోసాకు అర్హులవుతారని ప్రభుత్వం తెలిపిన

➤ మిగతా 2వ పేజిలో..

## నాలుగోసారి సిట్ ముందుకు ప్రభాకర్ రావు

**ట్యాపింగ్ సమాచారం ఆధారంగా వరుస ప్రశ్నలు**

**హైదరాబాద్, జూన్19 తెలంగాణ పత్రిక: :** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సిట్ ముందు విచారణకు హాజరయ్యారు. నాలుగోసారి ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నిస్తున్నారు. 2023 నవంబర్ 15న 600 మంది ఫోన్లు ట్యాప్‌పై ప్రభాకర్ రావును సిట్ ఆఫీసర్లు విచారించారు. ఇప్పటి వరకు ఎవరెవరి ఫోన్లు ట్యాప్ జరిగిందనే దానిపై ప్రణీత్ రావు, తిరుపతన్న, భుజంగరావు, రాధాకిషన్‌రావు ఇచ్చిన స్టేట్‌మెంట్లపై సుదీర్ఘంగా మూడు సార్లు విచారణ జరిపి ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్‌ను

➤ మిగతా 2వ పేజిలో..

## ఎల్‌బి స్టేడియంలో నేడు యోగా

**ఏర్పాట్లను పరిశీలించిన కిషన్ రెడ్డి**

**హైదరాబాద్,జూన్19 :** అంతర్జాతీయ యోగా దినోత్సవం-2025ను పురస్కరించుకుని ఎల్బీ స్టేడియంలో ఉక్కు మరియు బొగ్గు, గనుల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం

➤ మిగతా 2వ పేజిలో..

## మెట్రో రెండోదశకు
# అనుమతించండి

- హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యకు ఇదే పరిష్కారం
- 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-2 డిపిఆర్ అందించాం
- కేంద్రమంత్రి ఖట్టర్‌తో భేటీలో సిఎం రేవంత్ రెడ్డి వినతి
- బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తోనూ చర్చలు



**న్యూఢిల్లీ, జూన్19 తెలంగాణ పత్రిక:** మెట్రో రెండోదశకు వెంటనే అనుమతులు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఢిల్లీలో కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తో ఆయన నివాసంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సమావేశం అయ్యారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-2 అవసరం ఎంతో ఉందని కేంద్ర మంత్రికి దృష్టికి తీసుకెళ్లారు సీఎం. రూ.24,269 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడి ప్రాజెక్టుగా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు. మెట్రో ఫేజ్-2 సాకారమైతే నగరంలో రాకపోకలు వేగంగా కొనసాగడంతో పాటు రహదారులపై రద్దీ కూడా తగ్గుతుందని వెల్లడించారు. అలాగే, సుస్థిరాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని కేంద్ర మంత్రి ఖట్టర్ కు సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇక, పట్టణ వ్యవహారాల శాఖ సూచన మేరకు అవసరమైన సవరణలు చేసి ప్రాజెక్టు డీపీఆర్ సమర్పించిన విషయాన్ని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కి సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చినట్లు గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-ఎ ఆవశ్యకతను దృష్టిలో

➤ మిగతా 2వ పేజిలో..

## భారత్, పాక్ కాల్పుల విరమణలో
# నా జోక్యం లేదు

**మోడీ వ్యాఖ్యలతో ట్రంప్ యూ టర్న్**



**వాషింగ్టన్, జూన్19 :** భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదిర్చింది తానేనంటూ ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే పాట పాడిన ట్రంప్ నాలుక మడతేశారు. తూచ్ నేను కాదంటూ ప్రకటించారు. ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన భారత ప్రధాని మోదీ ఈ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేదీ లేదని తేల్చిచెప్పారు. ఈ క్రమంలో దీనిపై మరోసారి మాట్లాడిన ట్రంప్.. ఎట్టకేలకు వాస్తవాన్ని అంగీకరించారు. ఇందులో

➤ మిగతా 2వ పేజిలో..

## మన సంస్కృతిని మన భాషలోనే అర్థం చేసుకోగలం

- విదేశీ బాషలను దూరం పెట్టే రోజులూ వస్తాయి
- పుస్తకావిష్కరణ కార్యక్రమంలో అమిత్ షా వ్యాఖ్య

**న్యూఢిల్లీ,జూన్19 తెలంగాణ పత్రిక: :** మన దేశాన్ని, మన సంస్కృతిని, మన మతాన్ని అర్థం చేసుకునేందుకు ఏ పరాయి భాష సరిపోదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మాతృభాషలోనే దీనిని అర్థం చేసుకోగలమని అన్నారు. విదేశీ భాషలతో సంపూర్ణ భారతీయ భావనను ఊహించుకోలేమన్నారు. విదేశీ భాషలకు సంబంధించి కేంద్ర మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లీషులో మాట్లాడేవారు

➤ మిగతా 2వ పేజిలో..

## కేబినేట్ నిర్ణయించకుండా
# పనులు చేపడతారా

- సిఎం రేవంత్ రెడ్డికి ఈ విషయం తెలియదా
- కాళేశ్వరం కూడా కేబినేట్ నిర్ణయం మేరకే జరిగింది
- ప్రాజెక్టులు కట్టడం వేరు.. అవినీతి చోటు చేసుకోవడం వేరు
- అందుకే కాళేశ్వరం అవినీతిపై సిబిఐ విచారణను కోరుతున్నాం
- సిఎం రేవంత్ వ్యాఖ్యలపై ఎంపి ఈటెల రాజేందర్ వ్యాఖ్య




**హైదరాబాద్,జూన్19 తెలంగాణ పత్రిక: :** సుందిళ్ళ, అన్నారం, మేడిగడ్డ ప్రాజెక్టులు రీ డిజైన్ లో కేసీఆర్ చేర్చారు.. అవినీతి జరిగితే విచారణ జరపండి, విచారణ జరిగినా చర్యలు తీసుకుంటారాని నమ్మకం లేదు, అందుకే సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేస్తుననామని బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ అన్నారు. ప్రాజెక్టులు రాజకీయ పార్టీలకు ఏటిఎంలుగా మారాయని ఎంపీ ఈటల తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. ఈ సందర్భంగా కేబినెట్‌లో ఆమోదం లేకుండా ఏమి జరగదు.. ఆయన మంత్రి వర్గంలో ఉన్నవారే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు, ఈ విషయం వారిని అడగవచ్చని సూచించారు. కేసీఆర్ మొదలు పెట్టిన ప్రాజెక్ట్ అని నేను చెప్పాను, అది ఎప్పుడు మొదలయ్యిందో తెలుసుకోవాలని పేర్కొన్నారు. అయితే, మొదట పిల్లర్లు రిపేర్ చేసి నీళ్లు ఇచ్చే పని పెట్టుకోండని రాష్ట్ర ప్రభుత్వానికి ఎంపీ ఈటల రాజేందర్

➤ మిగతా 2వ పేజిలో..

## జస్టిస్ వర్మ నివాసంలో
# నోట్ల కట్టలు

- నిజమేనని తేల్చిన ముగ్గురు సభ్యుల ప్యానెల్

**న్యూఢిల్లీ, జూన్19 తెలంగాణ పత్రిక: :** జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో డబ్బు బయటపడిన మాట నిజమేనని తేలింది. ఇల్లు కాలిన సమయంలో డబ్బుల కట్టలను గుర్తించారు. ఈ క్రమంలో ఇది వాస్తవమే అని ముగ్గురు న్యాయమూర్తుల ప్యానెల్ నిర్ధారించింది. ఆయన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న వేళ అధికారిక నివాసంలో పెద్ద సంఖ్యలో కాలిపోయిన నోట్ల కట్టలను గుర్తించారు. దీనిపై ప్యానెల్ తాజాగా 60 పేజీల నివేదిక ఇచ్చింది. ఈ ఏడాది మార్చి 14న ఢిల్లీలోని జస్టిస్

➤ మిగతా 2వ పేజిలో..

## సెల్‌ఫోన్ ఇవ్వాల్సిందేనంటున్న ఏసిబి

- కుదరదంటున్న మాజీమంత్రి కెటిఆర్
- సెల్‌ఫోన్ వ్యవహారంపై పట్టుదలగా ఎసిబి



**హైదరాబాద్, జూన్19 తెలంగాణ పత్రిక:** ఫార్ములా ఈ కార్ రేస్ కేసు ఇప్పుడు సెల్ ఫోన్ చుట్టూనే తిరుగుతుంది.. కేటీఆర్ సెల్‌ఫోనే ఏసీబీ అధికారులకు కీలకంగా మారింది.. సెల్‌ఫోను ఇచ్చేది లేదని కేటీఆర్ ఏసీబీకి కరాకండిగా తేల్చి చెప్పారు.. గతంలో వాడిన సెల్ ఫోను ఇప్పుడు తన దగ్గర లేదని, ఇప్పుడు కొత్త ఫోన్ వాడుతున్నానని చెప్పారు.. ఇందుకు సంబంధించి లిఖిత పుర్వకంగా ఏసీబీ అధికారులకు కేటీఆర్ సమాధానం పంపాడు.. అయితే ఫోన్ ఇవ్వకపోతే తదుపరి చర్యలకు తాము సిద్ధమని ఏసీబీ అధికారులు అంటున్నారు.. ఎలాంటి చర్యలు తీసుకుంటారనీ ఏసీబీ మాత్రం చెప్పడం లేదు. మరోవైపు వ్యక్తిగత గోప్యత భంగం కలిగించే విధంగా ఫోన్

➤ మిగతా 2వ పేజిలో..

## వేగంగా రైతుభరోసా నిధుల బదిలీ

- రైతు ఖాతాల్లో నేరుగా నగదు జమ
- 62.47 లక్షల మంది రైతుల ఖాతాల్లో నిధులు




**హైదరాబాద్, జూన్19 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వానాకాలం పంటల పెట్టుబడి సాయంగా అందిస్తున్న రైతు భరోసాను రికార్డు వేగంతో పంపిణీ చేస్తోంది. కేవలం తొమ్మిది రోజుల్లో రూ. 9 వేల కోట్లు జమ చేస్తామని ముఖ్యమంత్రి

➤ మిగతా 2వ పేజిలో..

# దివ్యాంగుల సహాయ ఉపకారణముల కొరకు 27 వరకు obmms ద్వారా దరఖాస్తుల స్వీకరణ

**భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 19జూన్ ( తెలంగాణ పత్రిక)**

జిల్లాలోని దివ్యాంగులకు సహాయ ఉపకారణంలో కొరకు అర్హులైన వారి నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవడానికి ఈ నెల 27 వరకు పొడిగించినట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి జేఎం స్వర్ణలత లెనిన్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తున్నారు రిట్రో ఫిట్టేడ్ మోటార్ వాహనాలు , బ్యాటరీ వీల్ చైర్లు మొబైల్ బిజినెస్ బ్యాటరీ వీల్ చైర్లు బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో హైబ్రిడ్ వీల్ చైర్ లాప్టాప్స్ టాప్స్ , 5G స్మార్ట్ ఫోన్ మరియు ట్రై సైకిల్ వీల్ చైర్లు వినికిడి యంత్రాలు కొరకు ఆన్లైన్ ద్వారా https://tgobmms.cgg.gov.in దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు, అర్హతను అనుసరించి సహాయ ఉపకరణముల కొరకు ఈనెల 27లోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చేసుకున్న దరఖాస్తులను జిల్లా సంక్షేమ శాఖ అధికారి మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయం IDOC G1 నందు దరఖాస్తులు అందించవలసిందిగా పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తున్నారు ఇతర వివరముల కొరకు

63019 81960 , 83310 06010.

# భూభారతి సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారం దిఎమ్మార్వో కిరణ్ కుమార్

**కొండాపురం గ్రామంలో రెవెన్యూ సదస్సు**






**కొడిమ్యాల, జూన్ 19, (తెలంగాణ పత్రిక )**

కోడిమ్యాల మండలంలోని కొండాపూర్ గ్రామంలో గురువారం తాసిల్దార్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో భాగంగా వారు మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్ ఓ ఆర్ చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. ఈ దరఖాస్తులను అధికారులు ఆన్లైన్లో క్రోడీకరించి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు ఈ సదస్సులు ఈనెల 20 వరకు కొనసాగుతాయని తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు ఉత్త మం ఈ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ కిరణ్ కుమార్ రైతులకు సూచించారు.రైతుల నుంచి రెవెన్యూ సమస్యలకు సంబంధించిన.15.దరఖాస్తులను స్వీకరించడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కిరణ్ కుమార్ ఆర్ ఐ కరుణాకర్.గ్రామ పెద్దలు, రైతులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..



**జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,జూన్, 19( తెలంగాణ పత్రిక):**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భావి భారత ప్రధాని శ్రీ రాహుల్ గాంధీ 55 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భూపాలపల్లి టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ లో ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావులి హాజరై కేకు కట్ చేసి రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన కుటుంబానికి చెందిన నాయకుడని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జీఎస్సార్ వెంట భూపాలపల్లి టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రూ.186 కోట్ల 60 లక్షల రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ...జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక ,) జూన్ 19**

జిల్లాలో గత మూడు రోజులుగా రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలలో రూ.186 కోట్ల.60 లక్షల రూపాయలు, 24 మండలాలకు చెందిన రెండు లక్షల అరవై ఐదు వేల 156 మంది రైతుల ఖాతాలలో జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ పథకం వల్ల జిల్లాలోని సన్న,చిన్న కారు రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. జిల్లాలు పంటలు సాగుచేసిన రైతులందరికీ రైతు భరోసా నిధులు ఇవ్వనున్నట్లు తెలిపారు. త్వరలో మిగిలిన రైతుల ఖాతాల్లో కూడా రైతు భరోసానిధులు జమ చేయనున్నట్లు తెలిపారు. వర్షాకాలం పంట పెట్టుబడి సాయం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా కార్యక్రమంలో ఖరీఫ్ సీజన్ కు ఎకరాకు 6000 చొప్పున ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందజేసిన పెట్టుబడి సాయం డబ్బులతో రైతులు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి ఖరీఫ్ పంటలు సాగు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు.

# రైతు భరోసా నిధుల విడుదలతో, రైతుల కళ్ళలో ఆనందోత్సవాలు...

**జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్ నల్లగొని సతీష్ గౌడ్..**



**వీణవంక ప్రతినిధి,జూన్ 19( తెలంగాణ పత్రిక)**

తెలంగాణ రేవంత్ రెడ్డి సర్కార్ రాష్ట్రంలో రైతులకు పెట్టుబడి సహాయం కింద అందించే రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసిందని కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్ సతీష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ డైరెక్టర్ నల్లగొని సతీష్ గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం గత మూడు రోజుల నుండి రైతు భరోసానిధులను రైతుల ఖాతాలలో ఎకరానికి 6000 చొప్పున జమ చేయడం జరిగిందని అన్నారు. సాగు చేసే ప్రతి ఎకరానికి రైతు భరోసా విడుదల చేశారన్నారు. వర్షాకాలం రైతు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలలో జమ కావడం వల్లరైతుల కళ్ళలో ఆనందోత్సవాలు వెల్లి విరిసాయన్నారు. ఎకరానికి 6000 చొప్పున జమ చేశారు అన్నారు 9 రోజులలో తొమ్మిది వేల కోట్లు అర్హులైన ప్రతి ఒక్క రైతు ఖాతాలలో జమ చేస్తారని అన్నారు.70 లక్షల రైతన్నల చెంతకి నేరుగా వారు అకౌంట్లో జమ చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంఏడాదిన్నర వ్యవధిలో రైతుల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్లో పెద్దపీట వేసింది అన్నారు.దేశంలో ఏ రాష్ట్రం ఇంత ఎక్కువ ఖర్చు చేసిన దాఖలాలు లేవు అని వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు ధాన్యం కొనుగోలు సన్నాలకు బోనస్ ,రైతు బీమా, పంట బీమా ఇస్తున్న ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. గత ప్రభుత్వం పంట బీమా నిర్వీర్యం చేసిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు అందించే రైతు భరోసా పెట్టుబడి సహాయం పొందడానికి ఇంతవరకు దరఖాస్తు చేసుకొని రైతు సోదరులు దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశం ఈనెల 20 వరకు ఉందని రైతులు వారి వెంట పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ మొబైల్ నెంబర్ తో వ్యవసాయ శాఖ ఏవో, ఏఈవోకు అందజేయాలన్నారు. గతంలో దరఖాస్తు చేసుకున్న రైతు భరోసా వస్తున్న రైతులు మళ్ళీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు.

# సహాకరించిన ఆర్టీసీ యాజమాన్యానికి పత్రికా విలేకరులకు ధన్యవాదాలు తెలిపిన గ్రామ ప్రజలు




**సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక )జూన్ 19**

గురువారం రోజున సంగారెడ్డి డిపో నుంచి మల్కాపూర్ మల్లేపల్లి చర్ల గోపులారం, తేర్పాల్, హరిదాస్పూర్ తండాల వరకు, ఈ రోజు సంగారెడ్డి డిపో నుంచి ఉదయం 7 00, గంటలకు బస్సులు నడిపేందుకు ఆర్టీసీ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చినటువంటి ఆర్టీసీ ,D M,ఉపేందర్, మరియు సాయంత్రం,5.00,PM, కు గంటలకు ఆర్టీసీ డిపో నుంచి బస్సు బయలుదేరుతున్న దని తెలిపారు. గత ఐదు సంవత్సరాల ముందు భారీ వర్షాలు కురవడంతో మల్లేపల్లి పెద్ద చెరువు కట్ట తెగి పోవడంతో వాహనాదారులకు ఇబ్బంది ఏర్పడి ఆర్టీసీ బస్సును నిలిపివేయడం జరిగింది. గత ప్రభుత్వం మల్లెపల్లి పెద్ద చెరువు కట్టను మరమ్మత్తు చేయించి మూడు సంవత్సరాలు అవుతున్నది.ఇట్టి విషయాన్ని చర్లగోపులారం తేల్పోల్ హరిదాస్పూర్ తాండ వాసులు, చింతా ప్రభాకర్ సంగారెడ్డి శాసనసభ్యులు గారి దృష్టికి తీసుకురావడంతో ఆయన ఎమ్మెల్యే గారు సంగారెడ్డి ఎం ఉపేందర్ గారితో మరియు ఆర్ఎం గారితో పలు మార్లు మాట్లాడడం జరిగింది. మరియు టి, నిర్మలా జయ ప్రకాశ్ రెడ్డి T G IIC చైర్మన్ గారికి పలు మార్లు ఆయా గ్రామాల నాయకులు తెలియజేయడంతో, వారు కూడా ఆర్టీసీ డిఎం గారితో మాట్లాడడం జరిగింది. స్థానిక సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంగారెడ్డి ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ సంగారెడ్డి డిపో నుంచి మల్కాపూర్ చౌరస్తా నుంచి హరిదాసు వరకు బస్సు నడపాలని ఆర్టీసీ అధికారులతో డిఎం గారితో R M , గారితో మాటాడడం జరిగింది. సంగారెడ్డి D M, సంగారెడ్డి నుంచి మల్కాపూర్ చౌరస్తా నుంచి హరిదాస్పూర్ వరకు బస్సును నడిపేలా ఆర్టీసీ అధికారులకు సిబ్బందికి అధికారులకు బస్సు సంగారెడ్డి నుంచి హరిదాస్పూర్ వరకు పాత పద్ధతిలో నడపాలని ఆదేశించినారు. సంగారెడ్డి డిపో నుంచి మల్కాపూర్ మీదుగా మల్లేపల్లి చర్లగోపులారం తేర్పాల్ హరిదాస్పూర్ వరకు పాత పద్ధతిలో బస్సు నడపాలని ఆదేశించడంతో ఆర్టీసీ డిఎం గారు ఈరోజు అధికారులకు సిబ్బందికి తెలియజేసి ఈరోజు బస్సును పంపించడం జరిగింది.ఈరోజు ఉదయం 8:30 ఉదయం,గ,కు, చర్ల గోపులారం గ్రామ ప్రజల సమక్షంలో ఆర్టీసీ, బస్సుకు స్వాగతం పలికి డి . ప్రేమానందం ,ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ , మరియు గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ పంచాయతీ సభ్యులు, గ్రామ యువకులు, మహిళలు,బస్సుకు పూజలు చేసి స్థానిక ఎమ్మెల్యే సంగారెడ్డి చింతా ప్రభాకర్ గారికి, మరియు ఆర్టీసీ డిఎం గారికి ఆర్టిసి సిబ్బందికి బస్సు, డ్రైవర్ కండక్టర్ గార్లకు మా గ్రామానికి ఆర్టీసీ బస్సు నడిపినందుకు పంపినందుకు మేము అర్హ వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. బస్సుకు టెంకాయలు కొట్టి, పూజలు చేసి నాయకులకు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసి నారు.

# పేదవారి సొంత ఇంటి కళ నెరవేర్చాలనే ఆశయంతో అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు

**రాష్ట్ర రెవెన్యూ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**





**యాదాద్రి భువన జిల్లా ప్రతినిధి జూన్ 19 (తెలంగాణ పత్రిక)**

పేదవారి సొంత ఇంటి కళ నెరవేర్చాలనే ఆశయంతో అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు ఇవ్వడం జరిగిందని రాష్ట్ర రెవెన్యూ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం రోజు తుర్కపల్లి మండలంలోని వాసాలమర్రి గ్రామంలో అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపిణి కార్యక్రమానికి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య,భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి అర్హులకు ఇండ్ల పత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు వాసాలమర్రి గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండదండగా ఉంటుందని దానికి అనుగుణంగా ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేద కుటుంబానికి అర్హులైన లబ్ధిదారులు ఎవరైతే ఉన్నారో వారి చిరకాల చిన్న కోరిక ఇల్లు కట్టుకోవాలని కోరికతో ఉన్నట్టువంటి నిరుపేదలు ఎంతమంది ఉన్నా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలనే ఆశయంతో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.వాసాలమర్రి గ్రామంలో మొదటి లబ్ధిదారు ఆగవ్వకు ఇందిరమ్మ ఇంటి పత్రం , ఒక లక్ష రూపాయల చెక్కును మంత్రి అందజేశారు.ఆనాటి పాలనలో వాసాలమర్రిని అభివృద్ధి చేస్తామని చెప్పి చేయలేక పోయిన అభివృద్ధి పనులను ఇందిరమ్మ హయాంలో వాసాలమర్రి గ్రామంలో ఉన్న అభివృద్ధి పనులన్నీ పూర్తి చేస్తామన్నారు.పేదవారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం ప్రతి పేదవారికి 200 యూనిట్ ల వరకు ఉచిత కరెంటు,500 రూపాయలకే గ్యాస్, మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా ఆర్టీసీ ప్రయాణం,పేదవారికి జబ్బు వస్తే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షల వరకు నాణ్యమైన వైద్యం ఇవ్వడం జరుగుతుందన్నారు.ప్రతి పేదవారు కడుపునిండా అన్నం తినాలని దృఢ సంకల్పము తో ప్రభుత్వం ప్రతి పేదవానికి సన్న బియ్యం సరఫరా చేయడం జరుగుతుందన్నారు.ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మెస్ చార్జీలు 40 శాతం పెంచడం జరిగిందని,ఆడపిల్లలకు కాస్మొటిక్ చార్జెస్ పెంచడం జరిగిందన్నారు. ప్రతి పేద వారి కళ నెరవేరాలని నాలుగున్నర లక్షల ఇల్లు మొదట విడుదల ఇవ్వడం జరిగిందన్నారు.ప్రతి ఇంటికి 4 విడతలుగా మొదటిగా పునాది వేయడంతో లక్ష రూపాయలు అర్హులైన లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని,స్లాబ్ లెవల్ కట్టడం లోపే మరో లక్ష రూపాయలు జమ చేయడం జరుగుతుందని, స్లాబ్ వేయడంతోనే రెండు లక్షలు జమ చేయడం జరుగుతుందని,ఇల్లు పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు మొత్తం ఐదు లక్షల వరకు ప్రతి లబ్ధిదారులకు ప్రభుత్వం విడతల వారీగా ఇవ్వడం జరుగుతుందన్నారు.ధరణి ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కారం కానందున, ప్రభుత్వం ప్రతి రైతుకు న్యాయం చేయాలనే ఆలోచనలతో కొత్త చట్టం భూభారతి 2025 ద్వారా ప్రతి పేద వారి భూ సమస్య పరిష్కారం అవుతుందన్నారు.భూభారతి చట్టం ప్రతి పేదవారి ఇంటికి చుట్టం అని అన్నారు.రెండు విడతలలో పైలెట్ ప్రాజెక్టుగా రెండు మండలాలలో చేసి మూడవ విడతగా జూన్ 20 వంకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలకు రెవెన్యూ అధికారులు మీ గ్రామానికి వచ్చి భూ సమస్యలను భూభారతి చట్టం ద్వారా పరిష్కరిస్తున్నారని తెలిపారు.మండలాలలో సర్వేయర్లు తక్కువ ఉన్నందున ప్రభుత్వం ఒక పటిష్టమైన వ్యవస్థ చేయాలనే ఆలోచనలతో సర్వేయర్లకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందన్నారు.పేదవారికి ఏ ఆపద వచ్చిన ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం చేయడం జరుగుతుందని భరోసా ఇవ్వడం జరుగుతుందన్నారు.అనంతరం మంత్రి భువనగిరి మండలంలోని బండ సోమారం గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసిన గ్రామంలో పూర్తి కావస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి పనులు త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలన్నారు.ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ..పేదవారి సొంతింటి కల నెరవేర్చాలని ఆకాంక్షతో ప్రభుత్వం వాసాల మర్రి గ్రామాన్ని దత్తత తీసుకొని అర్హులందరికీ ఇండ్లు కట్టించాలని గొప్ప ఆలోచన చేసి వాసాలమర్రి గ్రామంలో అర్హులకు ఇండ్ల పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు.వాసాలమర్రి గ్రామంలో ఇండ్లు లేని వారికి అర్హులైన ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఇచ్చిన ప్రతి హామీలను అమలు చేసుకుంటూ ప్రభుత్వం అన్ని విధాలుగా సంక్షేమంలో ముందుకు పోతుందన్నారు. ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు.ప్రభుత్వం మహిళలకు అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చి ప్రతి మహిళ కోటీశ్వరులు కావాలనే దృడ సంకల్పంతో ప్రభుత్వం మహిళల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వాసాలమర్రి గ్రామంలో అర్హులైన పేదవారికి ఇండ్ల పత్రాలు పంపిణీ చేయడం ప్రజా పాలనకు ఒక నిదర్శనం అని అన్నారు.ధనిక,పేద కుటుంబానికి అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు పారదర్శకంగా ఇవ్వడం జరుగుతుందన్నారు.ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు పెట్టుకోకపోతే వారి చేత దరఖాస్తు పెట్టించి ప్రతి పేద కుటుంబానికి ఇండ్లు కట్టుకునేలా చూడాలన్నారు.ప్రతి పేద వారు కడుపునిండా అన్నం తినాలని కోరికతో ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.వానాకాలం పంట సాగు కింద రైతు భరోసా కింద రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు.భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆలేరు ప్రజలకు ఒక గొప్ప వరంగా ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు ఇవ్వడం ఒక అదృష్టంగా భావిస్తున్నానన్నారు.రైతుల పంట సాగుకు రైతన్న సాగు నీరు కోసం ప్రభుత్వం ఆలేరు రైతుల కోసం ఎన్నో నిధులు మంజూరి చేయడం జరిగిందన్నారు. అర్హులైన లబ్ధిదారులు మూడు నెలల్లో ఇందిరమ్మ ఇండ్లు కట్టడం పూర్తి చేసుకొని తోరణాలు కట్టి ఒక పండుగ వాతావరణంతో ఇందిరమ్మ ఇంట్లోకి వెళ్లాలన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లడుతూ అర్హులైన పేద వారందరికీ పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.గ్రామంలో ఇందిరమ్మ నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు.ఇల్లు కట్టుకునే వారికి ఐదు లక్షల చొప్పున నాలుగు విడతలుగా మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.ఇండ్లు కట్టుకునే ప్రతి పేద వారు తొందరగా బేస్మెంట్ పూర్తి చేసుకుని ప్రభుత్వం అందిస్తున్న ఐదు లక్షల సహాయం పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ బందు శోభా రాణి,మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు చైతన్య మహేందర్ రెడ్డి,రేఖ బాబురావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, రెవెన్యూ డివిజనల్ అధికారి కృషా రెడ్డి, ప్రజా ప్రతినిధులు,లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా ఇల్లందులో కాంతయ్య చారి



**మల్లాపూర్ జూన్ 19 (తెలంగాణ పత్రిక)**

మల్లాపూర్ మండల బీజేపీ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఇల్లెందుల కాంతయ్య చారి మాట్లాడుతూ నిరుద్యోగ యూవత కోసం పాలు మార్లు అప్పటి తెరాస ప్రభుత్వం పై ఇప్పుదున్న కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పోరాటాలు చేసి జైలు కు వెళ్లి కేసులను కూడా ఎదుర్కొని ఇప్పటి నిరుద్యోగ యూవత కోసం విద్యార్థిని విద్యార్థుల కోసం ప్రభుత్వంపై పోరాటం చేస్తున్న తీరును చూసి కూడా మల్లాపూర్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గా నియమించిన రాష్ట్ర నాయకత్వానికి నా నియామకానికి సహకరించిన నిజామాబాదు ఎంపీ శ్రీ ధర్మపురి అరవిందన్న , జిల్లా అధ్యక్షులు శ్రీ రాచకొండ యాదగిరి గారికి, మండల ఇంచార్జ్ వద్దెపెల్లి శ్రీనన్న గారికి అలాగే మండల అధ్యక్షులు శ్రీ గోపిడి శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు

## మల్లాపూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన జువ్వాడి



**మల్లాపూర్ జూన్ 19 (తెలంగాణ పత్రిక)**

మల్లాపూర్ మండలం కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఇటీవల ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి ప్రోసిడింగ్ పత్రాలను అందజేయడం జరిగింది అందుకు సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేపట్టారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి టెంకాయ కొట్టి ఇందిరమ్మ ఇండ్ల పనులను ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం ఆనందం ఉందని ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఎన్ని ఏండ్లుగా ఎదిరి చూస్తున్న వారి కళ నెరవేరుతుండంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింను అందజేశారు.

## కాంగ్రెస్ భవన్ నందు ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 19:**

ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు ఎంపీ రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ భవన్ నందు ఆయన జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ కి 55 వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీ నిరంతరం దేశ అభివృద్ధి వైపు చూసే వ్యక్తి అని, కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి ప్రజలతో మాట్లాడి ప్రజల సమస్యలు తెలుసుకున్న నాయకుడని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, రాహుల్ గాంధీ ఆశయాలను ఆలోచన విధానాలను తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకు వెళుతుందని, రాహుల్ గాంధీ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి,నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్,మాజీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోపి,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ధర్మ గౌడ్, డిసిసి డెలిగేట్ ప్రమోద్,మహిళా అధ్యక్షురాలు రేవతి, ఎస్సీ సెల్ అధ్యక్షులు వినయ్,సంగెం సాయిలు,నరేంద్ర సింగ్,ప్రవీణ్, సాయి కుమార్,మలైకా బేగం,పుప్పాల విజయ,ముశ్ను పటేల్ మరియు తదితరులు పాల్గొన్నారు .

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగుల పంపిణి






**వెల్గటూర్ జూన్ 19(తెలంగాణ పత్రిక)**

ఎస్సి, ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు వెల్గటూర్ మండలం స్తంభంపెల్లి గ్రామం లో సుమారు 30 మందికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కమ్మరి శ్రీధర్, ఉపాధ్యక్షులు హరి ప్రశాంత్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు తాజా మాజీ వార్డు మెంబర్ పాదం దుబ్బ స్వామి, గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ సెక్రెటరీ, సిబ్బంది యాదవ సంఘం అధ్యక్షులు గంగయ్య,దేవాలయం మాజీ ఛైర్మెన్ పకల నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొ న్నారు.

# రైతుల నేస్తం కాంగ్రెస్ హస్తం





**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 19**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైతుల కన్నీళ్లు తుడుస్తూ రైతుల కళ్ళల్లో ఆనందాన్ని పంచి రైతు భరోసా ద్వారా రైతుల ఖాతాల్లో నగదు జమ చేసిన సందర్భంగా మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాకాయలు కాలుస్తూ స్వీట్లు పంచుకొని పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు అనంతరం కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా జరిపి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు శ్రీ కటకం మృత్యుంజయం, రాష్ట్ర బీసీ సంక్షేమ అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు,జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ముందుకు సాగుతుందని అన్నారు, దేశ చరిత్రలో ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు,గత ప్రభుత్వ హాయంలో తెలంగాణ ప్రజలకు చెందవలసిన సొమ్మును కెసిఆర్ అందిన కాడికి దోచుకుని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి రాష్ట్ర వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేసిన ఘనత కెసిఆర్ దొరపాలనలో జరిగిందని ఎద్దేవ చేశారు, అదే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం ఒకేసారి రుణమాఫీ చేసింది అంటూ సంతోషాన్ని వ్యక్తపరిచారు, ప్రజా పాలనలో అన్నదాతల దీవెనలు కాంగ్రెస్ పార్టీకి ఉన్నాయని దీమా వ్యక్తపరిచారు,రైతు రుణమాఫీ తో పాటు సన్న వడ్ల బోనస్ రైతు భరోసాతో రైతులకు లబ్ధి చేకురిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలతో నాయకుల సహకారంతో సీరులు పండిస్తున్నామంటూ రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారుగడిచిన పదేళ్ల కాలంలో రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్న రైతులను తిరిగి వారి జీవితాలలో ఆనందాన్ని కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వానిదె అన్నారు, తెలంగాణను నాశనం చేసిన వారికి ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదు అంటూ హెచ్చరించారు, రైతు పంట పండించే ప్రతి ఎకరాకు రైతు భరోసా కింద రైతుల కోసం ప్రతి ఏటా 70 వేల కోట్లు ఖర్చు పెడుతుందని కాంగ్రెస్ కు రైతులకు విడదీయరాని అనుబంధం ఉందన్నారు,రైతన్నల ఆశీర్వాదంతో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని ఈ సందర్భంగా వారు తెలిపారు,రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలే ప్రధానంగా రాజకీయ పార్టీలన్నీ కలిసి పనిచేయాలని మరియు సహకరించాలని అన్ని పార్టీల వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సోషల్ మీడియా శంకర్ గారితో పాటు అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఫ్యాక్స్ డైరెక్టర్లు, యువ నాయకులు బీసీ సెల్ ఎస్సీ సెల్ మరియు వివిధ గ్రామాల ఇందిరమ్మ కమిటీ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ కుటుంబ పార్టీ పెద్దలు పార్టీ కార్యకర్తలు వివిధ హోదాలో ఉన్న పార్టీ నాయకులు మరియు అన్ని గ్రామాల కుల సంఘాల సభ్యులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు.

**జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేడుకలు..**

**భారతదేశ ఆకాంక్షలను నెరవేర్చే నాయకుడు రాహుల్ గాంధీ.**



**హుజూరాబాద్ జూన్ 19 (తెలంగాణ పత్రిక)**

యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి మరియు హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు జమ్మికుంట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా, జమ్మికుంట పట్టణ మరియు మండల యూత్ కాంగ్రెస్ పక్షాన రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూబీ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి చెందిన నాయకుడు, 150 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి నాలుగవ తరం వారసులు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ దేశానికి స్వాతంత్రం వచ్చిన 75 యేళ్లలో దాదాపు 50 ఏళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిందని అన్నారు. రాహుల్ గాంధీ 2004లో భారత రాజకీయాల్లోకి ప్రవేశించి ఎంపీగా గెలిచి, ఆ తదుపరి ఎఐసిసి అధ్యక్షులుగా యువ నాయకత్వాన్ని వహించారన్నారు. భారత్ జోడో యాత్ర పేరిట కాశ్మీర్ టు కన్యాకుమారి వరకు 3500 కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేసి, అదే విధంగా న్యాయ యాత్ర ద్వారా పేద అట్టడుగు మరియు వెనుకబడిన ప్రజల కోసం ప్రజాస్వామ్యాన్ని తిరిగి పొందడానికి జై భీమ్, జై బాపు, జై సంవిదాన్ అనే కార్యక్రమంతో ప్రజలకు రాజ్యాంగం యొక్క గొప్పతనం తేలవాల్సిన అవసరం ఉందని, దాని కోసం ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. రేపటి ఉజ్వల భవిష్యత్తు కోసం భారతదేశ ఆకాంక్షలను నెరవేర్చే నాయకుడు రాహుల్ గాంధీ అని రానున్న రోజుల్లో ఈ దేశ ప్రజల ఆశీర్వాదంతో వారిని ప్రధానమంత్రిగా చూడబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలోబీ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు, కార్యదర్శి దొడ్డె సంధ్య నవీన్, పింగిలి చైతన్య రమేష్, అసెంబ్లీ కార్యదర్శి పాతకాల రమేష్, రోమాల రాజ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శి యేబుషి అజయ్, పైడిపల్లి వెంకటేష్,నాయకులు జావిద్, సూర్య రెడ్డి, ఇల్లందుల శివ, బండి పవన్, అష్రఫ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి కాంగ్రెస్.. రైతే రాజ్యం అన్నదాతకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**దోమకొండ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్.**





**కామారెడ్డి, జూన్ 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంతరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి అనంతరం మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్నదాతలకు రైతు భరోసా పథకం క్రింద పంట పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో సకాలంలో జమ చేయడం మరియు రైతు నేస్తం కార్యక్రమంలో స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా పథకం క్రింద డబ్బులు జమ అవుతాయని ప్రకటించి రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ వుంటుందని ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో అర్హులైన రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తూ యావత్ రైతాంగానికి తీపి కబురు అందించి రైతులకు ఆర్థ ప్రజా ప్రభుత్వ ఉద్దేశమని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తూ రైతులకు రైతు భరోసా పంట పెట్టుబడి సాయం వానాకాలం పంట సాగు ప్రారంభానికి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం ప్రజా ప్రభుత్వ పాలనకు నిదర్శనమన్నారు. దోమకొండ మండలంలో 86 59 పాస్ బుక్కులు ఉండగా 6852 ఎకరముల పంట సాగు చేయడం జరుగుతుందని 8కోట్ల 22 లక్షల 29 వేల 62 1 రూపాయల రైతు భరోసా నిధులలో నుండి ఖాతాల్లోజూన్ 25 తారీఖున 9 రోజులలో రైతుల ఖాతల్లో పడతాయని తెలిపారు. కొత్త పాసుబుక్కులు ఉన్నాయో జూన్ 21 వరకు వ్యవసాయ అధికారుల దగ్గరికి వెళ్లి నమోదు చేసుకుంటే వాళ్లకు కూడా రైతు భరోసా వస్తాయని మాట్లాడారు. దోమకొండ మండలంలో గల గ్రామాలలో 2లక్షల 50వేల 633 వందల బస్తాల వరి ధాన్యం కొనుగోలు చేసి వారి ఖాతాలో డబ్బులు జమ చేయడం జరిగిందని సన్న వడ్లకు 500 బోనస్ ఇవ్వడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని సందర్భంగా తెలిపారు. సకాలంలో పంట పెట్టుబడి సాయం అన్నదాతకు అందించడం ద్వారా విత్తనాలు, ఎరువులు వ్యవసాయపు అవసరాలను తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై రైతుల్లో హర్షం వ్యక్తమవుతోందన్నారు జిల్లా రైతాంగం పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి, మంత్రి వర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి, టీ పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సీతారామ మధు, చాముండేశ్వరి ఆలయ చైర్మన్ పెద్దిరెడ్డి సిద్ధారెడ్డి, ఆలయ ధర్మకర్త ఎల్లం రాములు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు

**భారతదేశ ఆకాంక్షలను నెరవేర్చే నాయకుడు రాహుల్ గాంధీ.**



**గొల్లపల్లి జూన్ 19 (తెలంగాణ పత్రిక)**

గొల్లపల్లి మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా, మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్ ఈ సందర్భంగా మాట్లాడుతూబీ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి చెందిన నాయకుడు, 150 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి నాలుగవ తరం వారసులు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ దేశానికి స్వాతంత్రం వచ్చిన 75 యేళ్లలో దాదాపు 50 ఏళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిందని అన్నారు. రాహుల్ గాంధీ 2004లో భారత రాజకీయాల్లోకి ప్రవేశించి ఎంపీగా గెలిచి, ఆ తదుపరి ఎఐసిసి అధ్యక్షులుగా యువ నాయకత్వాన్ని వహించారన్నారు. భారత్ జోడో యాత్ర పేరిట కాశ్మీర్ టు కన్యాకుమారి వరకు 3500 కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేసి, అదే విధంగా న్యాయ యాత్ర ద్వారా పేద అట్టడుగు మరియు వెనుకబడిన ప్రజల కోసం ప్రజాస్వామ్యాన్ని తిరిగి పొందడానికి జై భీమ్, జై బాపు, జై సంవిదాన్ అనే కార్యక్రమంతో ప్రజలకు రాజ్యాంగం యొక్క గొప్పతనం తేలవాల్సిన అవసరం ఉందని, దాని కోసం ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. రేపటి ఉజ్వల భవిష్యత్తు కోసం భారతదేశ ఆకాంక్షలను నెరవేర్చే నాయకుడు రాహుల్ గాంధీ అని రానున్న రోజుల్లో ఈ దేశ ప్రజల ఆశీర్వాదంతో వారిని ప్రధానమంత్రిగా చూడబోతున్నామని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా సంతోష్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్ మాజి సర్పంచ్ లు చిర్ర గంగధర్ సరసాని తిరుపతి రెడ్డి పురం శెట్టి వెంకటేష్ మాజి ఉపసర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్ మాజి ఎంపిటీసీ లంబ దనవ్వ లక్ష్మణ్ సీనియర్ నాయకులు రాపల్లి గంగన్న రాజారావు రంగు శ్రీనివాస్ కొక్కుల జలంధర్,గౌడ్, దాసరి తిరుపతి , అవునురి శ్రీధర్, ఒరగంటి తిరుపతి సుద్దాల శేఖర్ గౌతమ్ ఓర్సు విజయ్ నల్ల విక్రమ్ రెడ్డి ఆవుల ప్రవీణ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్ట్ పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ కల్పించాలి

**టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు**



**కామారెడ్డి , జూన్ 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం ఇవ్వగా డీఈవో జర్నలిస్టుల పిల్లలకు 50 ఫీజులో రాయితీ ఇవ్వాలని విడుదల చేసిన కాపీని టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టి డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి తమ యూనియన్ తరపు నుండి జిల్లా విద్యాశాఖ అధికారికి, కలెక్టర్కు వర్కింగ్ జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులో 50 శాతం రాయితీ ఇచ్చేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ ఒక్క విషయంలోనే కాకుండా జర్నలిస్టులకు వివిధ సంక్షేమ పథకాలపై సైతం తమ యూనియన్ ఆధ్వర్యంలో పోరాటాలు చేయడం జరుగుతుందన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..



**తల్లాడ, (తెలంగాణ పత్రిక)జూన్19**

కాంగ్రెస్ మాజీ జాతీయ అధ్యక్షుడు దేశ ప్రజాధరణ పొందిన నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు తల్లాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించి .కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం రాహుల్ గాంధీ నీ ఉద్దేశించి కాపా సుధాకర్ మాట్లాడుతూ దేశంలోని కోట్లాదిమంది ప్రజల కాంగ్రెస్ ప్రముఖ నాయకుడు రాహుల్ గాంధీ అని యువతరానికి ఆదర్శం ఆయన ఆలోచనలు అని భారతదేశానికి సేవ చేయడంలో రాహుల్ గాంధీ మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి అన్యాయం మరియు నిరంకుశ తత్వానికి వ్యతిరేకంగా వారి గలాన్ని తీవ్రంగా వినిపించడం నిజంగా స్పూర్తిదాయకం. రాహుల్ గాంధీ మంచి ఆలోచనపరులు మంచి మనసున్న మహారాజు భారతదేశమంటే లౌకిక దేశం భారత రాజ్యాంగం కంటే మించిన రాజ్యాంగం మరొకటి లేదని దానిని భారత దేశ ప్రజలు అందరూ గౌరవించాలి అని ఆ ఆలోచనలతోనే మన భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ప్రజలందరికీ సమాన ఫలాలు అందాలని భారతదేశంలో భారత జోడోయాత్ర చేసి ప్రజల మనసులు తెలుసుకొని మరియు వారి యొక్క కష్టస

# నాచుపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

**కొండగట్టు గిరి ప్రదక్షిణ వ్యవస్థాపకులు సురేష్ ఆత్మారాం మహారాజ్**



**కొడిమ్యాల జూన్ 19.తెలంగాణ పత్రిక.**

కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలలోనీ విద్యార్థులకు అనంతరం (నాచుపల్లి)నవాబ్ పేట మండల పరిషత్ ప్రైమరీ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు గురువారం కొండగట్టు గిరిప్రదక్షిణ.హనుమాన్ సేవా సమితి సభ్యులు, చెన్న దేవేందర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండగట్టు గిరి ప్రదర్శన వ్యవస్థాపకులు సురేష్ ఆత్మారాం మహారాజ్ సూచనల మేరకు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరి ప్రదక్షిణ హనుమాన్ సేవా సమితి సభ్యులు చెన్న దేవేందర్ కంచర్ల గంగాచారి కొండూరు ప్రవీణ్ బాలే గణేష్ పైడిపల్లి సతీష్ రావు, అబ్బిడి శ్రీనివాస్ రెడ్డి ,నాచుపల్లి మండల పరిషత్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాంపల్లి రాజేశం ఉపాధ్యాయులు సుధీర్ నవాబ్ పేట మండల పరిషత్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి ఉపాధ్యాయులు సిహెచ్ రామక్రిష్ణరెడ్డి ఉపాధ్యాయురాలు లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ అర్బన్ మండలంలో కారు బీభత్సం

**ఇద్దరు మృతి మరో ఇద్దరికి తీవ్ర గాయాలు.**

**వివాహమై నెల రోజులు కాకముందే దుర్మరణం చెందిన యువకుడు.**





**వేములవాడ, జూన్,19, తెలంగాణ పత్రిక.**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఓ కారు బీభత్సం సృష్టించింది. వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం, ఆరేపల్లి ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనాలను కారు ఢీకొంటూ వెళ్లడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని కరీంనగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే మృతులలో ఒకరు వేములవాడ పట్టణానికి చెందిన వారిగా గుర్తించారు. మల్యాల పండరినాథ్ అనే యువకుడు గత నెల 23న వివాహం చేసుకొని నేడు జరిగిన కారు ప్రమాదంలో దుర్మరణం చెందడంతో వారి కుటుంబంలో ప్రమాదం తీరని శోకం మిగి ల్చింది. అయితే మరో వ్యక్తి రుద్రవరంలోని సిమెంట్ బ్రిక్స్ లో పనిచేసే ఆంధ్ర ప్రాంతానికి చెందిన దర్శి, ఈ ప్రమాదంలో మృతి చెందినట్లుగా స్థానికులు తెలిపారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో వారిని అంబులెన్స్ లో హుటా హుటిన కరీం నగర్ ఏరియా ఆసుపత్రికి మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం తరలించారు. అయితే ఈ ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ కూడా తీవ్ర గాయాల పాలై సిరిసిల్ల సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలుస్తుంది. ఈ ఘటనను పోలీసులు సీరియస్ గా తీసుకొని విచారణ ప్రారంభించారు.

# రైతు భరోసా నిధుల మంజూరు కొరకు మంత్రి దామోదర్ రాజనర్సింహ కి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**పటాన్చెరు జూన్ 19( తెలంగాణ పత్రిక)**



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోని రెండు మండలల్లోని రైతు భరోసాను రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసింది నిలిపి వేసిన నిధులను మంజూరు చేయమని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ దృష్టికి ఈ యొక్క సమస్యను తీసుకెళ్లడంతోఆయన వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ ను సమాచారం తెలుసుకొనగా బొల్లారం మున్సిపాలిటీనీ జిహెచ్ఎంసి పరిధిలో కలిపే ప్రయత్నం ఉండటం చేత ఈ యొక్క రైతు భరోసా నిధులను నిలిపివేశారని తెలిపారు మంత్రి దామోదర్ రాజనర్సింహ జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేస్తూ ఈ యొక్క నిధులను రెండు రోజుల్లో వెంటనే జిన్నారం, పటాన్చెరు, మండలాల్లో రైతులకు రైతు భరోసా నిధులు వారి యొక్క ఖాతాల్లో జమ కావాలని జిల్లా కలెక్టర్ కి ఆదేశాలు ఇచ్చారు పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ రైతుబంధు సమస్యపై వెంటనే స్పందించిన జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, పటాన్చెరువు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం : జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్

**తెలంగాణ పత్రిక (కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి):**



పోలీసు కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సిర్పూర్ యూ కు చెందిన మడవి ఆనంద్ కుమార్ (2012 పోలీస్ బ్యాచ్) తేది 04.11.2024 న గుండెపోటుతో మరణించగా ఆయన సతీమణి గంగామణి కి భద్రత ఎక్స్గ్రేషియా 8,00,000/- రూపాయల చెక్కు ను గురువారం జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ జిల్లా పోలీస్ కార్యాలయం లో వారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను ఎస్పీ అడిగి తెలుసుకోవడంతో పాటు, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా చూస్తామని వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షులు విజయ శంకర్ రెడ్డి, ఆర్.ఐ అడ్మిన్ పెద్దన్న, జిల్లా పోలీసు కార్యాలయ ఎ.ఓ శ్రీనివాస్, ఎ సూపరిండెంట్ ఖలీల్ లు పాల్గొన్నా

# చెత్త చెదారాలతో డ్రైనేజీ కాలువ, కళ్ళు మూసుకున్న మున్సిపాలిటీ.







**కోదాడ : జూన్ 19 ( తెలంగాణ పత్రికా ప్రతినిది )**

కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 17. వ వార్డు తిలక్ నగర్ స్టేట్ వీధిలో డ్రైనేజీ కాలువలో చెత్త చేదారాలతో మట్టి పిచ్చి చెట్లతో కూరుకుపోయి కానరాకుండా డ్రైనేజీ కాలువ ఆ వీధి గుండా మెయిన్ బజార్ కాలవలో పూడిక మట్టితో నిండి రెండు రెండున్నర లోతు ఉండవలసిన కాలువ లేకున్నా కానీ పట్టించుకోకుండా ఎక్కడి కొంగలి అక్కడే అన్నట్టు వ్యవహరిస్తున్న మున్సిపాలిటీ పనితీరు రానున్నది వర్షాకాల దృష్ట్యా ఆలోచించి కాలువలో పేరుకుపోయిన మట్టి చెత్త పూడికతో నిండి ఉన్న అడ్డుకట్టను తొలగించి మురికి నీటిని సాఫీగా వెళ్లే విధంగా పనులు చేయాలని స్థానిక వార్డు ప్రజలు మున్సిపాలిటీ అధికారులను కోరుతున్నారు.

# యువతను అభివృద్ధి వైపు నడిపించడమే రాహుల్ గాంధీ లక్ష్యం

**ముస్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి**





**ముస్తాబాద్ ప్రతినిధి జూన్ 19(తెలంగాణ పత్రిక)**

ముస్తాబాద్ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు కోసం మతతత్వ బిజెపి పార్టీతో అలుపెరుగని పోరాటం చేస్తున్నారని అన్నారు.కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు మండుటెండలో వానలో చలిలో 4500 కిలోమీటర్ల వరకు పాదయాత్ర చేసి దేశంలో బిజెపి అరాచకాలు నిండగట్టిన ఘనుడు రాహుల్ గాంధీ అని అన్నారు.దేశంలోని పేద బడుగు బలహీన వర్గాలను యువతను అభివృద్ధి వైపు నడిపించడమే లక్ష్యంగా రాహుల్ గాంధీ ముందుకు వెళుతున్నారు అని కొనియాడారు.రాహుల్ గాంధీ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలి అని కోరుకుంటూ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి- నర్సింలు, పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు,ఎస్సీ,ఎస్టీ,బీసీ సెల్ మండల అధ్యక్షులు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు,సోషల్ మీడియా కన్వీనర్,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, జిల్లా నాయకులు,మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మర శాలివాహన సేవా సంఘం ఆధ్వర్యంలో గ్రామదేవతలకు బోనాలు



**( తెలంగాణ ప్రతిక)రాయికల్ 19జూలై :**

రాయికల్ పట్టణం లోని కుమ్మర శాలివాహన సేవా సంఘం ఆధ్వర్యంలో కుమ్మరకులం గ్రామంలోని గ్రామదేవతలకి బోనం సమర్పించడం ఆనవాయితీ గా వస్తున్నది. గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, పాడి ,పంట సుభిక్షంగా ఉండాలని, వర్షాలు సకాలంలో, సమృద్ధిగా కురిగి,పంటలు పండాలని గ్రామ దేవతలను వేడుకున్నారు.ఇలా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా బోనాల వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోసంఘము అధ్యక్షులు కొత్తపెల్లి గంగారాం, ప్రధాన కార్యదర్శి గంగాధరి సురేష్, కోశాధికారి కొత్తపల్లి గంగాధర్, సంయుక్త కార్యదర్శి తుంపేట రాజు, కార్యవర్గ సభ్యులు గంగాధరి రాజేశం గంగాధరి నందు, కొత్తపెల్లి గంగారాం , కొడిమ్యాల మహేష్ ,కుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్లోని ఆశ్రమ పాఠశాలను ఈ సంవత్సరం ప్రారంభించాలని కమిషనర్ అండ్ ప్రిన్సిపాల్ సెక్రెటరీకి ఎమ్మెల్యే వినతి



**తెలంగాణ పత్రిక ( కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి):**

ఐ.టి.డి.ఎ కమిషనర్ & ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్.శరత్ కి ఆసిఫాబాద్ లోని బాలికల ఆశ్రమ పాఠశాలను ఈ సంవత్స రమే పునః ప్రారంభించాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ,బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వినతి పత్రాన్ని అందజేశారు. 2019సంవత్సరంలో మోడల్ స్పోర్ట్స్ స్కూల్ ఆసిఫాబాద్ పట్టణంలో కోర్టు ఎదురుగా ఉన్న బాలికల ఆశ్రమ పాఠశాల లో క్రీడా పాఠశాల ప్రారంభించారు. ఆ సంవత్సరమే పూర్వపు బాలికలను ఆసిఫాబాద్ దగ్గరలో ఉన్న వాంకిడి బాలికల పాఠశాలకు తరలించారు. వాంకిడి స్కూల్లో సరైన వసతులు లేక పిల్లలు చాలా ఇబ్బంది తుండటం చూసి, గత సంవత్సరం ఒక బాలిక మరణించిన సంఘటన చూసి చలించిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ ఈ మధ్య హైదరాబాద్ లో జరిగిన ఐటిడిఎ అభి వృధి సమావేశంలో ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళి ఆసిఫాబాద్ లొ బాలికల ఆశ్రమ పాఠ శాల అవశ్యకత తెలిపి కమిషనర్ శరత్ కి రిప్రెసెంట్ చేసిన వెంటనే కమిషనర్ వెంటనే స్పందించి ఈ సంవ త్సరమే తరగతులకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు.

# ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ



**తెలంగాణ పత్రిక జూన్ 19**

రాయికోడ్ మండల పరిధిలోని ఖాన్ జమల్ పూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు మంజూరైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ నరేష్ నాయకులు సిద్ధారెడ్డి నగేష్ విలాస్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది


# ఘనంగా వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షుడి జన్మ దిన వేడుకలు.

**కోదాడ : జూన్ 19 ( తెలంగాణ పత్రిక ప్రతినిది )**

వాసవి క్లబ్ కోదాడ,వాసవి వనిత క్లబ్ కోదాడ వారి ఆధ్వర్యంలో వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు పుట్టిన రోజు సందర్బంగా నయానగర్ లోని వారి నివాసం లో ఫ్రూట్ కటింగ్ చేయించి శాలువాతో సన్మానించి శుబాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా తనకు శుభాకాంక్షలు తెలిపిన వాసవి క్లబ్,వనిత క్లబ్ అధికారులకు సభ్యులకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ సెక్రటరీ పత్తి నరేందర్, కోశాధికారి వెంపటి ప్రసాద్,ఆర్ సి బెలిదే భరత్ కుమార్,జడ్ సి వంగవీటి నాగరాజు,ఐపీసి పబ్బా గీత,చల్లా విజయ శేఖర్ ,జగిని ప్రసాద్ ,డి ఐ చల్లా లక్ష్మీనరసయ్య, డిపిఓ లు ఇమ్మడి సతీష్ బాబు, యాదా రాణి, ఉపాధ్యక్షులు చిత్తలూరి భాస్కర్, చుండూరు నాగ మల్లేశ్వరరావు, గుడుగుంట్ల సాయి,గౌరవ సలహాదారులు దేవరశెట్టి శంకర్ ,సేకు రమేష్ ,క్లబ్ సభ్యులు మిట్టపల్లి నరసింహారావు ,మరియు వాసవి వనిత క్లబ్ ప్రెసి డెంట్ వెంపటి నాగలక్ష్మి ,కోశాధికారి వంకాయల స్వాతి మరియు అధ్యక్షుని తల్లి దండ్రులు సేకు వెంకటేశ్వర్లు,వర లక్ష్మీ,కుటుంబ సభ్యులు రాధిక మణి వెంకటనరసమ్మ లు పాల్గొన్నారు.



## కాగజ్ నగర్ పట్టణంలోని ప్రధాన నాలాను ఆక్రమించి అక్రమ నిర్మాణాలను వివిపి స్కూల్ భవనాలను కూల్చివేసిన మున్సిపల్ అధికారులను



సిబ్బందిని అభినందించాల్సిందే. కానీ పట్టణంలోని 22వ వార్డులో తీరం దాస్ థియేటర్ వెనక భాగంలో ప్రధాన నాలాను ఆక్రమించుకొని ఒక వ్యక్తి అక్రమంగా భవన నిర్మాణం చేపడుతున్నారు. మురుగునీటి కాలువను పూర్తిగా ఆక్రమించుకొని కాల్వలో నే బేస్మెంట్ నిర్మాణం చేపడుతున్నారు. పట్టపగలే అక్రమ అక్రమ నిర్మాణం చేపడుతున్నప్పటికీ మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ అధికారులు సిబ్బంది ఈ విషయాన్ని గమనించి అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది తమ నిజాయితీని నిరూపించుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# కుర్నవల్లిలో మట్టి అక్రమాలకు అడ్డుకట్ట లేదా?

- నిత్యం వందల ట్రిప్పులు మరవ తోలకలు....
- రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే ఈ మట్టి తోలకాలు

తెలంగాణ పత్రిక: జూన్ 19 ఖమ్మం స్టాఫర్/ తల్లాడ

అది ఒక మారుమూల గ్రామం ఆ గ్రామంలో నిత్యం ఇసుక, మరువ తోలకాలు రోజుకి సుమారు100 ట్రిప్పులు అక్రమంగా విక్రయిస్తున్న ఆ చుట్టుపక్కల రెవిన్యూ అధికారులు, కానీ పోలీస్ డిపార్ట్మెంట్ గాని కన్నెత్తి చూడరు. ఇదంతా ఆ గ్రామంలో ఓ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కృష్ణుడు ఆధిపత్యం చాలా ఇస్తున్నారు . రెవెన్యూ అధికారులకు నెలనెలా మామూలు పంపడమే కాక అధికారులకు రాచమర్యాదలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది ఎక్కడో కాదు ఖమ్మం జిల్లా తల్లాడ మండలం కు కుర కుర్నవల్లి గ్రామంలో జరుగుతున్న ఓ తంతు.... నిత్యం తనకున్న జెసిబి ట్రాక్టర్లతో అక్రమంగా మట్టి ఇసుక తోలకాలు వందల సంఖ్యలో ట్రిప్పులు తోలుతున్నారు. అంతేకాకుండా ట్రిప్పులు తోలేటప్పుడు ట్రాక్టర్ డ్రైవర్లు అతివేగంతో వెళ్లటంతో కొన్ని కొన్ని సందర్భాల్లో ద్విచక్ర వాహనాల పై ప్రయాణిస్తున్న వ్యక్తులకు, నడిచి వెళుతున్న ప్రజలకు గాయాలైన సంఘటన ఎన్నో ఉన్నాయి. ఇదంతా రెవెన్యూ అధికారుల కనుసనల్లోనే నదుస్తున్నట్టు ఆ గ్రామ ప్రజలు బహిరంగంగానే చర్చిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ అక్రమంగా జెసిబి లతో మరువను ఇసుకను,మరువను తోలుతున్న ఆ కృష్ణుడిని అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.



## నాగులపల్లి ప్రభుత్వ పాఠశాలకు దాతల దాతృత్వం





గురువారం నాడు నాగులపల్లి ప్రాథమిక పాఠశాలలో 45 మంది విద్యార్థులకు కొమ్మూరి చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు, రాత సామగ్రి ఇవ్వగా , నాగులపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి అంజు బాయ్ డిజిటల్ బోధనకు స్మార్ట్ టీవీ ని బహుకరించారు. ,గ్రామ యువ కాంగ్రెస్ నాయకులు శివ నందం గారు విద్యార్థులకు వారి తండ్రి నాగులపల్లి శంకరయ్య గౌడ్ జ్ఞాపకార్థం 45 విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాస్ లు అందించారు.ముఖ్య అతిథి గా విచ్చేసిన మండల విద్యాధికారి శంకర్ మాట్లాడుతూ దాతల సేవలు అమోఘం అయినవి అని, పాఠశాల విద్యార్థుల సంఖ్య నాగులపల్లి పాఠశాల పెరగటంకు కృషి చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయ కృష్ణ , ఉపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి సుధాకర్ కొమ్మూరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ దా.శ్రీనివాసు ,దా.సంతోషమ్మ ,మాజీ ఎంపీటీసీ రాజు, పద్మారావు,జగన్,సురేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాలుగొన్నారు

ఎంపీడీవో కార్యాలయం వద్ద జిపి కార్మికులు ధర్నా.

కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 19.

గ్రామపంచాయతీ కార్మికుల రెండు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని గురువారం కోటగిరి ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ చందర్ తో చర్చలు జరిగాయని, నాలుగు రోజుల్లో వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చినట్టు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం, గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వం, అధికారులు చిన్నచూపు చూస్తున్నారని మండిపడ్డారు. బకాయి వేతనాలు ఇవ్వకుండా ఇబ్బంది పాలు చేయడం మంచిది కాదన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో నిధులు లేకపోవడంఏంటని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్, డిపిఓ, డివిఎల్ పిఓ జిల్లా ఉన్నతాధికారులు గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించడంపై దృష్టి సారించాలని కోరారు. లేకపోతే గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి పంచాయతీ కార్యాలయం ఎదుట పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు శేఖర్, పోశెట్టి, లింగవ్వ, బ్రహ్మం, సాయవ్వ, లక్ష్మి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని రైతులకు వెంటనే రైతు భరోసా నిధులను విడుదల చేయాలి

**మేడ్చల్ జిల్లా రైతుల పట్ల వివక్ష చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**జిల్లా రైతులకు రైతు భరోసా రుణమాఫీ చేయాలని మేడ్చల్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన పి ఎస్ సి ఎస్ చైర్మన్ లు**





మేడ్చల్ జూన్ 19(తెలంగాణ పత్రిక):-

తెలంగాణ ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కోసం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో వేస్తున్నామని ప్రచారాలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులు కానీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని ఏ ఒక్క రైతు ఖాతాల్లో కూడా రైతు భరోసా నిధులను జమ చేయలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి జిల్లాలో రెండు విడతలు రైతు భరోసా నిధులు విడుదల చేయడం జరిగిందని మేడ్చల్ జిల్లాలో ఒక్కసారి కూడా రైతు భరోసా నిధులు జమకాలేదని వెంటనే రైతులకు రైతు భరోసా అందజేయాలని డిమాండ్ చేస్తూ పక్షాన మేడ్చల్ జిల్లాలోని పిఎసిఎస్ చైర్మన్లు మరియు ఎఫ్ఎసిఎస్ చైర్మన్లు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కి మరియు డిస్ట్రిక్ట్ అగ్రికల్చర్ ఆఫీసర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రైతు రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం సగం రైతుల రుణమాఫీ చేసి మిగతా సగం రైతుల యొక్క రుణమాఫీ చేయలేదని మిగిలిన రైతులను పూర్తిగా రుణమాఫీ చేయాలని కోరడం జరిగిందని అన్నారు. మేడ్చల్ జిల్లాలో వరి ధాన్యం పండించలేరా మేడ్చల్ జిల్లాలో రైతులు లేరా మేడ్చల్ జిల్లా తెలంగాణలో లేదా ఎందుకు ఇంత పక్షపాతం చూపుతున్నారని ప్రశ్నించారు. గతంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రాజకీయ భవిష్యత్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పార్లమెంట్ సభ్యులుగా గెలిపించిన ప్రజలు అదే ఈ రోజు మిమ్మల్ని పీసీసీ ప్రెసిడెంట్ స్థాయికి ముఖ్యమంత్రి స్థాయికి తీసుకెళ్లడం జరిగిందని ఆ స్థాయికి తీసుకెళ్లిన మేడ్చల్ మల్కాజ్గిరి రైతులను ప్రజలను మరిచిపోవడం చాలా బాధాకరం ముఖ్యమంత్రి మా రైతులను గుర్తుపెట్టుకుని ప్రతి ఒక్క రైతు అకౌంట్లో రైతు భరోసా వెయ్యాలని పార్టీలకు అతీతంగా రైతుల తరఫున కోరడం జరుగుతుంది. రెండు మూడు రోజుల్లో రైతుల్లో అకౌంట్లో డబ్బులు వెయ్యనట్లయితే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ శామీర్ పేట్ చైర్మన్ మధుకర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ డబ్బిల్ పూర్ సురేష్ రెడ్డి పిఏసిఎస్ చైర్మన్ , బోరంపేట్ బాల్ రెడ్డి, పిఎస్ ఏ చైర్మన్ మేడ్చల్ రణ్ దీప్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కీసర ప్రభాకర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్, పూడూరు చైర్మన్ సుధాకర్ రెడ్డి రైతులు పాల్గొన్నారు..

# సీఎం రేవంతరెడ్డి... ఓ దద్దమ్మ!

**- బనకచర్ల ప్రాజెక్టు అడ్డుకోవడం చేతకాదా?**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 19 (తెలంగాణ పత్రిక):

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒ చేతకాని దద్దమ్మ అనిమండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్ అన్నారు. గురువారం చిన్నకోదూరు మండల కేంద్రంలో జరిగిన పత్రికా మిత్రుల సమావేశంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్ మరియు మండల నాయకులతో కలిసి మాట్లాడారు. ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ గోదావరి పై నిర్మించాలని చూస్తున్న బనకచర్ల ప్రాజెక్టు ద్వారా తెలంగాణ రైతాంగానికి తీరని అన్యాయం జరగబోతుంది అని తెలిసి కూడా అడ్డుకోవడం చేతకాక రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని తనంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పైన మరియు కెసిఆర్, హరీష్ రావుల పైన నెపం నెట్టి రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్నాడని ఆరోపించారు.రేవంత్ రెడ్డికి గాని, కాంగ్రెస్ నాయకులకు గాని సాగునీటి ప్రాజెక్టుల పైన రైతుల ప్రయోజనాల పైన గాని... భవిష్యత్ లో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అవసరాల పైన ఎలాంటి అవగాహన లేదన్నారు. చేతకానితే ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయలేక గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కెసిఆర్, హరీష్ రావులపై లేని పోని అబద్దాలు చెప్పి ప్రజలను తప్పుతోవ పట్టించి రాబోయే స్థానిక ఎన్నికల్లో లబ్ది పొందాలని చూస్తోందన్నారు... కానీ హరీష్ రావు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా బనకచెర్ల ప్రాజెక్టు ద్వారా తెలంగాణకు జరగబోయే నష్టాన్ని ప్రజలకు కళ్ళకు కట్టినట్టు చెప్పిన తర్వాతనే, కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర నుండి మేల్కొందన్నారు. ఏమి చేయాలో అవగాహన లేక బీఆర్ఎస్ పై విమర్శలు చేస్తోందన్నారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం పుట్టిన పార్టీ, తెలంగాణను సాధించిన పార్టీగా ప్రజల పక్షాన మాత్రమే పనిచేస్తుందన్నారు.ఒక వేళ బనకచెర్ల ప్రాజెక్ట్ నిర్మాణం అడ్డుకోక పోతే తెలంగాణ ద్రోహిగా,చేతగాని దద్దమ్మ ముఖ్యమంత్రిగా తెలంగాణ చరిత్రలో శాశ్వతంగా మిగిలిపోతారన్నారు. ఇప్పటికయిన కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ పై విమర్శలు చేయడం మానుకొని, కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వముపై పోరాడి, వత్తిడి తెచ్చి పాజెక్ట్ ను అడ్డుకోవాలన్నారు. ఇట్టి సమావేశంలో పిఏసిఎస్ చైర్మన్ కనకరాజు, నాయకులు ఉమేష్ చంద్ర, కాల్వ ఎల్లయ్య, పాసుగంటి రమేష్, కుంటయ్య, మొండయ్య, గుండెల్లి వేణు, గుజ్జ రాజు, రాజశేఖర్ రెడ్డి, మన్నే ఆనంద్, కన్నె బోయినరాజు, దేవేందర్, ముస్కిరి సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయం వద్ద జిపి కార్మికులు ధర్నా.

కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 19.



గ్రామపంచాయతీ కార్మికుల రెండు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని గురువారం కోటగిరి ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ చందర్ తో చర్చలు జరిగాయని, నాలుగు రోజుల్లో వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చినట్టు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వం, అధికారులు చిన్నచూపు చూస్తున్నారని మండిపడ్డారు. బకాయి వేతనాలు ఇవ్వకుండా ఇబ్బంది పాలు చేయడం మంచిది కాదన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో నిధులు లేకపోవడంఏంటని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్, డిపిఓ, డివిఎల్ పిఓ జిల్లా ఉన్నతాధికారులు గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించడంపై దృష్టి సారించాలని కోరారు. లేకపోతే గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి పంచాయతీ కార్యాలయం ఎదుట పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు శేఖర్, పోశెట్టి, లింగవ్వ, బ్రహ్మం, సాయవ్వ, లక్ష్మి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలు.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూన్ 19.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఈరోజు అనగా తేది జూన్ 19 రోజున భావి భారత ప్రధాని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ లోకసభ ఫ్లోర్ లీడర్ రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలు వలిగొండ (మల్లేపల్లి) లో యూత్ కాంగ్రెస్ వలిగొండ మండల అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో ప్రాథమిక కొన్నత పాఠశాల పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు, పండ్లు పంపిణీ చేయటం జరిగింది. మాట్లాడుతూ స్థానిక భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి పరిపాలనలో భువనగిరి ఎంతో అభివృద్ధి చెందుతుందని భువనగిరి నియోజకవర్గంలో ప్రతి పాఠశాలకు ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నారు అని పిల్లలకు వివరించటం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు ముందు ముందు ఇంకా పై చదువులు చదువుకొని మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో వలిగొండ ఎం ఈ ఓ సుంకోజు భాస్కర్, పాఠశాల చైర్మన్ సుంకోజు చంద్రమౌళి ఉపాధ్యాయులు కిరణ్, అసెంబ్లీ యూత్ ప్రధాన కార్యదర్శి బుగ్గ ఉదయ్,యూత్ మండల ఉపాధ్యక్షులు మచ్చగిరి మండల యూత్ ప్రధాన కార్యదర్శి తోట సాయి,సోమేష్, అరుణ్,దుర్గ, వినోద్,విక్షపతి,భార్గవ్, రవి యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం.

సంగారెడ్డి జూన్ 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే కాంగ్రెస్ (శ్రేణుల లక్ష్యమే టీజీఐఐ సి చైర్పర్సన్ నిర్మల రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను సంగారెడ్డి లోని ప్రభుత్వ అతిథి గృహంలో నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాహుల్ గాంధీ నాయకత్వం దేశానికి ఎంతో అవసరమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి రాహుల్ గాంధీ లాంటి యువ నాయకులు అవసరమని ఎంతో ఆదర్శప్రాయంగా నిలుస్తున్నటువంటి రాహుల్ గాంధీ గారికి జన్మదిన వేడుకలు అందరూ చెప్పి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. జూడో యాత్ర పేరిట మొత్తం దేశాన్ని చుట్టుముట్టినటువంటి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తూపాజీ అనంత కిషన్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అనంత కిషన్ మాట్లాడుతూ భారత దేశంలో రాహుల్ గాంధీ లాంటి ప్రధాన నాయకుడు ఎవరు ఉండరని ఆయన తెలపడం జరిగినది. దేశ ప్రధాని లాంటి ఆయన ప్రాణాల తెగించిన కుటుంబం వారిదని అలాంటి వారిని దేశ ప్రధాని చేయడమే కాంగ్రెస్ యొక్క లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ నాయకులు మరియు సంగారెడ్డి పట్టణ వాడు సభ్యులందరూ పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూన్ 19.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం. ఏఐసీసీ అగ్రనేత, పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారి జన్మదినం సందర్భంగా భువనగిరి ఏరియా హాస్పిటల్ లో కేక్ కట్ చేసి రోగులకు పండ్లు పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు, యంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గారు.

# ఎస్సీ ఎస్టీ బెస్ట్ అవైలబుల్ స్కూల్ ల 2023 -24, 2024 బి25 బకాయిలు వెంటనే చెల్లించాలి



సంగారెడ్డి జూన్ 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. టి .మాణిక్యం.
సంగారెడ్డి రూ. 154 కోట్లను విడుదల చేయాలని గురువారం నాడు సోషల్ వెల్ఫేర్ డిడి, అఖిలేష్ రెడ్డి గారికి విద్యార్థుల తల్లిదండ్రులు, దళిత గిరిజన సంఘాల నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఎస్సీ ఎస్టీ బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యా సంవత్సరం 2023 ,24... 2024 బి25 బకాయిలు రూ. 154 కోట్లను తక్షణమే విడుదల చేయాలని రాష్ట్రంలో 20010 స్కూళ్లలో చదువుతున్న ఎస్సీ ఎస్టీ పేద విద్యార్థులకు ప్రభుత్వం రెండు ఏళ్లుగా విద్యార్థుల ఫీజులు చెల్లించకపోవడంతో యాజమాన్యం ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఈనెల 20 వరకు పాఠశాలలు తెరిచే పరిస్థితి లేదని తెలపడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటూ పాఠశాలలు తెరిచి ఆరు రోజులు గడుస్తున్న ప్రభుత్వ నుంచి వచ్చే బకాయిల కారణంగా విద్యార్థులకు పాఠశాలలకు వద్దని తెలిపారు. కావున ప్రభుత్వం నుంచి రావలసిన బకాయిలు రూ. 150 కోట్లు వెంటనే మంజూరు చేయించవలసిందిగా గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్. మరియు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మానిటరింగ్ మెంబర్ తంబళ్ల దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు రవీందర్ నాయక్, పద్మజా మంజుల, లక్ష్మణ్, సంతోష్ బాబూలాల్, శ్రీనివాస్, సురేష్, మమతా తదితరులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మేడ్చల్ జూన్ 19 (తెలంగాణ పత్రిక):-
మేడ్చల్ మున్సిపల్ పరిధి 4 వ వార్డ్ కిష్టాపూర్ లోని వీకర్ సెక్షన్ కాలనీ, అర్చన కాలనీలో 37.50 లక్షల సిఅండ్ ఐజిఆర్ఎస్ నిధులతో నూతనంగా నిర్మించనున్న పలు సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ త్రిసభ్య కమిటీ సభ్యులు రెడ్డంగారి నవీన్ రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్, మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మండల అధ్యక్షులు గోమారం రమణారెడ్డి లు స్థానిక నాయకులతో కలిసి పనులను ప్రారంభించారు. కిష్టాపూర్ వీకర్ సెక్షన్ కాలనీలో 16 లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు అర్చన కాలనీలో 16.75 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్డు నిర్మాణ పనులు, కిష్టాపూర్ గ్రామ పరిధిలో 4.75 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్డు నిర్మాణ పనులు నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో పూడూరు ఎఫ్ఎసిఎస్ డైరెక్టర్ వేముల సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తొంట యాదయ్య, ప్రభు, తొంట సుధాకర్, అర్చన కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధాకర్ చారి, కాలనీవాసులు కమలాకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, గంగయ్య, విష్ణువర్ధన్ రెడ్డి,హనుమంత రెడ్డి, సత్యనారాయణ, మల్లారెడ్డి, వేముల రంజిత్ రెడ్డి తదితరులు.

## పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించాలి

**- విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి**

**ప్రధానోపాధ్యాయులు - కురువ నాయక్**



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూన్ 19:
పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు కురువ నాయక్ అన్నారు. పట్టణంలోని ప్రాథమికోన్న త పాఠశాల గాంధీ పార్క్ పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రుల కు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న వసతుల పై అవగాహన కల్పించారు. విశాలమైన తరగతి గదులు ,గుణాత్మకమైన విద్య, ఉచితంగా పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, రోజు మార్చి రోజు కోడిగుడ్డు, రాగి జావా ,డిజిటల్ పాఠ్యాంశాల బోధన లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నది మీ వార్డు, పట్టణంలో ఉన్న పిల్లలను గుణాత్మకమైన విద్యనందించే మన ప్రభుత్వ పాఠశాలలో చేర్పించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కురువ నాయక్,ఉపాధ్యాయులు ప్రవీణ్, రామ్ రెడ్డి ,నిర్మల ,పార్వతి, శ్రీనివాసరెడ్డి ,కిరణ్, సలీమా, నిర్మల, రజిత ,సరిత, పద్మ, సంధ్య , వెంకన్న, మధు ,నాగమణి ,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ

**ప్రజలు పెద్ద ఎత్తున యోగా దినోత్సవంలో పాల్గోన్నాలి**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 19 ( తెలంగాణ పత్రిక )
జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జిల్లాలో అధికారికంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షగురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని జూన్ 21న ఉదయం 7.30 గంటలకు ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో కూనారం రోడ్డు లోని ఆర్.కే గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామని, జిల్లాలోని యువత, మహిళలు, ఉద్యోగులు, కళాకారులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా సుల్తానాబాద్ లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**కాంగ్రెస్ పార్టీ వల్లే అనేక విద్యా,ఉపాధి అవకాశాలు**

**దేశాన్ని పాలించే సత్తా గాంధీ కుటుంబానికే ఉంది.**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**








పెద్దపల్లి ప్రతినిది .జూన్ 19 ( తెలంగాణ పత్రిక )
భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలనివారి జన్మ దినం సందర్భంగా సుల్తానాబాద్ పట్టణంలోని నెహ్రూ విగ్రహంవద్ద పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసికేక్ కట్ చేసి,పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం బాణాసంచా కాల్చి,మిఠాయిలు పంచారు. తదుపరి ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.దేశాన్ని పాలించే సత్తా గాంధీ కుటుంబానికి చెందిన ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీకే ఉందన్నారు. పార్లమెంటులో కాంగ్రెస్ పక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగిందని దేశ భద్రత విషయంలో జవహర్లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ నుండి మొదలు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ప్రతిసారి రాజీ పడలేదని స్పష్టం చేశారు. కానీ ఇటీవల కేంద్రంలోని బిజెపి ప్రధాన భాగస్వామ్య ఎన్డిఏ ప్రభుత్వం పాకిస్తాన్ యుద్ధం విషయంలో అవలంబించిన ధోరణి యావత్తు దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్తాన్ తో యుద్ధానికి సన్నద్ధం అయ్యే ముందు అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారని, కానీ యుద్ధం విరమించే ముందు ఎలాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయో అందరికీ తెలిసిందే అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు అన్ని రాజకీయ పక్షాలు కేంద్రానికి ఇట్టి విషయంలో సంపూర్ణ మద్దతు ఇచ్చినప్పటికీ, ప్రధాని నరేంద్ర మోడీ అవలంబించిన వైఖరి ప్రజలను విస్మయానికి గురి చేసిందన్నారు. కానీ జన గణన ఉత్తర్వులలో కుల గణన ప్రస్తావన లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో కుల గణన చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే విజయరమణ రావు స్పష్టం చేశారు. భావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీని చూసేందుకు దేశ ప్రజలు ఎదురు చూస్తున్నారని, ఇందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సన్నద్ధులు కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఉచిత హామీలను నెరవేర్చా మన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, 200. యూనిట్లు వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే వంట గ్యాస్, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ పెంచామని రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ నాయకత్వం మరింత బలంగా బలపరిచివారిని ప్రధాన మంత్రి చేయడమే మా లక్ష్యమని.దేశంలో ఏ నాయకుడు చేయని విధంగా దేశ వ్యాప్తంగా ప్రజల కష్టాలు తెలుసు కునేందుకు "భారత్ జోడో యాత్ర" పేరుతో పాదయాత్ర చేసిన ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ మాత్రమే నన్నారు. భారత దేశ ప్రజలను ఏకం చేయడం వారి సమస్యలను వినడం లక్ష్యంగా పెట్టుకొని యాత్రను విజయవంతం చేసుకుని, కోట్ల మంది గుండెల్లో ధైర్యం అనే జెండాను నాటి అండగా నిలుస్తున్న భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు,యువ కిశోరుడు,రాహుల్ గాంధీ మాత్రమే అని అన్నారు. ఈ దేశంలోని చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగం,రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుక సతీష్, పట్టణ అధ్యక్షుడు పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, డి.దామోదర్ రావు, కుమార్ కిషోర్, పన్నాల రాములు,బిరుదు కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి.

**ఇంజనీరింగ్ విభాగంలో చేపట్టిన అభివృద్ధి పనుల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**







పెద్దపల్లి,ప్రతినిధి జూన్ 19 ( తెలంగాణ పత్రిక )
పెద్దపెల్లి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష టి.జి.డబ్ల్యూ.ఐ.డి.సి, టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,టి.జి.డబ్ల్యూ.ఐ.డి.సి. ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. జడ్పిహెచ్ఎస్ రామగుండం పాఠశాలకు 40 లక్షలు సిఎస్ఆర్ నిధులు అందుబాటులో ఉన్నాయని, వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. పాఠశాల అభివృద్ధి పనులకు వెంటనే ఎస్.ఎం.సి (స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ) తీర్మానాలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో జూనియర్ కళాశాల అభివృద్ధి పనులకు నిధులు అందుబాటులో ఉన్నందున సంబంధిత పనులు వారం రోజులలో ప్రారంభం కావాలన్నారు. టి.జి. ఎం.ఎస్.ఐ.డి.సి చేపట్టిన పెద్దపల్లి ఆసుపత్రి భవనం నిర్మాణ పనులు నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాన్నారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రి ఫస్ట్ ఫ్లోర్ మరమ్మత్తు పనులు పూర్తి చేసి ఆసుపత్రికి అప్పగించినట్లు సర్టిఫికెట్ సమర్పిస్తే సంబంధిత చెల్లింపులు పూర్తి చేస్తామని అన్నారు. జిజిహెచ్ గ్రౌండ్ ఫ్లోర్ నందు 98 లక్షలతో మరమ్మత్తు పనులు, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పనులు ప్రతిపాదనలు పక్కాగా సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో మరమ్మతు పనుల పురోగతి వివరాలను తెలుసుకున్న కలెక్టర్ వాటిని సత్వరమే పూర్తి చేయాలని అన్నారు. అనంతరం నిర్మాణంలో ఉన్న పెద్దపల్లి ఆసుపత్రిని సందర్శించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.



తెలంగాణ పత్రిక ఒలిగొండ మండలం జూన్ 19.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో ఈరోజు భూ సమస్యల పరిష్కారానికి గాను నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ దశరథ సూచించారు. వలిగొండ మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో గురువారం భూభారతి రెవెన్యూ సదస్సులో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి దరఖాస్తును తహసిల్దార్ కు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రభుత్వపరంగా రైతుల సమస్యల పరిష్కారం కోసం ఈ సదస్సులను కొనసాగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. పలువురు రైతుల సమస్యలపై వచ్చిన వినతిపత్రాలను ఆయన స్వయంగా స్వీకరించి వాటి పరిష్కారాలపై రైతులతో మాట్లాడారు. భూభారతి రెవెన్యూ సదస్సులో వస్తున్న ఫిర్యాదులు, వినతి పత్రాలు స్వీకరించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వాటిని సత్వరమే పరిష్కరిస్తామన్నారు సర్వే నెంబర్లలో తప్పులుంటే, పాస్ పుస్తకాల్లో పేర్ల మార్పిడి, వంశపారంపర్య మార్పిడి తదితర అంశాలపై దరఖాస్తులు చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మనోహర్ రెవిన్యూ సిబ్బంది రైతులు జక్క నర్సిరెడ్డి రేసు కృష్ణారెడ్డి ఈరబోయిన ఐలయ్య ఉన్నారు.

## మంత్రికి వినతి పత్రం అందజేసిన పటాన్చెరువు నాయకులు.



సంగారెడ్డి జోన్ 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.
పటాన్చెరు నియోజకవర్గం లోని రెండు మండలాల్లోని రైతు భరోసాను రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసింది అని దీనికి గాను పటాన్చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కుటుంబ అండ్ సైన్స్ అండ్ టెక్నాలజీ రాజనర్సింహా గారికి సమస్యను దృష్టికి తీసుకువచ్చారు. మంత్రి గారు వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ కి ఆదేశాలు జారీ చేస్తూ రెండు రోజుల్లో వెంటనే జిన్నారం పటాన్చెరు మండలాల్లో రైతులకు రైతుబంధు నిధులు ఖాతాల్లో జమ కావాలని తెలిపారు. సంగారెడ్డి లోని మంత్రి నివాసంలో వారు కలిసి వారి యొక్క కష్టాలను అన్ని తెలపడం జరిగినది. ఇలాంటి అప్పుడు మీ నియోజకవర్గ ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. మంత్రి గారు స్పందించి మా యొక్క సమస్యలు తీర్చితే ఆయనకు రుణపడి ఉంటామని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలపడం జరిగినది. ఎవరికి ఏమైనా మంత్రి అనకుండా అందరూ ఆహ్వానితులే అని మంత్రిగారు చెప్పడంతో ఆయన స్పందించి అందరికీ తెలపడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు.

## నూతనఏం ఏం పాటిల్స్ కార్స్ షాప్ నుప్రారంభించిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి.




సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక ) జూన్ 19
ప్రస్తుత తరుణంలో యువత స్వయం ఉపాధి కల్పించుకోవడం సంతోషకరమని టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. గురువారం నాడు సదాశివపేట పట్టణ పరిధిలోని మండల రెవెన్యూ ఆఫీస్ పక్కన ఏం ఏం పార్టీల్స్ కార్స్ షాపు ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యువతరం స్వశక్తితో ముందుకు పోవాలన్నారు. షాపులో వచ్చే కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు. ఇలాంటి షాపు ప్రారంభించిన ఎండి మదాసిర్ పటేల్. ఎండి మీర్జా పటేల్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రాంరెడ్డి. మార్కెట్కమిటీ చైర్మన్ సడాకుల కుమార్. బ్లాక్ కాంగ్రెస్ పెద్దలు మగ్గం పటేల్. పట్టణ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ములిపల్లి సత్యనారాయణ. చాట్ల సిద్ధన్న. ప్రభు యాదవ్. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడు విశ్వనాథం. కోడూరు శరత్చంద్ర. కౌన్సిలర్ గుండు రవికుమార్. ఎండి లతీఫ్. కలీం పటేల్. పాషా పటేల్. షకీల్ పటేల్. ఇసుప్పుద్దిన్ పటేల్. తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించిన వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

**- వకుళాభరణం శ్రీనివాస్.**

వేములవాడ రూరల్ , జూన్,19, తెలంగాణ పత్రిక.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ భవిష్యత్తు కోసం మతతత్వ బిజెపి పార్టీతో అలుపెరుగని పోరాటం చేస్తున్నారు అన్నారు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు మండుటెండలో వానలో చలిలో 4500 కిలోమీటర్ల వరకు పాదయాత్ర చేసి దేశంలో బిజెపి అరాచకాలు నిండగట్టిన ఘనుడు రాహుల్ గాంధీ అన్నారు. దేశంలోని పేద బడుగు బలహీన వర్గాలను యువతను అభివృద్ధి వైపు నడిపించడమే లక్ష్యంగా రాహుల్ గాంధీ ముందుకు వెళ్తున్నారు అని కొనియాడారు.రాహుల్ గాంధీ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలి అని కోరుకుంటూ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోమినేని కర్ణాకర్ , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు నేదురి



రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు శంకర్ ,రాధ కృష్ణ , జాగిరి సురేష్ ,గణేష్,సుధీర్ ,గంగా రాజు , పింగల్, పార్టీ నాయకులు కార్యకర్తలు,మండల నాయకులు ,గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా 11 ఏళ్ల మోడీ పాలన

**- బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాస స్వామి యాదవ్**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 19:11 సంవత్సరాల విజయవంతమైన నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని మరియు రైతులను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని వ్యవసాయ ఆధారిత రంగాలను కూడా అభివృద్ధి పథంలో నడిపించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నదని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్ వ్యాఖ్యానించారు.బిజెపి అర్సపల్లి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుల రచ్చబండ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్వామి యాదవ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, కిసాన్ క్రెడిట్ కార్డులు, మరియు ప్రధానమంత్రి కిసాన్ సన్ యోజన వంటి ఎన్నో పథకాలను రైతు సంక్షేమం కోసం ఎన్డీఏ ప్రభుత్వం ప్రారంభించింది అన్న విషయాన్ని గుర్తు చేశారుపీఎం కిసాన్ సన్మాన్ నిధి ద్వారా రైతుల పెట్టుబడి ఎకరానికి ?6000 వార్షిక సహాయం ?3.7 లక్షల కోట్ల పంపిణీ రైకాంగానికి చేయూత ,కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా 7 కోట్లకు పైగా రైతలకు ?10 లక్షల కోట్ల క్రెడిట్ మద్దతు 2014లో 3 నుండి 2024లో 24కి పెరిగిన మెగా ఫుడ్ పార్కుల అభివృద్ధిని ఈ సందర్భంగా ఆయన రైతులతో ప్రస్తావించారు.పంట నష్టము జరిగిన కూడా రైతులకు ఇబ్బంది కాకుండా ఫసల్ బీమా యోజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి ఎరువులు విత్తనాల కొరతతో రైతులు నానా అవస్థలు పడే రోజులు పోయి నీమ్ కోటింగ్ యూరియాతో రైతులు నిశ్చింతగా అక్రమార్కుల బారి నుంచి బయటపడ్డారని, యూరియా పక్కదారి పట్టణం పూర్తిగా నిరోధించబడిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.రానున్న



రోజుల్లో మరిన్ని అద్భుతమైన పథకాల ద్వారా రైతులకు, రైతు కూలీలకు, వ్యవసాయ ఆధారిత రంగాలలోని వ్యక్తులకు అభివృద్ధి ఫలాలను అందించడం కోసం కృషి చేస్తున్నదని, నరేంద్ర మోడీ గారి ప్రభుత్వానికి రైతులు దేశవ్యాప్తంగా హర్షాన్ని వ్యక్తం చేస్తున్నట్టుగా తెలియజేశారు.11 సంవత్సరాల విజయవంతమైన పరిపాలన మీద నిర్వహిస్తున్న ఈ రచ్చబండ కార్యక్రమాలలో అన్ని రంగాల ప్రజలు తమ యొక్క మద్దతును తెలుపుతున్నట్టు, అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్ అన్నారు. ఓబిసి మోర్చా రాష్ట్ర శాఖ పిలుపుమేరకు నిజామాబాద్ జిల్లాలోని అన్ని మండలాలలో ఈ రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించబోతున్నట్టు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు కోర్వ రమేష్, తోడేల నవీన్, గంగాధర్, జగన్, మారుతీ, పారశురాం, సత్యనారాయణ, రాజకుమార్ (ఓబీసీ ఐటీ సెల్ అర్బన్ కన్వీనర్)మరియు అర్సపల్లి గ్రామ రైతులు ముచ్కూర్ హనుమండ్లు, చీమల రాజు,నాయక్వాడి సుధాకర్, శ్యామ్ రావు, శివరాం,తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్య లకు రెవెన్యూ సదస్సుల ద్వారా శాశ్వత పరిష్కారం





**- జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 19 (తెలంగాణ పత్రిక)భూ సమస్య లకు రెవెన్యూ సదస్సు ల ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని రైతులు అందరు సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.గురువారం రోజు భువనగిరి మండలం లో చీమలకొండూరు గ్రామంలో భూ భారతి రెవిన్యూ సదస్సు లో పాల్గొని జరుగుతున్న రెవెన్యూ సదస్సు ను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా అని అధికారులను ఆరా తీశారు.వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.దరఖాస్తుల స్వీకరణ,హెల్ప్‌డెస్క్,రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.సదస్సులో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని,సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు.భూ భారతి చట్టం లో రైతుల సమస్య లు తప్పనిసరిగా పరిస్కారం అవుతాయని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో మండల డిప్యూటీ తహసీల్దార్ కళ్యాణ్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అసత్యపు ఆరోపణలపై జిల్లా కలెక్టర్, కమిషనర్ అఫ్ పోలీస్ కి ఫిర్యాదు..

**- సుపారీ గ్యాంగ్ తో నన్నూ చంపే ప్రయత్నం జరుగుతుంది..**

**- బోయిని సమ్మయ్య కొరపల్లి మాజీ సర్పంచ్...**

హుజురాబాద్ జూన్ 19 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామం లో 17న నాడు నాపై కక్షపూరితమైన రాజకీయంగా గిట్టని కొందరు వ్యక్తులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని బోయిని సమ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ధరణిలో అక్రమంగా భూములు కబ్జా చేశానంటూ, ఫ్లెక్సీలో ముద్రించి ప్రదర్శన చేసిన విషయంలో జిల్లా అధికారులైన జాయింట్ కలెక్టర్ మరియు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కొరపల్లి గ్రామంలో భూభారతి కార్యక్రమం సందర్భంగా ఫ్లెక్సీ పట్టుకొని నాపై ఆరోపణలు చేస్తున్న వారికి నాకు ఎలాంటి భూ వివాదాలు లేవని తెలిపారు. కేవలం రాజకీయంగా నన్ను దెబ్బ కొట్టాలని కుట్రలో భాగంగా కొందరు వ్యక్తులు నాపై అసత్యపు ప్రచారాలు చేస్తున్నారన్నారు. అసత్యపు ఆరోపణలతో నన్ను మానసిక వేదనకు గురి చేస్తూ, నా పౌరహక్కులను, నా ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తున్నరాని,నన్ను సమాజంలో చెడు వ్యక్తిగా చిత్రీకరించే ప్రయత్నం వారు చేస్తున్నారని తెలిపారు. తన భూములు కాపాడుకోవడానికి హైకోర్టు లో కేసులు వేశానని, హైకోర్టు ఆర్డర్ ఉన్నప్పటికీ హైకోర్టు ఆర్డర్ ను ధిక్కరిస్తూ తన పేరును డ్యామేజ్ చేయాలని, తనపై దాడికి ప్రయత్నిస్తూన్నారని, అన్నారు. అంతేకాకుండా సుపారి గ్యాంగ్ తో నన్ను చంపడానికి ప్రయత్నిస్తున్నరని ఈ సందర్భంగా వారు తెలిపారు. నాపై అసత్యపు ప్రచారాలు చేస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ మరియు డిప్యూటీ కమిషనర్ అఫ్ పోలీస్ స్థాయి అధికారులతో విచారణ చేయించి చట్టపరమైన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయగలరని వారిని కోరడం జరిగింది అని తెలిపారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేని బీఆర్ఎస్.... కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్

ఆమనగల్లు జూన్ 19 తెలంగాణ పత్రిక కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ప్రజలను మభ్యపెడుతున్నారని ఆమనగల్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్ మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణంలో గురువారం పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశం తెల్లమల్ల జగన్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేద ప్రజలకు రైతులకు చేస్తున్న మంచిని బీఆర్ఎస్ పార్టీ నాయకులు తట్టుకోలేక రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రజలను రైతులను గందరగోళానికి గురి చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద ప్రజల రైతుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. రైతు భరోసాతో రైతుల కన్నుల్లో ఆనందం వచ్చిందన్నారు. గ్రామీణ ప్రాంతంలో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగైందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కడుగుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు మానయ్య, మాజీ మండల అధ్యక్షుడు మండ్లి రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, సీనియర్ నాయకులు ఖలీల్, ఆదివాసి రాష్ట్ర



నాయకులు కృష్ణ నాయక్, పోలేపల్లి మాజీ ఉపసర్పంచ్ అంజన్ రెడ్డి, జిల్లా నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అలీం, శేఖర్ గౌడ్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, ఎన్ఎస్యూఐ ఫరీద్, సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎవరెశెట్టి మహేష్, కొండల్ రెడ్డి, హరిలాల్, శ్రీశైలం, కుమార్ గౌడ్, రఫీ, అంజత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతితో భూ సమస్యలకు సత్వర పరిష్కారం..

**- వీణవంక తహసిల్దార్ రజిత..**

వీణవంక ప్రతినిధి, జూన్ 19( తెలంగాణ పత్రిక). తెలంగాణ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టాన్ని అమలు లోకి తెచ్చి,రైతుల సమస్యలు తీర్చేందుకు గ్రామ గ్రామాన భూభారతి రెవెన్యూ సదస్సులు పెట్టి, భూ సమస్యల పరిష్కారానికై రైతుల నుండి ఆర్జీలను రెవెన్యూ అధికారుల ద్వారా స్వీకరించడం జరుగుతుంది. అందులో భాగంగా గురువారం వల్భాపూర్ గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేయగా, మండల తహసిల్దార్ రజిత ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది సమస్యాత్మకమైన భూములపై, రైతుల నుండి ఆర్జీలను స్వీకరించారు. అనంతరం మండల తహసిల్దార్ రజిత మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో రైతులందరికీ అనేక ప్రయోజనాలు కలగనున్నాయని, భూ సమస్యలపై రైతు సోదరులు నిర్భయంగా భూ భారతి సదస్సులలో మీ ఆర్జీలను అందజేయవచ్చునని, మీకు ఎలాంటి భూ సమస్యలన్న నేరుగా మమ్మల్ని కలవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని, మండలంలోని రైతు సోదరులను విజ్ఞప్తి చేయడం జరిగింది. భూ సమస్యల సత్వర పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం సూచనల మేరకు భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ భూభారతి రెవెన్యూ సదస్సులో కాంగ్రెస్ మండల అధ్యక్షులు



రఘుపాల్ రెడ్డి, జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్ శ్రీపతి రెడ్డి, మాజీ ఎంపిటిసి దేవేందర్, తహసిల్దార్ రజిత, డిటి నిజాముద్దీన్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మారెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రవి, నరసయ్య, ఆపరేటర్ ఖాసిం, జూనియర్ అసిస్టెంట్లు, రెవెన్యూ సిబ్బంది , రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులో యోగా తరగతులు ప్రారంభం...

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 19 (తెలంగాణ పత్రిక) ఆలేరు వివేకానంద యోగా కేంద్రం ఆధ్వర్యంలోబుధవారం రోజున యోగా తరగతులు ప్రారంభమైనవి."లోకాః సమస్తా సుఖినోభవంతు" సమాజంలోని అందరూ బాగుండాలి, అందులో నేనుండాలి" అనే నినాదంతో 83 మంది అభ్యాసకులు ఇందులో పాల్గొంటున్నారని యోగా నిర్వాహకులు బండిరాజుల శంకర్ తెలిపారు.అవగాహన కోసం ఇంకా ఎవరైనా చేరదలచుకొన్నవారుంటే రేపైనా ఉదయం 6.00 వచ్చి చేరవచ్చునని శంకర్ అన్నారు.జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవంరోజున ముగింపు కార్యక్రమంతో తరగతులు సమాప్తమవుతాయని ఆ రోజు అధిక సంఖ్యలో యోగా ప్రియులు పాల్గొనాలని శంకర్ కోరినారు.ముగింపు కార్యక్రమంలో



ముఖ్య అతిథిగా ఆలేరు సి.ఐ. కొండల్ రావు,ఆత్మీయ అతిథిగా మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ పాల్గొంటారన్నారు.

# టిజీ మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాల, పాఠశాలలో యోగ కార్యక్రమం...

కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 19.కోటగిరి మండల కేంద్రంలో 11వ అంతర్జాతీయ యోగ డే దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో డాక్టర్ ఆకుల రాధిక కళ్యాణ్ పాడ్ తెలంగాణ మైనార్టీ కోటగిరి రెసిడెన్షియల్ కళాశాల, పాఠశాలలో యోగ డే కార్యక్రమం నిర్వహించారు. యోగ చేయడంతో కళాశాల విద్యార్థులు పాఠశాల విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. కళాశాలలోని బాలురకు పాఠశాలలోని బాలురకు పలు సూచనలు చేశారు. ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజు ఉదయం కళాశాలలో పాఠశాలలో ఉన్న విద్యార్థులు యోగ తప్పకుండా చేయాలని





సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఖాలిక్ వ్యాయామ ఉపాధ్యాయుడు పత్తి సతీష్ సతీష్ యోగ ఇన్స్ట్రక్టర్ సతీష్ గౌడ్ కళాశాల అధ్యాపక బృందం పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# "వజ్జెపల్లి తండాలో అమ్మ మాట...అంగన్వాడీ బాట..



ఎల్లారెడ్డి, జూన్19(తెలంగాణ పత్రిక):సదాశివనగర్ మండలం వజ్జెపల్లితండాలోని అంగన్వాడీ సెంటర్ 201,268 ఉపాధ్యాయులు కవిత,జ్యోతి ఆధ్వర్యంలో అమ్మమాట-అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఎనిమిది సంవత్సరాల లోపు పిల్లల్లో ఎక్కువగా సమగ్రాభివృద్ధి ఉంటుందని,కావున ప్రాథమిక పాఠశాలకు ముందు పూర్వ ప్రాథమిక విద్యను చిన్నారులకు అందించాలన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో కూడిన విద్యా అందించడంతో పిల్లల్లో శారీరక అభివృద్ధితో పాటు మానసిక అభివృద్ధి పెరుగుతుందన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించే కార్యక్రమాల ద్వారా ప్రత్యక్ష అనుభవాల ద్వారా చిన్నారులు విద్యా నేర్చుకుంటారన్నారు.చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల్లో యూనిఫామ్స్,ఫ్రీస్కూల్ బుక్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో హెల్పర్ సావిత్రి,చిన్నరులు ఉన్నారు.

# నేలమర్రి గ్రామ బీఆర్ఎస్ పార్టీ 200 మంది మూకుమ్మడి రాజీనామా

మునగాల : జూన్ 19 ( తెలంగాణ పత్రిక ప్రతినిది ) మునగాల మండలం నేలమర్రి గ్రామ బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు సుమారుగా 200 మంది మూకుమ్మడిగా రాజీనామా చేసినట్లు గ్రామ శాఖ అధ్యక్షులు సంద్రాల లింగయ్య యాదవ్ తాజా మాజీ ఉప సర్పంచ్ కౌతోజు కృష్ణ చారి తాజా మాజీ వార్డ్ నెంబర్లు బట్టుపల్లి బ్రహ్మం గౌడ్. బత్తిని నాగయ్య గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు గుడి పూడి వెంకన్న గౌడ్ ల. ఆధ్వర్యంలో. బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

# కేజీబీవీ లో ఉద్యోగాల కోసం దరఖాస్తుల ఆహ్వానం




**- ప్రిన్సిపల్ ఫాతిమా బేగం**

వెల్దుర్తిమండలం, జూన్, 19 (తెలంగాణ పత్రిక):వెల్దుర్తి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ ఫాతిమా బేగం సూచించారు. నైట్ వాచ్ మెన్, హెడ్ కుక్, స్వీపర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 24వ తేదీ లోపు కేజీబీవీపీలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 21 నుండి 45 సంవత్సరాల వయసు గలవారు స్థానికంగా ఉండే వారికి మాత్రమే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయకుమార్



నర్సంపేట జూన్ 19 తెలంగాణ పత్రిక నర్సంపేట పట్టణంలోని 14వ వార్డుకు చెందిన. గుడికందుల ఆదమ్మ మరణించగా వారి కుటుంబ సభ్యులను కలిసి ఆర్థిక సహాయాన్ని అందజేసిన మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయకుమార్. నర్సంపేట నియోజకవర్గ మైనార్టీ సెల్ . అధ్యక్షులు డిష్ బాబా. లవన్ కుమార్ 13వ వార్డు, శ్రీ రామోజీ మురళి . చల్ల కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు

# నేడు విద్యుత్ అంతరాయం..

కోదాడ : జూన్ 19 ( తెలంగాణ పత్రిక ప్రతినిది ) నేడు విద్యుత్ అంతరాయం ఉ.7 గంటల నుండి 10 గంటల వరకు కోదాడ అవుట్ డోర్ సబ్ స్టేషన్ లో నీ కోదాడ టౌన్ 2, టౌన్ 3 ఫీడర్లలకు అత్యవసరంగా మరమ్మతుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉండును కావున ఈ రెండు ఫీడర్ల పరిధిలోని నయానగర్, లక్ష్మీపురం, మరియు భవాని నగర్ లకు విద్యుత్ అంతరాయం ఉంటుంది కావున వినియోగదారులు సహకరించగలరని కోదాడ టౌన్ ఆపరేషన్ ఏఈ బానోతు నరసింహ నాయక్ ప్రకటనలో తెలిపారు.

# మల్లేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం...

**- శ్రీ కృష్ణ యాదవ సంఘం**



ఆమనగల్లు జూన్ 19 తెలంగాణ పత్రిక రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణంలో నారామోని మల్లేష్ యాదవ్ కు ఇటీవల బైక్ యాక్సిడెంట్ లో మరణించిన విషయం విధితమే. వారి ఇంటికి వెళ్లి వారినీ పరామర్శించి, కుటుంబానికి మనోధైర్యం కల్పించి, శ్రీకృష్ణ యాదవ సంఘం సంఘం తరఫున 1,05,500-00 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. శ్రీకృష్ణ యాదవ సంఘం తరుపున వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటారని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవ్ సంఘం కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా సామ్రాజ్యవాద కాంక్ష భాగమే పాలస్తీనాపై యుద్ధం

**- ఆయుధ వ్యాపారాన్ని విస్తరించేందుకు దేశాలమధ్య చిచ్చుపెడుతున్న ట్రంప్**

**- ఇరాన్..ఇజ్రాయిల్ యుద్ధంపై మోడీ నోరుమెదపాలి**

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని**

**ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులను కందిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన**




భద్రాద్రి కొత్తగూడెం :క్రైమ్19 జూన్ఆయుధవ్యాపారాన్ని విస్తరించుకునేందుకు దేశాల మధ్య చిచ్చుపెడుతూ యుద్ధాలకు అమెరికా ప్రేరేపిస్తోందని, ఇది ట్రాంప్ సామ్రాజ్యవాద కాంక్షకు ఇరాన్..ఇజ్రాయిల్ యుద్ధం పరాకాష్ట అని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు విమర్శించారు. వామపక్ష పార్టీల జాతీయ కమిటీల పిలుపులో భాగంగా గురువారం సంఘీభావ దినాన్ని పాటిస్తూ సిపిఐ, సిపిఎం, న్యూ డెమోక్రసీ కార్యాలయాల నుంచి బస్టాండు సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించి అమరవీరుల స్తూపం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ ప్రపంచ దేశాలను తన చెప్పుచేతల్లో పెట్టుకొని కర్రపెత్తనం చేస్తోందని ఆరోపించారు. రెండు దశాబ్దాలుగా పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ నిరంతర బాంబు, వైమానిక దాడులకు పాల్పడుతూ లక్షలాదిమందికి పొట్టన పెట్టుకుంటూ మారణహోమాన్ని సృష్టిస్తుంటే అంతర్జాతీయ చట్టాలు, మానవహక్కులు హరించుకుపోతున్న పరిస్థితిలో పాలస్తీనా ప్రజలకు యావత్ ప్రపంచం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికా ప్రోత్సహంతో ఇజ్రాయిల్ జరుపుతున్న భీభత్సవాన్ని నిలిపివేయాలని శాంతి ఖాముఖులు రోడ్లెక్కి ఇతర దేశాలకు స్ఫూర్తినివ్వాలని పిలుపునిచ్చారు. అమెరికా ముందు మోకరిల్లే విధానాలకు స్వస్తిచెప్పి ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధంపై ప్రధాని ట్రంపుకు వ్యతిరేకంగా మోడీ నోరువిప్పాలని, యుద్ధం నిలిపివేసి అక్కడి ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ముందుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, న్యూ డిమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, న్యూ డిమోక్రసీ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్ద బిక్షం, న్యూ డిమోక్రసీ నాయకులు కె సురేందర్ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, నేరెళ్ల రమేష్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, యూసుఫ్, షాహీన్, సిపిఎం జిల్లా నాయకులు ఏజే రమేష్, బ్రహ్మచారి, లిక్కి బాలరాజు, ఎస్ లక్ష్మి, న్యూ డిమోక్రసీ గౌని నాగేశ్వర్ రావు, కల్తీ వెంకటేశ్వర్లు, ఆదిలక్ష్మి, ప్రణయ్, మాస్ లైన్ నాయకులు జాటోత్ కృష్ణ, మాచర్ల సత్యం, అమర్లపూడి రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రాచీన కళలను కాపాడుకుందాం రంగస్థల కళలు మన వారసత్వ సంపద

**- కళాకారులను ఘనంగా సన్మానించిన రావుల గిరిధర్ ఎస్పీ**

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 19: తెల్లవారు ఝామున శ్రీరంగాపురం మండలం వెంకటాపురం గ్రామంలో గత మూడు రోజులుగా ప్రదర్శిస్తున్న శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జీవిత చరిత్ర (జీవ సమాధి ఘట్టం) చివరి రోజు నాటక ప్రదర్శనకు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్య అతిథిగా పాల్గొని కళాకారుల అద్భుతమైన నాటక ప్రదర్శనను తిలకించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కళలు మానసిక ఆనందాన్ని ఇవ్వడమే గాక గొప్ప సంస్కారాన్ని ప్రబోధిస్తాయని చెప్పారు. సినిమాలు, టీవీలు, సెల్ ఫోన్లు వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం పెంపొంది ఎంత కాలక్షేపాన్ని అందించినా నాటక రంగం యొక్క గొప్పదనం దానిదేనని వివరించారు. గ్రామాలలో నాటక కళ ఆదరింపబడుతూ ఉందంటే అది పల్లె ప్రజల ఔదార్యానికి నిదర్శనమని కొనియాడారు. దీని వల్ల ప్రతి ఒక్కరిలో చక్కటి అనుబంధం పెంపొందుతుందని అన్నారు. భావితరానికి రంగస్థల కళలను పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికీపై ఉందని ఆయన సూచించారు. చిన్ననాడు తాను చూసిన నాటకాలను ఎస్పీ గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ రావుల గిరిధర్ నాటకంలో పాల్గొన్న పాత్రధారుల అభినయాన్ని ప్రశంసిస్తూ శాలువా పూలమాలలతో సన్మానించారు. అంతేగాక నాటక సమాజం వారికి జిల్లా ఎస్పీ ఐదు వేల రూపాయల నగదు విరాళాన్ని అందజేశారు. అనంతరం గ్రామస్తులు, కళాబృందం వారు ఎస్పీని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎక్సైజ్ సీఐ, వెంకట్ రెడ్డి, శ్రీరంగాపూర్ ఎస్సై, రామకృష్ణ, గ్రామ పెద్దలు, యువకులు, కళాకారులు, ఇతర గ్రామాల నుండి వచ్చిన కళాభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యూత్ కాంగ్రెస్ నాయకులు కొలుగూరి సుమంత్

నర్సంపేట జూన్ 19 తెలంగాణ పత్రిక రాహుల్ గాంధీ ని దేశ యువత ఆదర్శంగా తీసుకోవాలి. ఈసందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు కొలుగూరి సుమంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సేవలు దేశానికి చాలా అవసరం యువ నాయకత్వాన్ని ప్రోత్సహించడం భారతదేశ సమానత్వం కోసం పాటుపడడం అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడే తత్వం కలిగిన నాయకుడు తండ్రి రాజీవ్ గాంధీ మరణాంతరం తండ్రి బాటలో నడవాలని రాహుల్ గాంధీ దేశసేవ ప్రారంభించి అధికారపక్షంలో ఉన్నప్పుడు ప్రజలకు పేదలకు అనుకూల చట్టాలు అవసరాలు తీర్చడం ప్రతిపక్ష నేతగా ప్రజల తరఫున హక్కుల కోసం కొట్లాడడం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ గాని రాజ్యాంగబద్ధంగా నడవాలన్నదే రాహుల్ గాంధీ లక్ష్యం అన్ని కులాలు మతాలు సమానంగా స్వేచ్ఛగా స్వాతంత్రంగా జీవించాలన్నది రాహుల్ గాంధీ ఆశయం రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశ యువత రాజకీయాల్లో చైతన్యం తెచ్చే మార్పులు రాహుల్ గాంధీ నాయకత్వంలో చూడవచ్చు యువత చైతన్యమై పేద ప్రజల పక్షాన హక్కుల పోరాటాలు ఉద్యమాలు చేసి అన్ని వర్గాల కోసం కొట్లాడే తీరు రాహుల్ గాంధీ నుండి నేర్చుకోవాలని అన్నారు. రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర పదివేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజల అవసరాలు ప్రజల బాధలు విని వారి తరఫున నిలబడ్డ నాయకుడిగా గుర్తింపు పొందిన వ్యక్తి రాహుల్ గాంధీ లాంటి నాయకులు దేశ భవిష్యత్తుకు చాలా అవసరము కాబట్టి రాహుల్ గాంధీ ని రాబోయే రోజుల్లో ప్రధానమంత్రిగా చూడవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రాహుల్ గాంధీ ఆశయాలు భారత రాజ్యాంగం పరిరక్షణ పేదలకు సమానమైన హక్కులు కార్పొరేట్ వ్యవస్థలకు వ్యతిరేకంగా



పేద ప్రజలకు అనుకూలంగా చట్టాలు తీసుకునే చర్యలు ఉంటాయి ముఖ్యంగా దేశ అభివృద్ధి అన్ని రకాలుగా సెక్యులరిజం అంటేనే కాంగ్రెస్ అంటేనే సెక్యులరిజం కులాల మతాలకతీతంగా రాహుల్ గాంధీ విధి విధానాలు ఉంటాయి అన్ని కులాల వారు రాజకీయంగా ఎదగడం దేశంలో అన్ని కులాలు సమానంగా చూడడం రాహుల్ గాంధీ ఆలోచనలు యువ నాయకులుగా పేరొందిన రాహుల్ గాంధీ ని రాబోయే రోజుల్లో ప్రధానమంత్రిని చేయడం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని.దేశ యువతి యువకులు రాహుల్ గాంధీ నాయకత్వాన్నికీ అండగా ఉండి వారికి మద్దతు ఇచ్చి దేశ అభివృద్ధిలో పాటుపడాలని దేశ సేవలో నిమగ్నం కావాలి రాహుల్ గాంధీ ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ పేద ప్రజల పక్షాన రాజ్యాంగబద్ధంగా నిర్ణయాలు హక్కుల కోసం పోరాడి పేద ప్రజల కోసం దేశం కోసం సేవా న్యాయం చేయాలని రాహుల్ గాంధీ తపన ఆయన ఆశయాలు ఆలోచనల నెరవేర్చే దిశగా రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేసే వరకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ప్రజల్ని చైతన్యం చేయవలసిన బాధ్యత మనపై ఉంది. రాహుల్ గాంధీ సేవలు దేశ అభివృద్ధికి చాలా అవసరం అని అటువంటి మహనీయునికి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# రైతుబరోసా అయిదు ఎకరాల వరకు పూర్తయిందన్న మంత్రి ప్రకటన అవాస్తవం

**- అసలు భరోసా డబ్బులు ఎవరి జేబుల్లో వెళుతున్నాయి..?**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-జూన్ 19 :-4 ఎకరాలు ఉన్న నాకే జమ కానీ నిధులు 5 ఎకరాలు పూర్తయ్యాయి అంటే ఎలా నమ్మాలి..?? బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మజర్2023 లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి నుంచి మోసాలే చేస్తుందని బీఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా నాయకులు మజర్ అన్నారు. గత 3 దఫాలుగా రైతుబరోసా నిధులు రైతులకు ఇవ్వకుండా ప్రభుత్వం మోసం చేసిందని మంత్రులు అబద్ధపు ప్రకటనలు చేస్తూ అమాయకమైన రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఈ వర్షాకాల రైతుబరోసాను ప్రభుత్వం ప్రారంభించిందని ప్రారంభించిన ప్రతీ రోజు నుంచి ఎకరం రైతులకు సైతం సరిగా డబ్బులు జమ అవకపోయిన ఈరోజటితో మొత్తం 5 ఎకరాల వరకు ఉన్న రైతులకు పూర్తిగా రైతుబరోసా నిధులు జమ చేశామని మంత్రి ప్రకటన చేయడం సమంజసం కాదని మండిపడ్డారు. అన్నం పెట్టే రైతులను మోసం చేస్తున్న మొదటి ప్రభుత్వంగా కాంగ్రెస్ పేరు సంపాదించిందని విమర్శించారు. 5 ఎకరాలకు పూర్తిగా రైతుబరోసా నిధులు జమ కాలేదనడానికి తానే ప్రత్యేక్ష సాక్షి అని బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మజర్ అన్నారు. తనకు 4 ఎకరాల 33 గుంటల వారసత్వ భూమి ఉందని వ్యవసాయ శాఖ అధికారి



వద్ద అన్ని విధాలుగా అర్హులుగా గుర్తించబడ్డ పట్టదారుడినని పేర్కొన్నారు. అధికారులు అందజేసిన రైతుబరోసా ఎలిజిబుల్ సమాచారాన్ని సైతం సాక్షం కింద అందజేస్తున్నాను. మంత్రులు ఇకనైనా అబద్ధాలు మానాలని ఇచ్చేంతనే ఇవ్వాలి కానీ అబద్ధాలు చెప్పి అమాయకమైన రైతులను ఇలా అబద్ధాల హామీలతో నమ్మక ద్రోహం చేయొద్దని అన్నారు. స్థానిక ఎన్నికల కోసం ప్రభుత్వం చేస్తున్న ఒక డ్రామా గా దీన్ని ప్రజలు గమనిస్తున్నారని ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు.

# రాజన్న ఆలయనికి ఈఓ గా ఐఏఎస్ అధికారికి నియమించాలి

**- ఇంచార్జి ఈఓ ల వల్ల భక్తలకు ఇబ్బంది.**
**- బి ఆర్ ఎస్వీ పోతు అనిల్ కుమార్.**



వేములవాడ, జూన్,19, తెలంగాణ పత్రిక.పత్రిక విలేకరులతో బి ఆర్ ఎస్వి నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ మాట్లాడుతు దక్షిణ కాశిగా పేరుగాంచిన వేములవాడ రాజన్న ఆలయానికి పూర్తిస్థాయి ఈఓ ఇప్పటి వరకు లేకపోవడం ప్రభుత్వ అసమర్ధతగా భావిస్తున్నాంని ఏటా 138కోట్ల ఆదాయం వస్తున్న రాజన్న ఆలయనికి ఐఏఎస్ అధికారిని ఈఓగా నియమించాలిని ఇంచార్జ్ ఈఓల వల్ల ఆలయంలో పనిచేసే అధికారుల చేతివాటం ఎక్కువైందిని ఇప్పటికే లడ్డు తయారీ విభాగంలో జరిగిన అవినీతితో అధికారుల పనితిరు భక్తులకు అర్థమైందిని ఏటా కోడె మొక్కుల ద్వారా 28కోట్ల ఆదాయం వస్తున్న మన రాజన్న కోడెలు మృతి భక్తులకు సరైన దర్శన సదుపాయం లేకపోవడం పిఆర్ఓ కార్యాలయ అధికారులు విఐపి ల కోసం పని చేయడం ఇలాంటి వాటి వల్ల హిందువుల మనోభావాలు దెబ్బతింటున్నాయిని రాజన్న ఆలయంలో ఇంతలా అవినీతి జరుగుతుంటే ఎందుకు ప్రభుత్వం సరైన ఈఓను నియమించలేకపోతుందిని వెంటనే ఆలయానికి ఐఏఎస్ అధికారిని నియమించి ఆలయ ప్రతిష్టతను కాపాడాలని కోరారు.

# 50 వేల రూపాయలు జరిమానాను విధించిన....ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జుల్ఫీకర్ అహ్మద్

**- గుడుంబా కాచిన తరలించిన కఠిన చర్యలు,పిడి యాక్ట్ కేస్**



తెలంగాణ పత్రిక–బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ– జూన్ 19 :–బోథ్ నియోజకవర్గం లోనిబజర్హత్నూర్ మండలం టెంబి గ్రామానికి చెందిన సిడం భీం రావ్ అనే వ్యక్తి గుడుంబా కేసు లో పలుమార్లు పట్టుబడితే బజారత్నూర్ ఏంఆర్ఓ దగ్గర బైండోవర్ చేయించడం జరిగింది. మళ్ళీ గుడుంబా అమ్ముతూ పట్టుపడ్డాడు బైండోవర్ ఉల్లంగించినందున 50 వేల రూపాయలు జరిమానా విధించడం జరిగింది అని అన్నారు.. గురువారం రోజునా సిడం భీం రావ్ 50 వేల రూపాయలు చాలన్ కట్టించినట్టు ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జుల్ఫీకర్ అహ్మద్ ప్రకటన లో తెలిపారు.. అలాగే ఎవరైనా గుడుంబా అమ్మిన , కలిగి ఉన్న, రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు, అలాగే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జూల్ఫీకర్ అహ్మద్ తెలిపారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



హుజురాబాద్ జూన్ 19 (తెలంగాణ పత్రిక) ఇల్లందకుంట మండల కేంద్రంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలోశ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేకమైన పూజలు అర్చనలు అభిషేకం చేయించడం జరిగింది తర్వాత మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి రాయ్ బరేలి ఎంపి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ. బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పోరాటం చేస్తూ వారి హక్కులను మరియు వారి స్వేచ్ఛ కోసం దేశంలోని సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి భారత్ జోడో న్యాయ యాత్ర లో భాగంగా దేశం మొత్తం కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను స్వయంగా తానే విని వాటి పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నాడు కాంగ్రెస్ పార్టీ కీర్తిని ముందుకు తీసుకువెళ్లి పార్టీకి మరియు దేశానికి ఎనలేని సేవలు చేస్తున్నాడు రానున్న కాలంలో రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా మనం చూడబోతున్నామని తెలియజేస్తూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మరియు కచ్చితంగా వారు ప్రధాని అయ్యి భారతదేశానికి మరెన్నో సేవలు చేయాలని పెద్ది కుమార్ తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగ్లీ రామారావు, కనుమల సంపత్, గూడెపు సారంగపాణి, కనుమల్ల రామకృష్ణ ,వంగ రామకృష్ణ, దేవస్థానం ధర్మకర్తలు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో వీడ్గోలు సంబురాలు




కోదాడ :జూన్ 19 ( తెలంగాణ పత్రిక ప్రతినిది)కోదాడలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో వీడ్గోలు సంబురాలు అంబరాన్ని అంటినాయి.కళాశాలలోని ఇంజనీరింగ్ ఎలక్ట్రానిక్స్ విభాగం మరియు కంప్యూటర్ ఇంజనీరింగ్ తృతీయ సంవత్సరం విద్యార్థినులు, ఇంజనీరింగ్ పూర్తి చేసుకుంటున్న చివరి సంవత్సరం విద్యార్థి నులకు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థినులు ఉన్నత విద్యలు పూర్తి చేసి తాము కోరుకున్న ఉద్యోగాలు సాధించి కళాశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చి, జీవితం లో స్థిరపడాలని అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ మాట్లాడుతూ విద్యార్థినులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకొని దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని అన్నారు. డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు మాట్లాడుతూ విద్యార్థినులు లక్ష్యసాధన కోసం నిరంతరం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో వివిధ విభాగాధిపతులు రమేష్, నరేష్ రెడ్డి, జనార్దన్, శివాజీ, స్రవంతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఇరాన్ పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని సిపిఎం నిరసన



సంగారెడ్డి జూన్ 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..సంగారెడ్డిలో సిపిఎం, సిపిఐఆధ్వర్యంలో పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా ర్యాలీ నిర్వహించారు. గాజా, ఇరాన్ పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని, అమెరికా సామ్రాజ్యవాద యుద్ధం మాదాన్ని ఖండించాలని ఇజ్రాయిల్ కు వ్యతిరేకంగా నిరాశన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ యుద్ధాన్ని ఆపి శాంతిని నెలకొల్పాలు అన్నారు. గాజాపై ఇజ్రాయిల్ ఏకపక్ష దాడులతో వేలాదిమంది ప్రజలు వృత్తి వాత పడుతున్నారని ఇలాంటి దాడులు జరగకుండా చూడాలని నిరసన కార్యక్రమం వ్యక్తం చేశారు. సంగారెడ్డి పట్టణంలో సిపిఎం సిపిఐ ఆధ్వర్యంలో గురువారం నిరసన ర్యాలీ నిర్వహించారు సుందరయ్య భవన్ నుంచి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ కొనసాగింది. జిల్లా కార్యదర్శి జయరాజ్ నిరాశనకు వ్యతిరేకంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కెవిపిఎస్ వర్గ సభ్యులు మాణిక్యం. సిపిఐ సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

# మధుమేహ కేసులపై తెలంగాణ డైగ్నోష్టిక్స్ పరీక్షల ఫలితాల నమోదు సూచన





**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమీక్షా సమావేశం**

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 19: వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జిల్లా వైద్యాధికారులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లతో మిషన్ మధుమేహ కార్యక్రమంలో నమోదైన ఫాలో–అప్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అల్లే శ్రీనివాసులు తెలంగాణ డైగ్నోష్టిక్స్ ద్వారా నిర్వహించి హెచ్బిఎ1సి, ఇతర ల్యాబ్ పరీక్షల ఫలితాల సక్రమంగా నమోదు గురించి సమీక్షించారు. డాక్టర్ శ్రీనివాసులు హాజరైన అధికారులకు సూచించిన అంశాలు: జిల్లాలో నమోదైన ప్రతి ఒక్క డయాబెటిస్ పేషెంట్‌కు హెచ్బిఎ1సి అవసరమైన ఇతర పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలి. ప్రతి పరీక్షకు పరీక్ష నిర్వహించిన తేదీ బార్ కోడ్ వివరాలు సంబంధిత లిస్ట్‌లో అచ్చుగా నమోదు చేయాలి. ఈ ప్రక్రియను జూలై 31, 2025 లోగా పూర్తిచేయాలి అన్నారు. అందరూ ఒకే స్వరంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పూర్తి సహకారం అందిస్తామని జిల్లాలోని ప్రతి డయాబెటిక్ పేషెంట్‌కు అవసరమైన పరీక్షలు నిర్వహిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డా.రామచంద్రరావు, డా.ఝాన్సీ, ఎన్సీడీ టీం, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



ఆమనగల్లు జూన్ 19 తెలంగాణ పత్రిక కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు రాజీవ్ గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టి పి సి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడం జరిగింది. కేక్ కట్ చేసి ఆనందోత్సవాల మధ్యన బర్త్డే వేడుకలు నిర్వహించారు. అధినేత చేసిన కార్యక్రమాలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షులు మానయ్య, మాజీ మండల అధ్యక్షుడు రాములు, మాజీ ఎంపీపీ అనిత విజయ్, జిల్లా నాయకులు కృష్ణ నాయక్, ఖాదర్, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ గౌడ్, యూత్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, డైరెక్టర్ శ్రీశైలం, దశరథం, కలీం, ప్రసాద్, ఎన్ ఎస్ యు ఐ ఫరీద్, కందే సాయి, హరిలాల్, సురేష్, ధోని, శ్రీను, సురేష్ నాయక్, పరమేష్, కొండల్ రెడ్డి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ..

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**



కొత్తగూడెం ఆర్ సి జూన్ 19 (తెలంగాణ పత్రిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కొత్వాల ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు. దేశ భావిభారత ప్రధాని,రాహుల్ గాంధీ,అని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు,అన్నారు. ప్రజా నేత దేశ, ప్రతిపక్ష నేత ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ, జన్మదిన వేడుకలను పాల్వంచలో,కొత్వాల, ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. గురువారం పాల్వంచ పట్టణం పరిధి అయ్యప్ప నగర్ లోని,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, క్యాంపు కార్యాలయంలో,రాహుల్, బర్త్డే కేకును,కొత్వాల, కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిందాబాద్,సోనియా రాహుల్,ప్రియాంక, ల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన,ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ, ల వారసునిగా దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేలా కృషి చేస్తున్న,రాహుల్, కు దేశంలోని అన్ని వర్గాల,మతాల ప్రజలు మద్దతు తెలుపుతున్నారన్నారు.,రాహుల్ గాంధీని,దేశ ప్రధానిగా చేసే వరకు కాంగ్రెస్ కార్యకర్తలు విశ్రమించరాదని,కొత్వాల, అన్నారు.ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఐ ఎన్ టి యు సి. జిల్లా అధ్యక్షులు ఎస్ఏ జలీల్, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, మాజీ చైర్మన్ మహిపతి రామలింగం, ఆర్టీఏ మెంబర్ బాదర్ల జోషి, లేబర్ సెల్ చైర్మన్ సాధం రామకృష్ణ, ఎల్డీఎం కోఆర్డినేటర్ బద్దికిషోర్, కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, చింతా నాగరాజు, సందు ప్రభాకర్, కాపర్తి వెంకటాచారి, ఎర్రంశెట్టి మధుసూదన్ రావు, వాసు మల్ల సుందర్రావు, శనగ రామచందర్, మస్నా శ్రీనివాస్, షేక్ బాషా, డిష్ నాగేశ్వరరావు, షేక్ చాంద్ పాషా, ధారా చిరంజీవి, మాలోత్ కోటి నాయక్, పాకలపాటి రోశయ్య చౌదరి, బాలాజీ నాయక్, బండి నాగరాజు, అరిగే గోపి, సాంబయ్య, హమాలీ సంఘం నాయకులు మీసా లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఎస్టి ట్రైబల్ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్ ని మర్యాదగాపూర్వకంగా కలిసిన...

**- లావుడియ ప్రసాద్ నాయక్.**
**మరియు వారి మిత్రబృందం.**



కొత్తగూడెం ఆర్ సి జూన్ 19 (తెలంగాణ పత్రిక )కొత్తగూడెం:– ఢిల్లీలోని వారి కార్యాలయం లో సేవాలాల్ బంజారా సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ గిరిజన సమస్యల పై వినతి పత్రం అందజేశారు లావుడియా ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన సమస్యలు గురించి వివరించడం జరిగింది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏజెన్సీరియా 1/70 యాక్ట్ పీసా చట్టం నీ అధికారులు పకడ్బందీగా అమలు పరచడం లేదని గిరిజన ప్రాంతాల్లో గిరిజన నేతరలు భూ కబ్జాలు చేసుకొని అక్రమంగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారని అదుపు చేయవలసిన జిల్లా సమందించిన అధికారులు వారికి వత్తాసు పలుకుతున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని సమందించిన అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవటం లేదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగుతున్నటువంటి అక్రమాలపై జాతీయ ఎస్టీ కమిషన్ దృష్టి సారించి గిరిజన ప్రజలకు న్యాయం చేకూర్చాలని వారిని కోరడం జరిగింది దీనిపై స్పందించిన ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ త్వరలో జిల్లా స్వయంగా నేనే వచ్చి సమస్యలు పరిష్కరిస్తామని అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గిరిజన నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు నునావత్ రాంబాబు నాయక్, టి డబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షుడు వాంకుడోత్ హత్తి రామ్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూక్య రవి రాథోడ్ నాయక్, మాజీ సర్పంచ్ భుక్యా పాప నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



దుబ్బాక ప్రతినిధి, జూన్19తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నాయకుల అద్వర్యంలో గురువారం క్యాంప్ కార్యాలయంలో లోక్ సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంగరి రవి, మంద శ్రీనివాస్, దత్తం స్వామి, ఐరేనిసాయితేజగౌడ్, ఆకుల భరత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ లేకుండా వాహనం నడిపితే ఇకపై కేసులులే సిహెచ్ ఎస్సై సతీష్

### - ద్విచక్ర వాహనాలు సరైన డాక్యుమెంట్స్ నెంబర్ ప్లేట్స్ సరిగా లేని 11 వాహనాలను సీజ్




గొల్లపల్లి జూన్ 19తెలంగాణ పత్రిక జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గొల్లపల్లి మండల కేంద్రంలో గురువారం ఉదయం ఎస్ఐ సతీష్ ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్స్ లేని ద్విచక్ర వాహనాలను, గుర్తించి, వాటిని సీజ్ చేశారు రిజిస్ట్రేషన్ పత్రాలను పరిశీలించి వాటిని నెంబర్ ప్లేట్లను బిగించిన అనంతరం వాహనాలను వదిలిపెట్టారు ఈ సందర్భంగా గొల్లపల్లి ఎస్ఐ మాట్లాడుతూ అసాంఘిక శక్తులను ,అనుమానిత వ్యక్తులను కట్టడి చేసేందుకు , నేరాల అదుపు చేయడానికి తనిఖీలు ఎప్పటికప్పుడు నిర్వహిస్తామని ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఇలాంటి ముందస్తు తనిఖీలు నిర్వహిస్తూ ప్రజల్లో భద్రత భావాన్ని కల్పించడమే పోలీసుల లక్షమని తెలిపారు. మండలంలో ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసు పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని లేదా డయల్ 100 కాల్ కు ఫోన్ చేయాలని వెంటనే చర్యలు చేపడతాం అన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుముఖం ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపినారు ఎస్సై సిహెచ్ సతీష్ తెలిపారు

# చెన్నమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం...

### - మాజీ జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్..
### - మాజీ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి...



ఆమనగల్లు జూన్ 19 తెలంగాణ పత్రికరంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చుక్కపూర్ గ్రామ పంచాయతి ఏడవేల్లి గ్రామనికి చెందిన గుదేటి చెనమ్మ గత వారం రోజుల కిందట పరమపదించిన విషయం చుక్కపూర్ టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మలేష్ ద్వారా తెలుసు కొన్ని వారి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ , ఆమనగల్ మార్కెట్ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి లు ఆర్థిక సహాయం అందించారు. ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా 3000 వేల రూపాయలు , నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ద్వారా 3000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడవేలి రైతు గ్రామ కమిటీ అధ్యక్షుడు గుందేటి కృష్ణయ్య, టిఆర్ఎస్ నాయకులు రవి, విష్ణు, బాల మలయ్య, వెంకట్, చంద్రయ్య, శ్రీశైలం, మలేష్, రాజు, సుమన్, కృష్ణ, అశోక్, రమేష్, శ్రీకాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఐ చట్టం 2005 బోర్డు ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఏర్పాటు చేయాలి...

### - సామాన్యునికి వజ్రాయుధం లాంటిది సమాచార హక్కు చట్టం
### - ఆర్టిఐ పెబ్బేరు మండలం అధ్యక్షులు ఎద్దుల శివరాజు





తెలంగాణ పత్రిక జూన్ 19: సమాచార హక్కు చట్టం -2005 బోర్డు మండలంలో ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఏర్పాటు చేయాలని ఆర్టిఐ చట్టం ఆక్టివిటీస్ ఫోరమ్ పెబ్బేరు మండలం అధ్యక్షులు ఎద్దుల శివరాజ్ పెబ్బేరు మండలంలో ఎంపీడీఓ ఇంజనీర్, ఇరిగేషన్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం-2005 పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని పెంపొందించడానికి రూపొందించబడింది. ఈ చట్టం ద్వారా, పౌరులు ప్రభుత్వ కార్యకలాపాల గురించి తెలుసుకోవచ్చు, అవినీతిని అరికట్టవచ్చు అని కోరారు. ఈ చట్టం ప్రజల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంచడమే సమాచార హక్కు చట్టం 2005 సూచిస్తుందని అన్నారు. కావున ఆర్టిఐ చట్టం ప్రకారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో బోర్డులు ఏర్పాటు చేసి దానిపై సమాచార అధికారి, సహాయ సమాచార అధికారి, అప్పిలేట్ అధికారి పేర్లు, ఫోన్ నెంబర్లు రాయించి ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలని తెలిపారు. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సామాన్యులు చట్టానికి లోబడి ఏ సమాచారాన్ని అయినా పొందే అవకాశం కల్పించిందని సూచించారు. సామాన్యునికి వజ్రాయుధం లాంటి చట్టమైన సమాచార హక్కు చట్టమని అన్నారు. కావున బోర్డు లేని కార్యాలయంలో ఇప్పటికైనా జిల్లాలోని ఆయా శాఖల అధికారులు సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేసి సామాన్యులను చైతన్యవంతులు చేయాలని కోరారు.

# లబ్ధిదారులకు ఆర్డర్ కాపీ అందజేసిన మాజీ జెడ్పిటిసి తిరుమల గౌడ్



కామారెడ్డి ,జూన్ 19,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పంచాయతీ కార్యదర్శి ఆర్డర్ కాపీ లను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్, మండల అధ్యక్షుడు అనంతరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇంటి నిర్మాణం కోసం మొదటి విడతలో అధికారులు అందజేసిన లిస్టులో వచ్చిన పేర్ల ప్రకారం ఇంటి నిర్మాణానికి ముగ్గుపోసి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సూచన మేరకు పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ మంజూరు చేస్తామని షబ్బీర్ అలీ గారు తెలియజేయడం జరిగిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు గోపాల్ రెడ్డి, శమీ, నయీమ్, రాములు, బాలరాజు, నర్సింలు, పంచాయతీ కార్యదర్శి యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# పేదల బియ్యం పక్కదారి....



తెలంగాణ పత్రిక: జూన్ 19 ఖమ్మం స్టాపర్/ వైరా ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా 145 క్వింటా ల తో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద వైరా ఎస్సై రామారావు అదుపులోకి తీసుకున్నారు వివరాల్లోకి వెళితే అక్రమ రేషన్ బియ్యం నీ కల్లూరు నుంచి గజ్వేల్ కు వెళు తున్న లారీ ఏపీ 29 టి ఏ7032 లారీని డ్రైవర్ని అదుపులోకి తీసుకున్నారు వైరా ఎస్సై కు పి రామారావు ,విశ్వసనీయ సమాచారం మేరకు ఉదయం 9:30 పోలీస్ స్టేషన్ నందు అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న లారీ పట్టుబడింది. ఈ లారీ లో 145 క్వింటాళ్ల బియ్యాన్ని వైరా ఎస్సై సిబ్బంది , పట్టుకున్నారు. అక్రమంగా బియ్యం రవాణా చేస్తున్న లారీని పోలీసులు సీజ్ చేశారు. లారీ డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి...

### - ఓఫర్ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో.....



కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 19. కోటగిరి మండల కేంద్రంలో ఓఫర్ లైఫ్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో 30 మంది పేద మహిళలకు 38 రోజుల పాటు ఉచిత టైలరింగ్ (కుట్టు మిషన్ )శిక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 20 వ తేది నుండి 25 వరకు ఆసక్తి గల మహిళలు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఉచిత కుట్టు మిషన్ శిక్షణను పేద మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కొత్తపల్లి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు 8099 58 7454 నంబర్ కు సంప్రదించాలని ఆయన తెలిపారు.

# కూసుమంచి మండల కేంద్రం, రాజీవ్ చౌక్ లో రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు!





(తెలంగాణ పత్రిక )జూన్19కూసుమంచి రాహుల్ గాంధీ మంచి విజన్ ఉన్న నాయకుడు. నిన్నటి త్యాగాలకు వారసుడు, రేపటి తరానికి మార్గదర్శకులు. దేశ ప్రజల తరపున ప్రశ్నించే ఏకైక గొంతుక.పొంగులేటి శ్రీనివాసరెడ్డి!చిన్నారితో కలిసి కేక్ కట్ చేసిన పాలేరు నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, మరియు సమాచార శాఖ మంత్రి వర్యులు గౌ"శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు. రాహుల్ గాంధీ గారి 55వ పుట్టినరోజు సందర్భంగా, కూసుమంచి మండల కేంద్రం, ప్రధాన కూడలి, రాజీవ్ చౌక్ లో, కూసుమంచి మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేయోభిలాషులు, పార్టీ అభిమానులు, యువజన విభాగం, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.మంత్రి గారు మాట్లాడుతు...రాహుల్ గాంధీ గారు మంచి విజన్ ఉన్న నాయకుడు. యువతకు ఆదర్శం, నిరంతరం దేశ ప్రజాసామ్యాల పై పోరాడుతూనే ఉంటారూ, కాంగ్రెస్ పార్టీకి ఆశకిరణం, ధృవతార అని, ఈ దేశంలో అన్ని సామాజిక వర్గాలకు, సామాజిక న్యాయం జరగాలని పోరాడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ గారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, కూసుమంచి మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉద్యోగ జాబ్ మేళా.




కోరుట్ల( తెలంగాణ పత్రిక)జూన్ 19. కోరుట్ల నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించడం లక్ష్యంగా ఈనెల 28వ తేదీన కోరుట్ల కట్కమ్ సంగయ్య ఫంక్షన్ హాల్లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ తెలిపారు.దయం 10:00 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ జాబ్ మేళను యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ జాబ్ మేళాలో 50కి పైగా కంపెనీలు పాల్గొంటాయని, పదవ తరగతి నుండి డిగ్రీ, పీజీ వరకు చదివిన విద్యార్థులందరూ అర్హులేనని అన్నారు.ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలనుకుంటున్న యువత క్యూ ఆర్ కోడ్ ద్వారా ఎన్రోల్ కావాలని, మరిన్ని వివరాలకు ఈ నెంబర్లు ఫోన్ చేయండి అని కోరారు.7893636313, 9948335533.

# కార్పొరేటర్ ఎన్నికల్లో బిజెపి దే హవా రవికుమార్ యాదవ్



శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జూన్ 19,మసీద్ బండ లోని బీజేపీ కార్యాలయంలో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో,బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ , కాంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీ మారబోయిన రవి కుమార్ యాదవ్ ని, మర్యాదపూర్వకంగా హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ నాయకులతో కలిసి కలవడం జరిగింది.ఈ సమావేశంలో హఫీజ్ పేట్ డివిజన్ లో నిర్వహించవలసిన బీజేపీ కార్యక్రమాలు , డివిజన్ లోని ప్రజా సమస్యలపై చర్చించడం జరిగింది, రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని , రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని కార్పొరేటర్ గా గెలిపించుకోవాలని రవి కుమార్ యాదవ్ డివిజన్ నాయకులకు తెలపడం జరిగింది,ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ , డివిజన్ సీనియర్ నాయకులు , మాజీ కౌన్సిలర్ వెంకటరమణయ్య , సత్యనారాయణ రాజు ,టర్బో శ్రీనివాస్ , పాలెం శ్రీనివాస్ , పవన్ , త్రిపాటి ప్రసాద్ పాత్ర , శివాజీ , రాజు ముదిరాజ్ , నవీన్ , సురేష్ , రామచంద్ర యాదవ్ , ప్రభాకర్ రెడ్డి మరియు ఇతరులు పాల్గొన్నారు.

# కంచనపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన..

### - గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి మరియు కమిటీ సభ్యులు సమక్షంలో



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూన్ 19. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండమండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి లబ్ధిదారులతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకోవడం పేద ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు, ఇళ్ళు మంజూరు అయిన ప్రతి ఒక్కరు వెంటనే నిర్మాణాలు చేపట్టాలని విడతల వారిగా ప్రభుత్వ నిబంధనల మేరకు ఐదు లక్షల రూపాయలు అందజేస్తుందని అన్నారు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో కంచనపల్లి గ్రామంలో మొదటి విడతగా 15 ఇళ్ల మంజూరు అయ్యాయని చెప్పారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ 200 యూనిట్ల లోపు ఇండ్లకు ఉచిత కరెంటు గ్యాస్ సబ్సిడీ పేదలకు సన్న బియ్యం పంపిణీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం అనేక పథకాలు అమలు జరుగుతున్నాయని చెప్పారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ జక్క రాజేందర్ రెడ్డి గ్రామ నాయకులు మన్నెం నారాయణరెడ్డి నిమ్మారెడ్డి లక్ష్మీకాంతరెడ్డి జక్క రఘుపతి రెడ్డి రేసు కృష్ణారెడ్డి జక్క నరసింహారెడ్డి కొలిచెలిమి కావ్య హౌసింగ్ ఏఈ కిషన్ రెడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శి సరిత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మంచోజు వాణి కొలిచెలిమి నాగ పెద్దిటి శోభ చిట్యాల కృపారాణి గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నూతన బిజెపి కుకునూరుపల్లి మండల కమిటీ నియామకం

గజ్వేల్ ప్రతినిధి, జూన్ 19,(తెలంగాణ పత్రిక):జెపి రాష్ట్ర శాఖ, మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు కుకునూరు పల్లి మండల కమిటీనీ నియమించినట్లు కుకునూరు పల్లి మండల బీజేపీ అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి తెలియజేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో అనుముల సంపత్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేయాలని, నియమ నిబంధనలు పాటించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లో మండలంలోని మెజార్టీ స్థానాల్లో గెలిచే విధంగా ప్రతి కార్యకర్త, ప్రతి పదాధికారి క్రమశిక్షణతో పనిచేయాలన్నారు. కుకునూరుపల్లి మండల బిజెపి ఉపాధ్యక్షులుగా దాసరి స్వామి, మందరాజు, గట్టు అనిల్, సున్నం అశోక్, ప్రధాన కార్యదర్శులుగా బోనాల రాజు ,రెడ్డమైన నాగరాజు, సెక్రటరీలుగా గుర్రాల స్వామి, దొంతి సత్తయ్య, బట్టు ప్రేమ్ చందర్ రెడ్డి, రాగం రమేష్ యాదవ్, ట్రెజరీగా మలిపెద్ది రమేష్, 30 మంది కమిటీ సభ్యుల కమిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ నియామకం కమిటీ తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపారు.

# ముగిసిన ఈసెట్ కౌన్సెలింగ్...



నంగునూరు, జూన్ 19 (తెలంగాణ పత్రిక): మూడు రోజులు పాటు జరిగిన ఈసెట్ - 2025 కౌన్సెలింగ్ గురువారంతో ముగిసిందని రాజగోపాలపేట పాలిటెక్నిక్ ప్రధానాచార్యుడు అలుగోజు గోవర్ధన్ తెలిపారు. పాలిటెక్నిక్ డిప్లొమా, బీ ఎస్సీ మ్యాథ్స్ చదివిన విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యను అభ్యసించడానికి నిర్వహించిన ఈసెట్ - 2025లో ఉత్తీర్ణులు అయిన విద్యార్థులకు నేరుగా ఇంజనీరింగ్ రెండో సంవత్సరంలో ప్రవేశాల కోసం కౌన్సెలింగ్ జరిగిందన్నారు. రాజగోపాలపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ లో కౌన్సిలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. స్లాట్ విధానం లో నిర్వహించిన ఈ కౌన్సెలింగ్ లో ప్రతిరోజూ 16 స్లాట్స్ చొప్పున 450 విద్యార్థులకు చెందిన వివిధ రకాల ధ్రువ పత్రాల పరిశీలన చేశారని చెప్పారు. ఈ సందర్భంగా వెబ్ ఆప్షన్స్ కు సంబంధించిన సూచనలు ఇచ్చారని వివరించారు. బి.అభినవ్ ఆధ్వర్యంలో ఈ కౌన్సెలింగ్ ప్రక్రియను నిర్వహించిన షెహబాజ్, పాతూరి శ్రీనివాస రెడ్డి, శ్రీనివాస్, రాజమౌళి, మధుబాబు, కవిత, జ్యోతి, సాంకేతిక సహాయం అందించిన రామకృష్ణ తదితరులను అభినందించారు.

# మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



గజ్వేల్ టౌన్, జూన్ 19,(తెలంగాణ పత్రిక): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో గురువారం రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా దగ్గర అన్నదాన కార్యక్రమం, ప్రభుత్వ హాస్పిటల్లో ఉన్న రోగులకు పండ్లు, బ్రెడ్ అందించారు . ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్ధార్ ఖాన్, ఏఎంసి డైరెక్టర్లు, టౌన్ ప్రెసిడెంట్ మోనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, సీనియర్ లీడర్స్ గుంటుకు శ్రీనివాస్, గుంటుకు మహేష్, జంగం రమేష్, గాడిపల్లి శ్రీనివాస్, మహమ్మద్ సమీర్, వూడెం శ్రీనివాస్, నంగునూరి సత్యనారాయణ, జగ్గయ్యగారి శేఖర్, లక్ష్మారెడ్డి, శ్రావణ్, లక్ష్మణ్, అరుణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి మంత్రి పర్యటన విజయవంతం చేయాలి

**- మండల అధ్యక్షుడు అక్కం స్వామి.**

దుబ్బాక ప్రతినిధి, జూన్19(తెలంగాణ పత్రిక):దుబ్బాకలో కోమటి రెడ్డి రజనీకాంత్ రెడ్డి ఫంక్షన్ హల్ లో నేడు జరిగే దుబ్బాక నియోజకవర్గ స్థాయి ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీకి ముఖ్యఅతిథిగా ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరవున్నట్లు తోగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి గురువారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి భారీగా మండల మాజి, ప్రజా ప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యుఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని కోరారు.

# నిన్నటి త్యాగాలకు వారసుడు, రేపటి తరానికి మార్గదర్శకులు రాహుల్ గాంధీ

**- ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు**
**మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్**






మేడ్చల్ జూన్ 19 (తెలంగాణ పత్రిక):- భారతదేశాన్ని ప్రగతిశీల భవిష్యత్తు వైపు నడిపించగలిగే నాయకులు, భారత రాజ్యాంగ పరిరక్షకుడు, ఏఐసీసీ మాజీ అధ్యక్షులు,లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా మేడ్చల్ పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి ఆధ్వర్యంలో కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. తదనంతరం మేడ్చల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్లకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ త్రిసభ్య కమిటీ సభ్యులు రెడ్డంగారి నవీన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివ శంకర్ ముదిరాజ్,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ . ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ప్రజా నాయకుడు, దేశంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన ప్రజానాయకుడు, ఇందిరమ్మ ఆశయసారథి, రాజీవ్ గాంధీ కలల వారధి, యువతరానికి మార్గదర్శి, దేశాన్ని ప్రగతిశీల భవిష్యత్తు వైపు నడిపించగలిగే నాయకుడు రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.భారత్ జోడో యాత్ర ద్వారా దేశంలో ఉన్న పేద బడుగు బలహీన వర్గాల సమస్యలను తెలుసుకుని,కులం - మతం అంటూ దేశాన్ని విభజించి పాలిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని ఎండగడుతు,దేశ ఐక్యత కోసం తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సుమారు నాలుగువేల కిలోమీటర్ల పాదయాత్ర చేసిన ఘనత రాహుల్ గాంధీ దని మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపెరిండెంట్ గురు భార్గవ్, తెలంగాణ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ త్రిసభ్య కమిటీ సభ్యులు రెడ్డంగారి నవీన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివ శంకర్ ముదిరాజ్, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ, మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారామణ, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి, మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షులు దండు శ్రీకాంత్ (చింటు), మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి, మేడ్చల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ్మా రెడ్డి, చీర్ల రమేష్ కురుమ, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కనకాల నాగభూషణం (బుషి), రామన్నగారి సంతోష్ గౌడ్, వరదా రెడ్డి, కనకాల శివ కుమార్ (బిపిటి రాజు), మేకల రాజశేఖర్ రెడ్డి, దుబ్బ రామస్వామి ముదిరాజ్, మురళీ గౌడ్, వేముల రంజిత్ రెడ్డి, మహమ్మద్ ఆరీఫ్, పత్తి శంకర్, మిర్యాల నాగేష్ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, మేడ్చల్ మున్సిపాలిటీ ఉమ్మడి మేడ్చల్ మండల ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలు

**- యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ**
**- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు- మిట్టపల్లి వెంకటేష్**





తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూన్ 19: రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకల సందర్భంగా యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో, గర్ల్స్ హై స్కూల్,బక్కెల్వాడ పాఠశాలలో విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ విచ్చేసి విద్యార్థులకు బుక్స్ అందజేశారు.అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పేసెంట్స్ కి బ్రెడ్ ,ఫ్రూట్స్ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన యువ నాయకులు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా మన దేశ భవిష్యతయిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా నోట్ బుక్స్ బహుమతిగా అందించడం జరిగిందని అన్నారు. అలాగే మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరి తరుపున వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యూత్

# బుక్ స్టాల్ యాజమాన్యాలతో ప్రైవేట్ పాఠశాలల కుమ్మక్కు..!

**- పుస్తకాల పేరుతో దోపిడీ చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు.**
**- పట్టించుకోని విద్యాధికారులు**
**- ఐలేని మల్లికార్జున్ రెడ్డి, బిఆర్ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధి.**



హుస్నాబాద్ ప్రతినిధి జూన్ 19 (తెలంగాణ పత్రిక)ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్య ను వ్యాపారంగా మారుస్తూ ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి హుస్నాబాద్ లోని బుక్ స్టాల్ యాజమాన్యాలతోపుస్తకాల పేరుతో ఇష్టరాజ్యాంగా విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి ఫీజులు వసూలు చేస్తున్నారని హుస్నాబాద్ బిఆర్ఎస్ అధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్ రెడ్డి అన్నారు. బుక్స్ స్టాల్స్ యజమానులు దగ్గర ప్రతి నోట్ బుక్ కు మరియు పాఠ్య పుస్తకాలకు కమిషన్ తీసుకొని అమ్మిస్తూన్నారని బట్టల షాప్ లల్లో స్కూల్ యూనిఫామ్ మీద కమిషన్ తీసుకొని అమ్ముతున్నారని కొన్ని ప్రవేట్ పాఠశాల లో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించ లేని పరిస్థితిలలో ఉన్నాయని తెలిపారు . బోధన సిబ్బందికీ కనీస అర్హత లేని వారిని పెట్టుకుని పాఠశాలలను నడుపుతున్నారని పాఠశాలకు నూతన విద్యార్థుల అడ్మిషన్స్ తీసుక రావాలని లేకుంటే మిమ్ములను తొలగిస్తాం అని బోధన సిబ్బందిని బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంత జరుగుతున్నా హుస్నాబాద్ పట్టణంలోని ప్రైవేట్ పాఠశాల పై విద్యాధికారులు ఏమాత్రం తనిఖీలు చేపట్టడం లేదని ఇప్పటికైనా ఈ పరిస్థితిపై విద్యాధికారులు స్పందించి వెంటనే ప్రైవేటుపాఠశాలలపై తనిఖీలు చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# నవతరం కోరుతున్న నాయకత్వం 140 కోట్ల ప్రజల నమ్మకం రాహుల్ గాంధీ

**- యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు..**



హుజురాబాద్ జూన్ 19 (తెలంగాణ పత్రిక)యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు జమ్మికుంట భవిత వికలాంగుల పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థిని, విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.యూత్ కాంగ్రెస్ పక్షాన రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారుఅనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూబీ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి చెందిన నాయకుడు, 150 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి నాలుగవ తరం నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ దేశానికి స్వాతంత్రం వచ్చిన 75 యేళ్లలో దాదాపు 50 ఏళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిందని అన్నారు. రాహుల్ గాంధీ 2004లో భారత రాజకీయాల్లోకి ప్రవేశించి ఎంపీగా గెలిచరని రెండు సార్లు ప్రధాన మంత్రి అయ్యో అవకాశం ఉన్న కూడా ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ ని ప్రధాన మంత్రి చేసిన ఘనత రాహుల్ గాంధీ కే దక్కుతుంది అని అన్నారు భారత్ జోడో యాత్ర కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి పేద అట్టడుగు మరియు వెనుకబడిన ప్రజల కోసం ప్రజాస్వామ్యాన్ని తిరిగి పొందడానికి జై భీమ్, జై బాపు, జై సంవిదాన్ అనే కార్యక్రమంతో ప్రజలకు రాజ్యాంగం యొక్క గొప్పతనం తెలవాల్సిన అవసరం ఉందని, దాని కోసం ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. రేపటి ఉజ్వల భవిష్యత్తు కోసం భారతదేశ ఆకాంక్షలను నెరవేర్చే నాయకుడు రాహుల్ గాంధీ అని రానున్న రోజుల్లో ఈ దేశ ప్రజల ఆశీర్వాదంతో వారిని ప్రధానమంత్రిగా చూడబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీ నిధులతో బోర్ వేయించిన బండి సంజయ్

**- బోర్ సక్సెస్ కావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.**



హుజురాబాద్ జూన్ 19 (తెలంగాణ పత్రిక)ఇల్లందకుంట మండలంలోని కనగర్తి గ్రామంలో వున్న పెద్దమ్మ గుడి వద్ద భక్తుల సౌకర్యార్థం బోర్ కావాలని కనగర్తి గ్రామానికి చెందిన బిజెపి జిల్లా యువ నాయకుడు మట్ట పవన్ రెడ్డి వారం రోజుల క్రితం కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లడంతో మంత్రి తన ఎంపీ నిధులతో బోర్ వేయిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు నిన్న కనగర్తి గ్రామానికి బోర్ బండి పంపించాడు. సీనియర్ నాయకుడు పవన్ రెడ్డి దగ్గర వుండి గ్రామంలోని పెద్దమ్మ గుడి వద్ద బోర్ వేయించాడు.బోర్ సక్సెస్ కావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. బోర్ వేయించిన బండి సంజయ్ కుమార్ కి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ రెడ్డి మాట్లాడుతూ అనునిత్యం ప్రజా సమస్యల కోసం పనిచేసే బండి సంజయ్ కుమార్ సహకారంతో గ్రామంలో మరింత అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు ఈ సందర్భంగా పవన్ రెడ్డి కేంద్రమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు మట్ట పవన్ రెడ్డి, బూత్ అధ్యక్షులు ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, బండి సాంబరాజు, బండి రాజు, మట్ట బాల్ రెడ్డి ,దేవునూరి రాజు, కాంతోడి శివ, బచ్చల రాజమహేందర్, ఇరబోయిన సతీష్, రవీందర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగోసారి సిట్ ముందుకు ప్రభాకర్ రావు

**మొదటిపేజీ తరువాయి..** సిట్ అధికారులు రికార్డు చేశారు. నాలుగో సారి విచారణలో భాగంగా వ్యక్తిగతంగా చేసిన ట్యాపింగ్ వ్యవహారంపై విచారణ జరుపనున్నట్లు తెలుస్తోంది. ఇందులో ప్రధానంగా 2023, నవంబర్ 15న ఏకంగా 600 మంది ఫోన్లు ట్యాప్ అయ్యాయి. వీరి ఫోన్ ట్యాప్‌కు సంబంధించి కచ్చితంగా నిబంధనలకు విరుద్ధంగా నడిచిందని గుర్తించిన సిట్.. దీనిపై ప్రభాకర్ రావును ప్రశ్నిస్తున్నారు. మావోయిస్టుల సానుభూతిపరుల పేరుతో రాజకీయ నేతలు ఫోన్లు ట్యాపింగ్ జరిగినట్లు సిట్ గుర్తించింది. టెలికాం సర్వీస్ నుంచి సిట్ బృందం కీలక సమాచారాన్ని సేకరించింది. పదవీ విరమణ పొందిన తరువాత ప్రభాకర్ రావు ఓఎస్డీగా ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఫోన్ లీగల్ ఇంటర్ ఇంటర్ సెప్షన్‌కు డిజిగ్నెటెడ్ అథారిటీగా నియమించడంపై సిట్ విచారణ చేస్తోంది. డిజిగ్నెటెడ్ అథారిటీ హోదాలో 7 రోజులు మాత్రమే అనుమానిత ఫోన్‌లు నిఘా పెట్టాల్సి ఉంటుంది. అయితే చట్ట విరుద్ధంగా గడువు ముగిసిన ఫోన్స్‌పై నిఘా, ట్యాపింగ్‌కు పాల్పడినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఏడు రోజులు తరువాత అనుమతి ఫోన్స్‌పై నిఘా పెట్టాలంటే రివ్యూ కమిటీ అనుమతి ఉండాల్సి ఉంది.

## మన సంస్కృతిని మన భాషలోనే అర్థం చేసుకోగలం

**మొదటిపేజీ తరువాయి..** సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలని పేర్కొన్న ఆయన.. అవి మనుగడలో లేకుంటే నిజమైన భారతీయులుగా ఉండలేమని వ్యాఖ్యానించారు. మాజీ ఐఏఎస్ అశుతోష్ అగ్నిహోత్రి రాసిన ఓ పుస్తకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా అమిత్ షా ఈ విధంగా మాట్లాడారు. ఈ దేశంలో ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి. అటువంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవు. మన దేశ భాషలే మన సంస్కృతికి మూలాలు. మన భాషలే లేకుంటే మనం నిజమైన భారతీయులుగా ఉండలేం. దేశ భాషా వారసత్వాన్ని పునరుద్ధరించే సమయం ఆసన్నమైంది. ఇందుకోసం ప్రయత్నం చేయాలని అమిత్ షా పిలుపునిచ్చారు. అయితే, ఇది ఎంత కష్టమో తనకు తెలుసని, అయినప్పటికీ ఇందులో భారత సమాజం విజయం సాధిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు. మన దేశంతోపాటు ప్రపంచాన్ని కూడా మన సొంత భాషలతోనే నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఐఏఎస్ అగ్నిహోత్రి మాట్లాడుతూ.. కేంద్ర సర్వీసు ఉద్యోగులకు ఇచ్చే శిక్షణలో మార్పు ఎంతో అవసరమని అన్నారు.

## ఎల్‌బి స్టేడియంలో నేడు యోగా

**మొదటిపేజీ తరువాయి..** 5:30 గంటలకు ప్రారంభమయ్యే 24 గంటల కౌంట్‌డౌన్ వేడుకలకు భారీ ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎల్బీ స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహణ, భద్రత, సదుపాయాలు, వేదిక ఏర్పాట్లపై అవసరమైన సూచనలు చేశారు. 21వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా యోగ దినోత్సవ వేడుకలు జరగబోతున్నాయని తెలిపారు. భారత ప్రభుత్వం తరపున, రాష్ట్ర ప్రభుత్వాల తరఫున దేశంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నాం.. విశాఖపట్నం వేదికగా యోగా కార్యక్రమాల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాల్గొంటారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. అయితే, 24 గంటల కౌన్ డౌన్ పేరుతో శు క్రవారం ఉదయం యోగ పండుగ నిర్వహిస్తున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మాజీ ఉప రాష్ట్ర పతి వెంకయ్య నాయుడు, కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కేంద్ర ప్రభుత్వ అధికారులు, ప్రముఖులు, సినీ హీరోలు, సినీ తారలు, యోగ గురువులు పాల్గొంటారని చెప్పుకొచ్చారు. మైదానంలోయోగా ఎగ్జిబిషన్ ఉంటుంది.. ఉదయం 5:30 నుంచి 7:30 గంటల వరకు యోగా కార్యక్రమం ఉంటుంది.. నగర ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యాక్రమంలో పాల్గొనాలని కోరారు. మన దైనందిన జీవితంలో యోగా చాలా ముఖ్యమైంది అని కిషన్ రెడ్డి వెల్లడించారు.

## మూడు రాష్ట్రాల్లో రెండు రోజుల పర్యటన

- **ప్రధాని మోడీ పర్యటన షెడ్యూల్ ఖరారు**
- **21న విశాఖలో అంతర్జాతీయ యోగాకు హాజరు**

న్యూఢిల్లీ, జూన్19 :భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల20, 21వ తేదీల్లో మూడు రాష్ట్రాల్లో్ర పర్యటించనున్నారు. బీహార్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రల్లో పర్యటించనున్నట్లు అధికారికంగా ప్రధాని కార్యాలయం ప్రకటించింది. బీహార్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని మోదీ ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయనున్నారు. ఒడిశాలో కొత్త ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి ప్రధానమంత్రి హాజరవుతున్నారు. 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో నిర్వహించే కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలుపంచుకోనున్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి విశాఖ కేంద్రంగా ప్రధాని మోదీ నేతృత్వం వహించనున్నారు. 21వ తేదీన ఉదయం 6.30గంటలకు యోగా అనంతరం మోదీ ప్రసంగించనున్నారు. విశాఖ బీచ్ రోడ్డులో నిర్వహించే యోగా కార్యక్రమానికి సామాన్య ప్రజలతో కలిసి మోదీ పాల్గొంటారని ప్రధాని కార్యాలయం ప్రకటించింది. ఈ కార్యక్రమానికి సుమారు 5 లక్షల మంది హాజరవుతారని ప్రధాని కార్యాలయం తెలిపింది.

## పార్టీ అగ్రనేతలతో అభిప్రాయ భేదాలు నిజమే

### పార్టీ వేదికపైనే వాటి గురించి మాట్లాడుతా

### విదేవీ పర్యటనపైనే ప్రధాని మోడీతో చర్చించాం

### లాడెన్ విషయం మరచి పాక్‌తో అంటకాగుతున్న అమెరికా

### మీడియాతో కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ సంభాషణ

**తిరువనంతపురం,జూన్19 :** కాంగ్రెస్ అగ్రనాయకత్వంలో కొందరితో తనకు భిన్నాభిప్రాయాలు ఉన్న మాట వాస్తవమేనని ఆ పార్టీ సీనియర్ నేత శశి థరూర్ అంగీకరించారు. అయితే, వాటిని పార్టీ అంతర్గత సమావేశంలోనే చర్చిస్తానని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై ఏర్పాటైన ఓ అఖిలపక్ష బృందానికి నాయకత్వం వహించిన థరూర్.. ప్రధాని మోదీని కలిసిన సందర్భంలో పర్యటన గురించి తప్ప వేరే విషయాలేవీ చర్చించలేదని స్పష్టం చేశారు. పార్టీతో తనకు కొన్ని అభిప్రాయ భేదాలు ఉన్నాయని అంగీకరించారు.

# కేబినేట్ నిర్ణయించకుండా పనులు చేపడతారా

**మొదటిపేజీ తరువాయి..** తప్పు కాదు, వాటి పేరుతో అక్రమాలు చేయడం తప్పు అన్నారు. కేబినెట్ ఆమోదం లేకుండా ఇంత పెద్ద ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతుందా అని ప్రశ్నించారు. ప్రతి నిర్ణయం కేబినెట్ రాటిఫికేషన్ జరుగుతుంది.. కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని డాక్యుమెంట్స్ మీకు పంపిస్తాను అని చెప్పుకొచ్చారు. మీ డిపార్ట్‌మెంటో ఏ నిర్ణయం తీసుకోవాలి అనుకున్నా.. కేబినెట్ లో పెట్టండి అని కేసీఆర్ చెప్పే వారు ఇది నిజం కాదంటే నేను దేనికైనా సిద్ధం అని పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మించడం, అవినీతి వేరువేరుగా చూడాలి.. ప్రాజెక్ట్ నిర్మించాలి కానీ వాటిని అడ్డం పెట్టుకొని సంపాదించడాన్ని మా పార్టీ వ్యతిరేకిస్తుందని బీజేపీ ఎంపీ ఈటల చెప్పారు. ఇక, తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాగిందని ఈటల రాజేందర్ తెలిపారు. నేను జైళ్లకు పోయిన, నా రక్తం చిందిది, పెట్రోల్ మంటల్లో యువత కాలిపోయింది, ఫలితంగా వచ్చిన తెలంగాణలో ప్రాజెక్ట్ కట్టాలా వద్దా? అని ప్రశ్నించారు. అనేక ప్రాజెక్టులు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే మొదలు పెట్టారు కానీ పూర్తిచేయలేదు.. జలయజ్ఞంలో భాగంగా ప్రాణహిత- చేవెళ్ల ఐదేళ్లలో పూర్తి చేసే ప్రాజెక్టేనా కదా?.. ఎందుకు పూర్తి చేయలేదన్నారు. కమిషన్ త్వరగా పూర్తి చేయాలి అవినీతి నిగ్గు తేల్చాలి.. బీజేపీ అయితే సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తుంది.. బీజేపీ ప్రాజెక్ట్స్ కట్టడానికి వ్యతిరేకం కాదు.. అధికారం అడ్డం పెట్టుకొని టెండర్లు లేకుండా పనులు పంచుకోవడం తప్పు అని ఎంపీ ఈటల పేర్కొన్నారు.

### నిధులు జమ కాకుంటే

## అధికారులను కలవండి

**మొదటిపేజీ తరువాయి..** తేదీ వరకు భూమి యాజమాన్య హక్కులు పొందిన రైతులు కూడా ఈ పథకానికి అర్హులుగా ప్రభుత్వం పరిగణిస్తుంది. క్రమంలో ప్రభుత్వం నిర్ణయించిన జూన్ 20వ తేదీ వరకు రైతు భరోసా పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకోవాలని భావించిన వారు సంబంధిత ఏఈవో దగ్గరకు వెళ్లి అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించాల్సి ఉంటుందనీ తెలిపారు.. జూన్ 20వ తేదీ వరకు అలా అప్లయ్ చేసుకున్న వారికి మాత్రమే రైతు భరోసా సాయం అందుతుందని అధికారులు తెలిపారు. తెలంగాణ రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రైతు భరోసా నిధులను విడుదల చేస్తోంది. తాజాగా మరో రూ. 1189.43 కోట్లను విడుదల చేసింది. ఐదు ఎకరాల వరకు రైతు భరోసా నిధులు జమ చేసిన సర్కార్.. గురువారం నాడు మరికొంత మంది రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసింది. అధికారిక సమాచారం ప్రకారం.. గురువారం నాడు 4,43,167 మంది రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు జమ చేసింది. ఇప్పటి వరకు 62.47 లక్షల మంది రైతుల ఖతాల్లో రూ. 6404.7 కోట్లను ప్రభుత్వం జమ చేసింది. ఇక భూమి పరంగా చూసుకుంటే.. 106 లక్షల ఎకరాకు పంట సహాయం అందించినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

## మెట్రో రెండోదశకు అనుమతించండి

**మొదటిపేజీ తరువాయి..** పెట్టుకుని ఇతర శాఖల నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపి జితేందర్ రెడ్డి, మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ భేటీ అయ్యారు. గంటపాటు వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ 2వ వార్షికోత్సవం సందర్భంగా ఆవిష్కరించే 'తెలంగాణ రైజింగ్ 2027' కార్యక్రమం వివరాలను సీఎం టోనీ బ్లెయిర్‌కు అందించారు. రైతులు, యువత, మహిళలు ఇలా అన్ని వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి, మానవ అభివృద్ధి సూచికల మెరుగుదలకు ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. కోర్ అర్బన్, పెరి-అర్బన్, గ్రామీణ మండలలాతో మైక్రోప్లానింగ్‌కి సంబంధించిన విషయాలను టోనీతో పంచుకున్నారు. అనంతరం టోనీ బ్లెయిర్ మాట్లాడుతూ.. అభివృద్ధి అజెండా స్థిరత్వ సూత్రాల ద్వారానే సాధించవచ్చన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి అంశాలపై టోనీ ÷-లబెయిర్ ప్రత్యేక ఆసక్తి కనబరిచారని సీఎం కార్యాలయం పేర్కొంది. తెలంగాణ రైజింగ్ విజన్ డెవలప్‌మెంట్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం, టోనీ ÷-లబెయిర్ ఇన్‌స్టిట్యూట్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరినట్లు ప్రకటించింది.

## సెల్‌ఫోన్ ఇవ్వాల్సిందేనంటున్న ఏసిబి

**మొదటిపేజీ తరువాయి..** అడగడం చట్ట వ్యతిరేకమని కేటీఆర్ వాదిస్తున్నాడు.. సెల్ ఫోనుకు సంబంధించిన వ్యవహారంలో సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నాయని, దాని ప్రకారం ఎవరు కూడా వ్యక్తిగత సమాచారం సెల్ఫోన్ లాంటివి అడగవద్దని అంటున్నారు.. అంతే కాదు.. అసలు తన సెల్ ఫోన్ ఏసీబీ వాళ్లకు ఎందుకు అవసరం ఉందో అనే విషయాన్ని చెప్పడం లేదని అంటున్నారు.. దానికి తోడు తన సెల్ ఫోన్‌తో వాళ్లకు ఏమీ పని అని ప్రశ్నిస్తున్నారు.. ఏది ఏమైనా తాను మాత్రం సెల్ఫోన్ ఇచ్చేది లేదని అంటూనే, మరొకవైపు ఈ ఏడాది నుంచి తాను కొత్త సెల్ ఫోన్ వాడుతున్నట్లు తెలిపారు.. 2021-2023 మధ్యకాలంలో కేటీఆర్ వాడిన సెల్ఫోన్ ఇవ్వాలని ఏసీబీ అధికారులు ఆదేశించారు.. అయితే ఆ కాలంలో వాడిన సెల్ ఫోన్ తన దగ్గర లేదని ఇప్పుడు కొత్త సెల్ ఫోన్ వాడుతున్నానని చెప్పారు.. సెల్ ఫోన్ ఇవ్వడానికి అసలు కేటీఆర్ ఎందుకు వెనుక ముందు ఆడుతున్నాడో అర్థం కావడం లేదని ఏసీబీ అధికారులు చెప్తున్నారు.. సెల్ఫోన్ ఇస్తే తమకు కావాల్సిన సమాచారాన్ని తీసుకుంటామని వాళ్లు వాదిస్తున్నారు..ఫార్ములా ఈ కార్ రేస్ సంబంధించిన వ్యవహారాలు అన్నీ కూడా విచారించాలంటే సెల్ ఫోను ఒక సాక్ష్యంగా తమకు ఉపయోగపడుతుందని తప్పనిసరిగా కేటీఆర్ దానిని తెచ్చి ఇవ్వాల్సిందేనని ఎసిబి అధికారులు వాదిస్తున్నారు.. ఈ సెల్ ఫోన్ ద్వారానే ఫార్ములా ఈ కార్ రేస్ అధికారులతో సంప్రదింపులు జరిపారని, అంతే కాకుండా డబ్బులు మొత్తం కూడా ట్రాన్స్ఫర్ వ్యవహారం సంబంధించిందానే జరిగిందని, హెచ్‌ఎండిఏ అధికారులు కూడా ఈ సెల్ఫోన్ ద్వారానే ఆదేశాలు ఇచ్చారని, కాబట్టి ఈ సెల్ ఫోన్లో కొంత సమాచారం దొరుకుతుందని కావున సెల్ఫోన్ మాకు ఇవ్వాలని ఏసిబి పట్టు పడుతుంది.. కేటీఆర్ ఇచ్చిన సమాధానంతో ఏసీబీ ఏం చేయాలో ఇప్పుడు లీగల్తీవ్తో సమావేశమైంది ..లీగల్ టీం ఇచ్చే సూచన సలహాలతోటి ఏసీబీ ముందుకు వెళుతుంది.. అంతేకాదు ఎవిడెన్స్ అడిగితే ఇవ్వకపోతే దానికి సంబంధించి తదుపరి చర్యలు తీసుకునే అవకాశం కూడా ఉంటుంది .. మరోవైపు ఈ కేసులో ఏసీబీకి పూర్తిస్థాయిలో సహకరించాలని విచారణ ఎదుర్కోవాలని ఇప్పటికే హైకోర్టు చెప్పింది.. చారణ సమయంలో ఏసీబీ అధికారులు అడిగిన ప్రతి దానికి సమాధానం చెప్పవలసి ఉంటుంది.. అంతేకాదు వాళ్లు అడిగిన సాక్ష్యాలను కూడా అందజేయవలసి ఉంటుంది.. కానీ ఇప్పుడు కేటీఆర్ ను అడిగిన సెల్ఫోన్లు లేవని చెప్పడంతో తదుపరిగా ఏసీబీ ఏం చేస్తుందనేది అందరూ ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. రెండు సార్లు ఏసీబీ అధికారులు కేటీఆర్ ను విచారించారు.. అయితే ఈ సమయంలో తమకు సహకరించలేదని ఏసీబీ అధికారులు కోర్టుని ఆశ్రయించే అవకాశం ఉంది..

## ముంబైని ముంచెత్తిన భారీ వర్షం

**ముంబయి,జూన్19 :** మహారాష్ట్ర రాజధాని ముంబయిలో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. రోడ్లన్నీ జలమయంగా మారాయి. రోడ్లపై నీరు చేరడంతో వాహనాలు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. భారీ వర్షం కురుస్తుండడంతో ప్రజలు ఎవరు బయటకు రావడంలేదు. వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. బుధవారం సాయంత్రం నుండి ఇప్పటివరకు 200 మి.మీ. వర్షపాతం నమోదైందని వెల్లడించింది. ముంబయి, పరిసర ప్రాంతాలకు ఐఎండి ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు.

## వేగంగా రైతుభరోసా నిధుల బదిలీ

**మొదటిపేజీ తరువాయి..** రేవంత్ రెడ్డి ప్రకటించిన మేరకు ఆర్థిక శాఖ ఏ రోజుకారోజు నిధులను విడుదల చేస్తుంది. వ్యవసాయ శాఖ అందించిన జాబితాల ప్రకారం రైతుల ఖాతాల్లో నగదును జమ చేస్తోంది. అయితే, 16వ తేదీన రైతు నేస్తం వేదికగా స్వయంగా సీఎం రైతు భరోసా చెల్లింపులను ప్రారంభించారు. నాలుగు రోజుల్లోనే రికార్డు వేగంతో 6,405 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ప్రకటించింది. గురువారం సాయంత్రం నాటి వరకు రాష్ట్రంలో ఐదు ఎకరాల్లోపూ భూములున్న రైతులందరి ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమయ్యాయి. ఇక, ఇప్పటి వరకు మొత్తం 62.47 లక్షల మంది రైతుల ఖాతాల్లో నిధులు జమైనట్లు వ్యవసాయ శాఖ ప్రకటించింది. మొత్తం ఒక కోటి ఆరు లక్షల (1.06 కోట్లు) ఎకరాల భూములకు పెట్టుబడి సాయం అందింది. ఒక ఎకరంలోపు 24.22 లక్షల మంది రైతులు, రెండెకరాల లోపు 17.02 లక్షల మంది, మూడు ఎకరాల లోపు 10.45 లక్షల మంది, 4 ఎకరాల లోపు 6.33 లక్షల మంది, 5 ఎకరాల లోపు 4.43 లక్షల మంది ఇప్పటి వరకు రైతు భరోసా పథకం ద్వారా లబి&ధ పొందారు. వానాకాలం పంటలకు సరైన అదునులో ఎకరానికి రూ.6 వేల చొప్పున పెట్టుబడి సాయం తమ ఖాతాల్లో జమ కావటంతో రాష్ట్రవ్యాప్తంగా రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం రైతు భరోసా నిధులను వేగంగా చెల్లింపులు చేస్తున్న తీరు కొత్త రికార్డు నెలకొల్పింది.

## జస్టిస్ వర్మ నివాసంలో నోట్ల కట్టలు

**మొదటిపేజీ తరువాయి..** యశ్వంత్‌వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చోటుచేసుకోగా.. ఈ ఘటనలో భారీ మొత్తంలో కాలిన నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపింది. ఈ ఘటన అనంతరం మార్చి 28న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ యశ్వంత్‌వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసి.. ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించొద్దని సూచించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. ఇది నిజమేనని ధ్రువీకరించిన త్రిసభ్య కమిటీ సంబంధిత నివేదికను సుప్రీంకోర్టుకు అందించింది. ఇందులో 30 తుగ్లక్ క్రిసెంట్ రోడ్డులోని న్యాయమూర్తి అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం జరిగిన సమయంలో నోట్ల కట్టలను గుర్తించడం వాస్తవమేనని పేర్కొంది. దీనికి ఆ సొమ్ములున్న స్టోరూమ్ నియంత్రణ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జస్టిస్ వర్మ లేదా అతని కుటుంబసభ్యుల అధీనంలోనే ఉందని అభిప్రాయపడింది. దీనికి సంబంధించి బలమైన ఆధారాలు ఉన్నట్లు వెల్లడించింది. అక్కడ అగ్నిప్రమాదంలో దగ్ధమైన నోట్లను మార్చి 15వ తేదీ తెల్లవారుజామున అక్కడినుంచి తొలగించడమే దీనికి బలమైన సాక్ష్యమని వెల్లడించింది. అసలు ఈ నోట్లను జస్టిస్ వర్మ లేదా ఆయన కుటుంబసభ్యుల స్టోరూమ్‌లో ఉంచడం అనుమానాస్పదంగా ఉందని అభిప్రాయపడింది. కాలిపోయిన నోట్లు చిన్న నోట్లు లేదా తక్కువ మొత్తం కాదని వెల్లడించింది. తమకు లభించిన ఎలక్ట్రానిక్, ప్రత్యక్ష ఆధారాలను దృష్టిలో ఉంచుకొని సీజేఐ ఆరోపణలు నిజమేనని తేలుతోందని నివేదిక వెల్లడించింది. అలహాబాద్ హైకోర్టు జస్టిస్‌గా ఉన్న వర్మను విధుల నుంచి తొలగించడానికి ఈ ఆధారాలు సరిపోతాయని అభిప్రాయపడింది. జస్టిస్ వర్మపై దర్యాప్తులో భాగంగా 10 రోజులపాటు 55 మంది సాక్షులను విచారించారు. వారి వాంగ్మూలాలను వీడియోలో చిత్రీకరించారు. ఈ వ్యవహారంలో జస్టిస్ వర్మ కుమార్తె దియా, ఆయన ప్రైవేటు కార్యదర్శి రాజేందర్‌సింగ్ కార్కి తదితరులను కూడా ప్యానెల్ విచారించింది. అగ్నిమాపక సిబ్బంది తమ నివేదికలో నోట్ల వివరాలు నమోదు చేయకుండా రాజేందర్‌సింగ్ అడ్డుకొన్నట్లు తెలిసింది. కానీ, ఆ ఆరోపణలను ఆయన తిరస్కరించారు.

## భారత్, పాక్ కాల్పుల విరమణలో

## నా జోక్యం లేదు

**మొదటిపేజీ తరువాయి..**తన జోక్యమేమీ లేదని.. భారత్-పాక్ దేశాలే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయని అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌కు ట్రంప్ విందు ఇచ్చిన అనంతరం ఓవల్ ఆఫీసులో వీరిద్దరూ మీడియా ముందుకువచ్చారు. ఈసందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. 'చాలా తెలివైన ఇద్దరు వ్యక్తులు యుద్ధాన్ని కొనసాగించకూడదని నిర్ణయించారు. లేదంటే ఆ పరిస్థితులు అణుయుద్ధానికి దారితీసేవే. ఆ రెండూ అణుశక్తి కలిగిన దేశాలు. అందుకే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయని పేర్కొన్నారు. అంతేగాక.. భారత్, పాకిస్థాన్‌తో అమెరికా వాణిజ్య ఒప్పందాలపై తాము పనిచేస్తున్నట్లు వెల్లడించారు. భారత్, పాకిస్థాన్ మధ్య గత నెలలో జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేమీ లేదని మోదీ తేల్చి చెప్పిన సంగతి తెలిసిందే. ఇది రెండు దేశాల సైన్యం చర్చలు జరిపి తీసుకున్న నిర్ణయమని, మధ్యవర్తి ఎవరూ లేరని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని తాను స్వయంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకే ఫోన్‌లో చెప్పానని మోదీ తెలిపారు. తమ వ్యవహారాల్లో ఇతరుల జోక్యాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించబోదని స్పష్టం చేశారు. మోదీతో ఫోన్‌లో చర్చల అనంతరం కూడా ట్రంప్ తొలుత పాత పాటే పాడారు. 'మంచిది. నేను యుద్ధాన్ని ఆపా. పాకిస్థాన్‌పై నాకు ప్రేమ ఉంది. మోదీ అత్యద్భుత వ్యక్తి అని భావిస్తున్నా' అని పేర్కొన్నారు. ఆ తర్వాత 24 గంటలు గడవకముందే అమెరికా అధ్యక్షుడు దీనిపై వెనక్కి తగ్గడం గమనార్హం.

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdi and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

# హుజురాబాద్ లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..





**- రాజ్యాంగ పరిరక్షకుడు రాహుల్ గాంధీ..**
**- హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జన్మదిన వేడుకలు.**

హుజురాబాద్ జూన్ 19 (తెలంగాణ పత్రిక)దేశంలోని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ,ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఏఐసీసీ అగ్ర నాయకుడు,ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి,కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.అనంతరం వారు మాట్లాడుతూ భారత్ జోడో న్యాయ్ యాత్ర ద్వారా అందరికీ చేరువై అన్ని వర్గాల సమస్యలను తెలుసుకొని తెలంగాణలో కులగణన ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేశారని అన్నారు.రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ పట్టణ,మండల అధ్యక్షులు,మార్కెట్ కమిటీ చైర్మన్,డైరెక్టర్లు,యువజన విభాగం,మహిళా అధ్యక్షురాలు,యువజన కాంగ్రెస్,ఎస్సీ ఎస్టీ మైనారిటీ సేవాదళ్ అనుబంధ సంఘాల అధ్యక్షులు,నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

# కాంగ్రెస్ నాయకులపై పోస్టులు పెట్టే ముందు బాధ్యతాయుక్తంగా ఆలోచించాలి..





రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జూన్ 19, (తెలంగాణ పత్రిక)సోషల్ మీడియా వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పై తప్పుడు, అసభ్య, దుష్ప్రచార పోస్టులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలంటు,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, చంద్రశేఖర్ రెడ్డి కట్లా, సైబర్ క్రైమ్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్,ని కలిసి, ఫిర్యాదు చేశారు, సోషల్ మీడియా అనేది స్వేచ్ఛా భావప్రకటన వేదిక ప్రజలను తప్పుదారి పట్టించేది లేదా నాయకులను అవమానించే వేదిక కాదు అని అంటూ, రేవంత్ రెడ్డి, మరియు కాంగ్రెస్ నాయకులపై పోస్టులు పెట్టే ముందు బాధ్యతాయుక్తంగా ఆలోచించాలి అని అన్నారు, ఈ కార్యక్రమంలో టీపీవైసీ రాష్ట్ర సోషల్ మీడియా సహ యోజకులు దుర్గం శ్రీహరి గౌడ్,రాజన్,మరియు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు..

# కార్పొరేట్ కాలేజీలలో అడ్మిషన్ల కు దరఖాస్తు

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్19జూన్( తెలంగాణ పత్రిక)2025 - 2026 విద్యా సంవత్సరానికి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహించబడు కార్పొరేట్ కళాశాలల ప్రవేశం పదకానికి సంబంధించి మొదటి విడతగా 132 మంది ఏ స్సీ/ఎస్ టీ/బి సి/మైనారిటీ విద్యార్థినీ, విద్యార్థులు ఎంపిక కాగా మొదటి రోజు 98 మంది విద్యార్థినీ విద్యార్థులు కౌన్సిలింగ్ కి హాజరు కావడం జరిగింది. వారికి స్థానిక ప్రియదర్శిని డిగ్రీ కళాశాల, కొత్తగూడెం నందు జిల్లా సెలక్షన్ కమిటీ వారి ఆధ్వర్యంలో ఒరిజినల్ ధ్రువ పత్రములు పరిశీలించి ప్రవేశ పత్రాలను అందచేయడం జరిగింది ఈరోజు ధ్రువ పత్రముల పరిశీలనకు హాజరు కాలేకపోయిన విద్యార్థులు రెండు రోజుల లోపు నూతన కలెక్టరేట్, పాల్వంచ, %ూ%27 నందు హాజరు అయి ప్రవేశ పత్రాలు పొందగలరని కోరనైనది. పూర్తి సమాచారం కొరకు ఈ ఫోన్ నెంబర్ లను సంప్రదించగలరు (ఆర్.వి.ఆర్. ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్.. 8186820888/ జె. పట్టాభి రామ రావు. సెక్షన్ సహాయకుడు, 8106746383). ఈ కార్యక్రమంలో జిల్లా పెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీమతి అనసూర్య , జిల్లా మైనారిటి సంక్షేమ అధికారి సంజీవ రావు , సహాయ సంఘిక సంక్షేమ అధికారి శ్రీ కొప్పుల హనుమంత రావు . గిరిజన మరియు బీసీ సహాయ సంక్షేమ అధికారులు పాల్గొనడం జరిగింది.

# రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా నోట్ బుక్స్ అందజేత

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 19 రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట మండలంలో కాంగ్రెస్ అగ్రనేత నాయకులు రాహుల్ గాంధీ జన్మదినం పురస్కరించుకొని లింగన్నపేట గ్రామంలోనీ ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గంగి స్వామి బీసీసీఎల్ మండల అధ్యక్షుడు గుర్రం రాజు దేశెట్టి రాజశేఖర్ నక్క ప్రశాంత్ కొత్తపల్లి చంద్రం మైపాల్ శ్రీనివాస్ శంకర్ తదితరులు పాల్గొన్నారు



# వేములవాడలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు





**- జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ర్రి పభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**

వేములవాడ, జూన్,19, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లో భారత జాతీయ కాంగ్రెస్ ఆగ్రనేత లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు వేములవాడలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని కేక్ కటింగ్ చేశారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాహుల్ గాంధీకి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి. దేశంలోని అసమనతాలు రూపుమాపేందుకు ఆయన ప్రపంచంలో ఎవరు చేయలేని విధంగా పాదయాత్ర నిర్వహించారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ముంబై నుండి మేఘాలయ వరకు పాదయాత్ర చేస్తూ పేద ప్రజల జీవితాలను దగ్గరగా గమనించారు అని తెలిపారు. రాహుల్ గాంధీ గత శాసనసభ ఎన్నికల నాటికి వేములవాడ నియోజకవర్గాన్ని రెండుసార్ల సందర్శించిన విషయాన్ని గుర్తు చేశారు. మేడిపల్లి మండల కేంద్రంలో రోడ్ షో వేములవాడ పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి నా గెలుపు కోసం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం కోసం ప్రజలను చైతన్య భరించారు అని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

# అమ్మ మాట -అంగన్వాడి బాట





**-అంగన్వాడి కేంద్రాల ద్వారానే పిల్లల సమగ్ర అభివృద్ధి**
**- ప్రైవేట్ స్కూల్ వద్దు అంగన్వాడి కేంద్రాలే ముద్దు**

కొడిమ్యాల జూన్ 19. తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండలంలోని చెప్యాల గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా చెప్యాల అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్టు ఆధ్వర్యంలో సూపర్వైజర్ సుధారాణి అంగన్వాడీ టీచర్లచే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా సుధారాణి సూపర్వైజర్ మాట్లాడుతూ పిల్లల్ని ప్రైవేట్ స్కూల్ లోకి పంపకుండా అంగన్వాడి స్కూల్ కు పంపాలని అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటల ద్వారా విద్యను అందిస్తారని తద్వారా పిల్లల్లో సమగ్ర అభివృద్ధి జరుగుతుందని ప్రతి తల్లిదండ్రులు పిల్లల్ని తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపాలన్నారు తదనంతరం బాల్యవివాహాల గురించి ఐసిపిఎస్ మండల కోఆర్డినేటర్ లహరి. మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలకి పెళ్లిళ్లు చేయవద్దని చేస్తే వాళ్లపైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది.బాల్యవివాహాలు చేయడం ద్వారా జరిగే నష్టాలను తల్లులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీకి శ్రీమంతము చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ డాక్టర్ హారిక ఎఎన్ఎం ఆశ అంగన్వాడి టీచర్లు ఉమా జ్యోతి సుజాత అంజలి అంగన్వాడీ హెల్పర్ సౌజన్య మరియు తల్లులు పాల్గొన్నారు.

# పుట్టిన రోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన- రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట జూన్ 19 తెలంగాణ పత్రిక దుగ్గొండి మండలం బిక్కజ్ పల్లి గ్రామానికి చెందిన మండల హరీష్- పూజిత దంపతుల కుమార్తె నిహాన్విక మొదటి పుట్టిన రోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు నూతనకంటి శ్రీనివాస్ ,ముకిడే ప్రభాకర్ ,మండల ప్రధాన కార్యదర్శి ఖాతారబాజి చిరంజీవి ,కొండపాక మధు ,మండల ఉపాధ్యక్షులు పొగాకు విఘ్నేష్ ,కడివండి లింగాచారి , బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ ,మండల నాయకులు బానోత్ రమేష్ ,మండల సోషల్ మీడియా కన్వీనర్ బత్తుల నాగరాజు ,మండల బీజేవైఎం నాయకులు బుట్టి రాజు ,మెర్గు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీణవంక లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు





వీణవంక ప్రతినిధి, జూన్ 19( తెలంగాణ పత్రిక)అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, ఎంపీ రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలను వీణవంక మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ జన్మదిన వేడుకల్లో భాగంగా బస్టాండ్ ప్రాంగణంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, ఇల్లంతకుంట దేవస్థానం ధర్మకర్త మధుకర్ రెడ్డి, జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్లు సునీల్, రషీద్, సతీష్, మాజీ మండల అధ్యక్షులు సాహెబ్ హుస్సేన్, సీనియర్ నాయకులు గంగాడి రాజిరెడ్డి, తిరుపతి రెడ్డి, సతీష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ బలుపేతానికి, పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్న నేత రాహుల్ గాంధీ అని, యువతకు ఆదర్శంగా నిలుస్తున్న యువ నేత అని, అదే స్ఫూర్తితో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసిన యువ నాయకులు ఎంపీ రాహుల్ గాంధీ అని, తెలంగాణ అభివృద్ధిలో తన వంతు పాత్ర అమోఘమని, కాంగ్రెస్ పార్టీ అనునిత్యం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని, రాహుల్ గాంధీ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మాట్లాడారు. ఈ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు మైపాల్ రెడ్డి, హరీష్ రెడ్డి, అనిల్ రెడ్డి,చోక్కరావు,ఓరేం శ్రీనివాస్, మోటం శ్రీనివాస్,గాజుల శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీనివాస్, ఉపేందర్ రెడ్డి, యూత్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**- పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు**



కొండపాక, జూన్ 19,(తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ 55వ పుట్టినరోజు సందర్భంగా గురువారం కొండపాక మండలం వెలకట్ట ఎక్స్ రోడ్ వద్ద కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు మాట్లాడుతూ రాహుల్ గాంధీ నిరంతరం పేదల పక్షపాతి, త్యాగానికి ప్రతిరూపం, నిరంతరం దేశం కోసం పరితపించే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడే మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. దేశంలో కుల గణన చేయాలని పార్లమెంట్లో పట్టుపట్టి నటువంటి వ్యక్తి, బహుజనులందరికీ రాజ్యాధికారం కోసం పాటుపడే రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా భవిష్యత్తులో ఈ దేశానికి భావి భారత ప్రధానిగా ఉండాలని, దేశంలో ఉన్న బహుజనులందరికి సేవ చేయాలని, భారతదేశాన్ని ప్రపంచంలో అగ్ర దేశంగా నిలవాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీకి, అది రాహుల్ గాంధీ ద్వారానే అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బట్ట పరశురాములు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొయ్యడ వెంకటేశం, గజవెల్లి సుదర్శన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మంచాల చిన్న శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కొమ్ము మల్లికార్జున, తాళ్లపల్లి అంజయ్య, పెరుగు తిరుపతి, వడ్లకొండ రాజు, చుక్క యాదయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాబు, యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ మేర్గు ప్రభాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సిద్ధులు, రాజశేఖర్, పంబాల సురేందర్, సంజీవ్, గ్రామ అధ్యక్షులు బుద్ధి రమేష్, అఖిల్, అడ్వకేట్ రాజు, సీనియర్ నాయకులు గంగాధర్, మర్పడగా తిరుపతి రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఎర్రోళ్ల రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరెపల్లి శ్రీనివాస్, మంగళ శ్రీను, నల్గొం కనకయ్య, తిమ్మారెడ్డిపల్లి రాజు, స్వామి, దుద్దెడ నరేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పంజా చిరంజీవి, కాంటూరు నాగరాజు, బట్ట నరేష్, బడేకోల్ నరేష్, కరిడపల్లి ప్రవీణ్, రాంపల్లి రవీందర్, కిషన్, బట్ట భాను, ఎన్ఎస్యుఐ నాయకులు త్రినేష్, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్...

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, జూన్, 19 (తెలంగాణ పత్రిక): చిట్యాల మండలం రైతువేదికలో చిట్యాల, టేకుమట్ల,మొగుళ్ళపల్లి మండలాల లబ్దిదారులకు మరియు భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గణపురం, భూపాలపల్లి మండలాల లబ్దిదారులకు మొత్తము 165 మందికి 59,80,000 విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావులి . ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు.లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ కళాశాల లో ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ






కొండపాక, జూన్ 19,(తెలంగాణ పత్రిక): కొండపాక మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాల వితరణ కార్యక్రమం గురువారం కళాశాల గ్రంథపాలకులు హిమబిందు ఆధ్వర్యంలో, ప్రిన్సిపాల్ హరిప్రసాద్ నాయుడు చేతులమీదుగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపల్ హరిప్రసాద్ నాయుడు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న, ఉచిత ఇంటర్ విద్యలో భాగంగా, విద్యార్థులు ఉచిత ఇంటర్ విద్య అవకాశాన్ని వినయోగించుకోవాలని, విశాల మైన భవనాలు, ఆహ్లాదకరమైన వాతావరణం, అనుభవం కలిగిన అధ్యాపకులచేత అత్యుత్తమ బోధన కలిగిన కొండపాక కాలేజీలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు కాలేజీ ప్రిన్సిపాల్ హరిప్రసాద్ నాయుడు విజ్ఞప్తి చేశారు. ప్రయివేట్ కాలేజీల మాయమాటలు నమ్మి మోసపోవద్దని, వేల రూపాయల ఆర్థిక బారాన్ని భరించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది శశిధర్ రెడ్డి రాములు శ్రీలిల, గాదె వెంకన్న, సత్యనారాయణ, అనితా, మహేందర్, పద్మ, తిరుపతి, గీత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ కమలాకర్ రావు ను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



గొల్లపల్లి జూన్ 19తెలంగాణ పత్రిక గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామ మాజీ సర్పంచ్ సురిగినేని కమలాకర్ రావు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంత్రి వెంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోస్కుల జలేంధర్, మాజీ ఎంపిపి నక్క శంకర్, వైఎస్ ఎంపిపి ఆవుల సత్యం, కాంపెల్లి హన్మాండ్లు,గందె వెంకట మాధవరావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్లాల నారాయణ రెడ్డి, ఇప్ప మల్లేశం, అశోక్, లక్ష్మణ్ రావు, అంజిత్ రావు, రంజిత్ రావు, గంగారెడ్డి, శ్రీనివాస్ ఉన్నారు

# మురికి కాలువలపై కప్పు కూలి ఇబ్బందులు

నంగునూరు, జూన్ 19 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని బీసీ కాలనీలో మురికి కాలువల పరిస్థితి అధ్వానంగా మారింది. మురికి కాలువపై వేసిన కాంక్రీట్ స్లాబ్ కూలి పోతోంది. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. మురికి కాలువలపై వేసిన కాంక్రీట్ స్లాబ్ కూలిపోవడంతో వీధుల్లో రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. వీధి వెంబడి వెళ్ళే వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. కాంక్రీట్ స్లాబ్ మధ్యలో కూలి గుంతలు ఏర్పడడం, స్లాబ్ చివరల్లో ఇనుప చువ్వలు బయటకు వచ్చాయి. వీటిలో వాహనాలు ఇరుక్కుపోయి ప్రయాణీకులు గాయాల పాలవుతున్నారు. అలాగే ఆటోలు, కార్లు, ట్రాక్టర్లు వంటి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్నది. ఈ విషయాన్ని అధికారులు పట్టించుకోని సత్వర పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



సత్తుపల్లి, జూన్ 20 (తెలంగాణ పత్రిక)ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం సత్తుపల్లి పట్టణం లో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి కేక్ ను పంచి పెట్టి రాహుల్ గాంధీ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ మీ పట్టుదల, ఓపిక ఎంతో మందికి స్పూర్తిని ఇచ్చిందన్నారు. మీరు ఇలాంటి స్పూర్తిని కొనసాగించాలని కోరుకుంటున్నామన్నారు. మీ నిజాయితీ కలిగిన కృషితో ప్రజలకు సేవ చేస్తూ, మీకు మంచి ఆరోగ్యం, సంతోషం, విజయాలను సమృద్ధిగా ఇవ్వాలని వారు తెలిపారు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఉచిత హామీలను నెరవేర్చామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే వంట గ్యాస్,10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ పెంచామని రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ నాయకత్వం మరింత బలంగా బలపరిచి, రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేయడమే మా లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివా వేణు,సత్తుపల్లి పట్టణం, మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అపాయిమేంట్ ఇవ్వండి

**- ఎన్నికల ముందు ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోండి**

**- 2014 నోటిఫికేషన్ ఆధారంగా స్థానిక ఎన్నికలో జెడ్పిటిసి, ఎంపీటీసీ అమలు చేయాలని డిమాండ్**

**- లక్షలాదిమంది ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి**



కొత్తగూడెం ఆర్ సి జూన్ 19 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం:- తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఏజెన్సీ ప్రాంతం ఎస్సీ కులాల అభివృద్ధి సంక్షోభంలో పడింది ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వాన్ని కోరారు.షెడ్యూల్డ్ హక్కుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ కొత్తగూడెం సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల కార్యాలయం నుండి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అపాయిమే%శీ%ట్ కనిపించాలని విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు రాష్ట్ర పీసీసీ అధ్యక్షుని హెూదాలో ఎనుముల రేవంత్ రెడ్డి తన నివాసం హైదరాబాద్ లో బొమ్మెర శ్రీనివాస్ బృందం కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల స్థానికజడ్పిటిసి,ఎంపీటీసీ రిజర్వేషన్ జనరల్ లో కలపడం వల్ల ఏజెన్సీ ప్రాంతలక్షలాదిమంది ఎస్సీ కులాలకు రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా తీరని అన్యాయంజరిగిందనివిన్నవించారు.స్పందించిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మీ సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చినారు.కాంగ్రెస్ ప్రభుత్వం గెలుపు కోసం ఎంతో కృషి చేసినామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలకు ఇచ్చిన హామీని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోని 2014 స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ ఆధారంగా అమలు చేయాలని కోరారు.ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల అభివృద్ధి పై వివక్షత అణచివేత జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల సమస్య పరిష్కరించడానికి కృషి చేయాలని కోరారు

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఉచితంగా ఇసుక అందించాలి

**-కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 19: ఇందిరమ్మ పథకం కింద ఇళ్లను నిర్మించుకుంటున్న లబ్దిదారులకు ఇసుక అందుబాటులో ఉండేలా చొరవ చూపాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ కూడా ఇసుక కొరత కారణంగా ఇళ్ల నిర్మాణాలలో జాప్యం జరుగుతోందనే ఫిర్యాదులు రాకూడదని అన్నారు. బాల్కొండ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతిని కలెక్టర్ గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. బాల్కొండ మండల కేంద్రంలో 41 మందికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయగా, లబ్ధిదారులు అందరు ఇళ్లను నిర్మించుకునేలా తోడ్పాటును అందించాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో, లబ్దిదారులను అన్ని విధాలుగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా ఇళ్ల నిర్మాణాలకు ముందుకు వచ్చే వారికి ఉచితంగా ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాల విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే ఆర్డీఓ దృష్టికి తేవాలని సూచించారు. ఏకధాటి వర్షాలు కురిస్తే వాగులు, నదులలో వరద జలాలు చేరుకొని ఇసుక లభించే పరిస్థితి ఉండదని, దీనిని దృష్టిలో పెట్టుకుని సరిపడా ఇసుక నిల్వలను ఇందిరమ్మ లబ్ధిదారులు సమకూర్చుకునేలా చూడాలన్నారు. లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసేలా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, ఎంపీడీఓ విజయ్ భాస్కర్ తదితరులు ఉన్నారు.

# నవతరం కోరుతున్న నాయకత్వం 140 కోట్ల ప్రజల నమ్మకం రాహుల్ గాంధీ

**- యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు..**



హుజురాబాద్ జూన్ 19 (తెలంగాణ పత్రిక)యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు జమ్మికుంట భవిత వికలాంగుల పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థిని, విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.యూత్ కాంగ్రెస్ పక్షాన రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూబీ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి చెందిన నాయకుడు, 150 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి నాలుగవ తరం నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ దేశానికి స్వాతంత్రం వచ్చిన 75 యేళ్లలో దాదాపు 50 ఏళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిందని అన్నారు. రాహుల్ గాంధీ 2004లో భారత రాజకీయాల్లోకి ప్రవేశించి ఎంపీగా గెలిచరని రెండు సార్లు ప్రధాన మంత్రి అయ్యో అవకాశం ఉన్న కూడా ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ ని ప్రధాన మంత్రి చేసిన ఘనత రాహుల్ గాంధీ కే దక్కుతుంది అని అన్నారు భారత్ జోడో యాత్ర కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి పేద అట్టడుగు మరియు వెనుకబడిన ప్రజల కోసం ప్రజాస్వామ్యాన్ని తిరిగి పొందడానికి జై భీమ్, జై బాపు, జై సంవిదాన్ అనే కార్యక్రమంతో ప్రజలకు రాజ్యాంగం యొక్క గొప్పతనం తేలవాల్సిన అవసరం ఉందని, దాని కోసం ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. రేపటి ఉజ్వల భవిష్యత్తు కోసం భారతదేశ ఆకాంక్షలను నెరవేర్చే నాయకుడు రాహుల్ గాంధీ అని రానున్న రోజుల్లో ఈ దేశ ప్రజల ఆశీర్వాదంతో వారిని ప్రధానమంత్రిగా చూడబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



మల్యాల, జూన్ 17(తెలంగాణ పత్రిక)మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తా సోనియా గాంధీ గుడి ముందు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నుల పంపిణీ చేశారు. భారత దేశ భవిష్యత్ ఆశా జ్యోతి, దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన ప్రజానాయకుడు రాహుల్‌గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరిశ్రీనివాస్ గౌడ్, వెల్మ లక్ష్మారెడ్డి, దారం ఆది రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, మ్యాక లక్ష్మణ్, దిండు ప్రవీణ్ , కంచర లక్ష్మణాచారి, ఎండి ఇమామ్, కోరపు వెంకటేష్ , నాగులపేట సంజీవ్, వీరబత్తిని ప్రసాద్, నల్ల తిరుపతిరెడ్డి, కటకం వినయ్, ప్రతాప్, బాబు, మల్లయ్య , నక్కా అనిల్, కంటే అరుణ్, నరసింహారెడ్డి, పొన్నం మల్లేశం,రామాంజనేయులు, కటుకూరి ప్రశాంత్, హరినాథ్, శంకర్ గౌడ్, రామగిరి మురళి, గుర్రం వెంకన్న, భోగరాజు, శంషుద్దీన్, సల్మాన్, కోరే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటితో ముగిసిన రెవెన్యూ సదస్సులు



**- భూ భారతిని సద్వినియోగం చేసుకోవాలి**
**తాహశీల్దార్ పులి సాంబశివుడు,**

కల్లూరు జూన్ 19(తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంపై అవగాహన కల్పిస్తూ నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల గడువు నేటితో ముగియనున్నదని రైతులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాహశీల్దార్ పులి సాంబశివుడు కోరారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు జూన్ 3 నుండి 20వ తారీకు వరకు షెడ్యూల్ ప్రకారం గ్రామాల వారిగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులలో రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు.కానీ 20వ తారీఖుతో రెవెన్యూ సదస్సుల గడువు ముగియడంతో ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోనట్లయితే వెంటనే దరఖాస్తు చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం చేసుకోగలరని సూచించారు. ఇప్పటికే తమ గ్రామాల్లో రెవెన్యూ సదస్సు ముగిసినట్లయితే మండల కేంద్రంలోని తాహశీల్దార్ కార్యాలయానికి వచ్చి రెవెన్యూ అధికారులను సంప్రదించగలరని తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన



వెల్దుర్తిమండలం, జూన్, 19 (తెలంగాణ పత్రిక): మెదక్ జిల్లా మాసాయిపేట మండలం నడిపి తండా గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇందిరమ్మ కమిటీ సభ్యులు శంకుస్థాపన చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సొంత స్థలం ఉండి ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న ముగ్గురు లబ్ధిదారులకు ప్రెసిడెంట్ పత్రాలు పంపించిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గురువారం ఇంటి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ నెరవేరుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నడిమి తండా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కిషన్ నాయక్ ఉపాధ్యక్షులు బర్మావత్ శ్రీనివాస్ నాయక్ మాజీ సర్పంచ్ స్వాతి శ్రీనివాస్ ఉప సర్పంచ్ రవీందర్ మాజీ వార్డ్ మెంబర్ అమృత మెగావత్ స్వామి రవి మెగావత్ శ్రీను బోజు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి రోజు యోగా సాధనతో ఆరోగ్యం

**- యోగా శిక్షకులు శ్రీనివాస్, స్వప్న**
**- ఐడీఓసీలో దశాబ్ది ఉత్సవాలు**

రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జూన్ 19 నిత్యం యోగా సాధనతో ఆరోగ్యంగా ఉంటారని ఆయుష్ యునాని డిస్పెన్సరీ యోగా శిక్షకులు బీ శ్రీనివాస్ టీ స్వప్న పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగ దశాబ్ది ఉత్సవాలు కార్యక్రమంలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం ఉదయం కామన్ యోగా ప్రోటోకాల్ పై జిల్లా అధికారులు, సిబ్బందికి ఆయుష్ యునాని డిస్పెన్సరీ యోగా శిక్షకులు బి శ్రీనివాస్ టి స్వప్న యోగ ఆసనాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యోగా ఆసనాలు, ప్రాణాయామం ముద్రలు ధ్యానము తదితర అంశాలపై వివరిస్తూ..చేయించారుప్రతి రోజు యోగా చేయడం వలన కలిగే లాభాలు, ఆరోగ్యం ఆనందం ఎలా పొందవచ్చు వంటి వివరాలు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు , సిబ్బంది, కలెక్టరేట్ కార్యాలయ ఏవో రామ్ రెడ్డి, ఆయుష్ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ శశి ప్రభ, డాక్టర్ సౌమిని, డాక్టర్ శ్వేత, డాక్టర్ స్వరూప ,డాక్టర్ కళ్యాణి, డీపీఎం తిరుపతి ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో డిగ్రీ అడ్మిషన్ల గడువు పొడిగింపు

తెలంగాణలో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న 'డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్-తెలంగాణ' (దోస్త్) మూడో విడత రిజిస్ట్రేషన్ల గడువును పొడిగిస్తూ రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర్ణయం తీసుకుంది. విద్యార్థులు మరియు డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్ల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు మండలి గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. పొడిగించిన గడువు ప్రకారం, అభ్యర్థులు ఈ నెల 25వ తేదీ వరకు మూడో విడత దోస్త్ రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చు. అదేవిధంగా, ఆన్‌లైన్‌లో వెబ్ ఆప్షన్లను నమోదు చేసుకునేందుకు కూడా జూన్ 25వ తేదీ వరకు అవకాశం కల్పించారు. ఈ మేరకు ఉన్నత విద్యామండలి సంబంధిత ఉత్తర్వులను జారీ చేసింది.

# స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులను వేధిస్తున్నారు





**- నెక్కొండ మండలంలో పోలీస్ స్టేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు సెటిల్మెంట్ అడ్డగా మారింది**
**- మండలంలో అభివృద్ధి కన్నా అక్రమార్జన కోసమే కాంగ్రెస్ నాయకత్వం పనిచేస్తుంది**
**- రైతుల కోసం నర్సంపేట నియోజకవర్గంలో ప్రత్యేకంగా నేను తీసుకొచ్చిన వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని కొనసాగించలేని ఎమ్మెల్యే**
**- ఓట్లకు వచ్చే ముందు రైతులకు ప్రజలకు ఏమి లబ్ధి చేకూర్చుండో కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలి**
**- నెక్కొండ మండలాన్ని అత్యధిక నిధులతో అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీ కె దక్కుతుంది**
**- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

నర్సంపేట జూన్ 19 తెలంగాణ పత్రిక బిఆర్ఎస్ పార్టీ నెక్కొండ మండల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం మండల కేంద్రంలో నిర్వహించినారు...ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి .ఈ సందర్భంగా మాట్లాడుతూ..స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులను వేధిస్తున్నారు ...పోలీసులను అడ్డుపెట్టుకొని బిఆర్ఎస్ పార్టీ ప్రధాన నాయకుల పైన అక్రమ కేసులు, రౌడీ షీట్లు బనాయిస్తున్నారు..నెక్కొండ మండలంలోని పోలీస్ స్టేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు సెటిల్మెంట్ అడ్డాగా మారింది...నెక్కొండ మండలంలో అభివృద్ధి కన్నా అక్రమార్జన కోసమే కాంగ్రెస్ నాయకత్వం పని చేస్తుంది....కాంగ్రెస్ పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతున్న అధికారులను వదిలిపెట్టం..పోలీసుల అక్రమాలపైనా, వేధింపులపైన ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం.నేను శాసనసభ్యునిగా నెక్కొండ మండలంలోని ప్రధాన వాగుల పైన కోట్లాది రూపాయల నిధులతో బ్రిడ్జిలను చెక్ డ్యాములు,బీటీ రోడ్లను మంజూరు చేసాను..బ్రిడ్జిలను బీటీ రోడ్లను చెక్ డ్యాములను సిసి రోడ్లను కమిషన్ల కోసం కాంగ్రెస్ నాయకులు అమ్ముకుంటున్నారు..నెక్కొండ మండలాన్ని అత్యధిక నీధులతో అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే..గతంలో గెలిచిన శాసనసభ్యులు, ప్రభుత్వాల కన్నా అత్యధిక నీధులు నెక్కొండకు నేనే తీసుకువచ్చాను..రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నెక్కొండ మండలంలో మెజార్టీ స్థానాలలో గెలుస్తుంది..ఎన్నికలు ఎప్పుడు వచ్చిన నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి....అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టో 6 గ్యారంటీలు 420 హామీల పైన నిలదీయాలి...స్థానిక సంస్థల ఎన్నికలలో ఓట్ల కోసమే రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు..రైతు భరోసాను ఎన్నికల భరోసాగా మార్చారు రుణమాఫీ పూర్తిగా జరగలేదు..ప్రతి మహిళకు, వృద్ధులకు, రైతులకు బాకీ పడ్డ డబ్బులు చెల్లించిన తరువాతనే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటు అడగాలి....కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమంలో, అభివృద్ధిలో నెక్కొండ మండలం ముందు వరుసలో నిలిచింది..గెలిచిన ఎమ్మెల్యేకు నెక్కొండ మండల, గ్రామాల ,తండాల అభివృద్ధి పైన విజన్ లేదు కాంగ్రెస్ ప్రభుత్వంలో గత 18 నెలలుగా అభివృద్ధి నిలిచిపోయింది..తండాలకు మంజూరైన బీటీ రోడ్లను, సీసీ రోడ్లను మహిళా సంఘాల భవనాలను, కమ్యూనిటీ హాల్స్ ను,సెంట్రల్ లైటింగ్ పనులను రద్దు చేశారు...బిఆర్ఎస్ పార్టీ ,కెసిఆర్ నాయకత్వంలో నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండలంలో గ్రామాలలో తండాలలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలి....రైతుల కోసం నర్సంపేట నియోజకవర్గనికి ప్రత్యేకంగా నేను తీసుకొచ్చిన వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని కొనసాగించలేనీ దద్దమ్మలు కాంగ్రెస్ నాయకులు...నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించినా..అమలు కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది ,రేవంత్ సర్కార్ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది..నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అంకిత భావంతో పనిచేస్తున్నారు వారికి నా అభినందనలు, కృతజ్ఞతలు.మెడికల్ కళాశాల స్థల దాత దొడ్డ మోహన్ రావు మృతి పట్ల మౌనం పాటించి నివలర్పించిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు...ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, పిఎసిఎస్ చైర్మన్, మాజీ ఎంపీపీ మాజీ జెడ్పిటిసి, క్లస్టర్ బాధ్యులు, మండల పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు సర్పంచ్లు , ఎంపిటీసీ లు, సొసైటీ డైరెక్టర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా, యూత్ కమిటీ బాధ్యులు, సోషల్ మీడియా ఇన్చార్జిలు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రైవేటు స్కూళ్లలో దోపిడీ.. పాఠశాలల్లో జోరుగా పుస్తకాలు, యూనిఫామ్ విక్రయాలు

**-నారాయణ పాఠశాల ముందు వామపక్ష విద్యార్థి సంఘాల ధర్నా.**





తెలంగాణ పత్రిక , మంచిర్యాల స్టాఫర్ , జూన్ 19:ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల్లో నోట్ పుస్తకాలు, యూనిఫామ్‌లు అమ్మవద్దని తీసుకువచ్చిన జీవోను దిక్కరించి అమ్మకాలు సాగిస్తున్న మంచిర్యాల లోని కాలేజీ రోడ్ ఉన్న నారాయణ పాఠశాల ముందు వామపక్ష విద్యార్థి సంఘాలు ధర్నా నిర్వహించారు. పుస్తకాలు టై, బెల్ట్, షూ పేర్లతో 5000 నుండి 15000 వరకు విద్యార్థి తల్లిదండ్రులను మభ్యపెడుతూ వసూలు చేస్తున్నారాని, అంతేకాకుండా అడ్మిషన్ల పేరుతోటి లక్షల రూపాయలు ఫీజులు తీసుకోవటం జరుగుతుంది అని అన్నారు .ఈ సమస్యపై వామపక్ష విద్యార్థి సంఘాలు నారాయణ పాఠశాల యందు ధర్నా చేయగా మంచిర్యాల విద్యాశాఖ అధికారి ఎం ఈ ఓ వచ్చి నామమాత్రంగా చుట్టం చూపుగా వచ్చి వెళ్లడం జరిగిందని. ఈరోజు విద్యాశాఖ అధికారులు కేవలం కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలకు కొమ్ముకాస్తున్నారని కాబట్టి తక్షణమే దీనిపై కలెక్టర్ స్పందించి సంబంధిత విద్యాశాఖ అధికారులు, డి ఇ ఓ ఈ ని జిల్లా నుండి తరలించాలని వారి పైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రులను మభ్యపెడుతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి ఎం ఆర్ పి ధర లేనటువంటి పుస్తకాలు అమ్ముతున్న నారాయణ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నామన్నారు . లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహించి సెక్రటేరియట్ కార్యాలయంలో విద్యాశాఖ అధికారులపై ఫిర్యాదు చేస్తామని డిమాండ్ చేస్తున్నాం. అంతేకాకుండా మా దృష్టికి వచ్చిన ఏ ఒక్క పాఠశాలను కూడా ఇదే తరహా ఉద్యమాలు చేస్తామని డిమాండ్ చేస్తున్నాము . ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీకాంత్,ఏ ఐ ఎస్ బి జిల్లా కార్యదర్శి సన్నీ గౌడ్,యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి, జిల్లా నాయకులు పి డి ఎస్ యు పి.సికిందర్,ఏ ఐ ఎస్ బి సుమన్, యు ఎస్ ఎఫ్ ఐ మనిచరణ్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రెవెన్యూ సదస్సులు

**-కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**
**- మెండోరా తహసీల్ కార్యాలయం సందర్శన**





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 19: భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని కలెక్టర్ టి . వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. జక్రాన్పల్లి మండలం కేష్పల్లి లో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సును కలెక్టర్ సందర్శించారు. అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను ఆరా తీశారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు రాయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సాంకేతిక అంశాలను జాగ్రత్తగా గమనించాలని, సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులలో పొందుపర్చాలని అన్నారు. ఎలాంటి వివాదాలు లేని తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. సదస్సులలో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. ఒకవేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తుదారుడికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్ధమయ్యే రీతిలో తెలియజేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తుదారులను పదేపదే తిప్పుకోకూడదని, సదస్సులో అర్జీలు అందించేందుకు వచ్చే వారితో సున్నితంగా వ్యవహరించాలని రెవెన్యూ బృందాలకు హితవు పలికారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని సూచించారు. ఈ రెవెన్యూ సదస్సులు ముగిసిన మీదట క్షేత్రస్థాయిలో విచారణ జరపాల్సి ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా చూడాలన్నారు. అర్హులైన వారికి పూర్తి న్యాయం జరిగేలా సానుకూల దృక్పథంతో పని చేయాలని, అప్పుడే భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణకు సార్ధకత చేకూరి, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని కలెక్టర్ అన్నారుమెండోరా తహసీల్ కార్యాలయం సందర్శన అనంతరం కలెక్టర్ మెండోరా తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద మెండోరా మండలంలోని ఎనిమిది గ్రామాలలో రెవెన్యూ సదస్సుల ద్వారా సేకరించిన దరఖాస్తులను పరిష్కరిస్తున్న తీరును కలెక్టర్ అడిగి తెలుసుకుని, రికార్డులను పరిశీలించారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులలో దరఖాస్తులు అందించే అవకాశం లభించని వారి నుంచి కూడా భూ సమస్యలపై దరఖాస్తులు తీసుకోవాలని, అన్ని అర్జీలు పరిష్కరించిన మీదట భూ సంబంధిత సమస్యలు మళ్లీ తెర పైకి రాకూడదని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, తహసీల్దార్లు కిరణ్మయి, సంతోష్ రెడ్డి, సంబంధిత రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# .ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



కోరుట్ల(తెలంగాణ పత్రిక)జూన్ 19.మెట్ పల్లి పట్టణంలోని జువ్వాడి భవన్ లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ఆధ్వర్యంలోరాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలుమెట్ పల్లి పట్టణ జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్ లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ జన్మదిన వేడుకలను నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుణ్ణి వేడుకుంటున్నట్లు తెలిపారు అలాగే రాబోయే రోజుల్లో మరిన్నీ ఉన్నత పదవులను అదిరోయించాలి కోరుకుంటున్నానన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



యాచారం జూన్ 19 (తెలంగాణ పత్రిక):-యాచారం మండలం మాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని గురువారం రోజు మర్యాదపూర్వకంగా కలిశారు.మాల్ గ్రామపంచాయతీ పరిధిలో దాదాపు కోటి రూపాయల నిధులతో సీసీ రోడ్లు,అండర్ డ్రైనేజీ పనులకు సంతకు సంబంధించి జాగ కోసం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపనలు చేయనున్నారు.ఈ యొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచి పడకంటి కవిత శేఖర్ గౌడ్,చిన్నోళ్ల పద్మ జాంగీర్,ఎంపీటీసీ అరవింద్ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లిక్కి రాజారెడ్డి,మాస బాల్ రాజు,ఉప సర్పంచ్ గెనమాని గోపాల్,గ్రామ శాఖ అధ్యక్షులు గుడుగుంట్ల రమేష్,గిరి గాలయ్య పాల్గొన్నారు.

# భూములు కోల్పోతున్నామని రోడ్డుపై బైఠాయించిన రైతులు..!



**- రిజర్వాయర్ సబ్ కాలువలు మాకొద్దు..!!**

హుస్నాబాద్ ప్రతినిధి జూన్ 19 (తెలంగాణ పత్రిక)గౌరవెల్లి రిజర్వాయర్ పనులలో భాగంగా సబ్ కాలువల కోసం అధికారులు తమ విలువైన భూములను ఇవ్వాలని కోరుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ రైతులు ఆర్డీవో కార్యాలయానికి వెళ్లే రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. హుస్నాబాద్ మండలం బల్లునాయక్ తండ, మిర్జాపూర్ ,గొల్లపల్లి, పంగరామయ్యపల్లి ,గ్రామాలకు చెందిన రైతులు గౌరవెల్లి రిజర్వాయర్ సబ్ కాలువల పనులను వెంటనే నిలిపివేయాలని సబ్ కాలువల నిర్మాణం చేపట్టదని అసలు మాకు కాలువలు వద్దని కాలువల ద్వారా మా విలువైన భూములు కోల్పోతున్నామని, ఆవేదన వ్యక్తం చేశారు. బీడు భూముల్లోకి కాలువల పనులను చేపట్టాలని వారు డిమాండ్ చేశారు విషయం తెలుసుకున్న హుస్నాబాద్ ఏసిపి సదానందం రైతులకు నచ్చజెప్పి ధర్నా కార్యక్రమాన్ని విరమింపచేశారు అనంతరం ఆర్డిఓ కార్యాలయ సిబ్బందికి రైతులు వినతి పత్రం అందించారు.



# ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి

**- రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలను విక్రయించే వారిపై ఉక్కుపాదం**
**- జిల్లా ఎస్పీ కాంతిలాల్పాటిల్**
**- నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపిఎస్**





తెలంగాణ పత్రిక (కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ):ఫోక్స్ ఎస్సీ ఎస్టీ కేసుల్లో పరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపిఎస్ జిల్లా పోలీస్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ.... ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ కేసులలో త్వరితగతిన ఇన్విస్టిగేషన్ పూర్తి చేయడంతో పాటు , బాధితులకు త్వరితగతిన కంపెన్సేషన్ (పరిహారం) వచ్చేలా చూడాలని అన్నారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ గస్తీ నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. వర్షాకాలంలో అధిక వర్షాలు సంభవించినపుడు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసే విధంగా ముందస్తుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో కాగజ్ నగర్ డిఎస్పి రామానుజం, డీసీఆర్బీ డిఎస్పీ విష్ణు మూర్తి , జిల్లాలోని సర్కిల్ ఇన్స్పెక్టర్స్,ఆర్.ఐ లు, సబ్ ఇన్స్పెక్టర్స్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బెంగళూరు విమాన ప్రమాదం బాధాకరం

**- మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ -**

కోదాడ : జూన్ 19 ( తెలంగాణ పత్రిక ప్రతినిది )ఇటీవల బెంగళూరు విమానాశ్రయంలో జరిగిన విమాన ప్రమాదం అత్యంత బాధాకరమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు.గురు వారం కోదాడ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కమిటీ సాధారణ 4 వ సమావేశం చైర్ పర్సన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి. నివాళులర్పించారు.అనంతరం మార్కెట్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని చైర్పర్సన్ విజ్ఞప్తి చేశారు.ఏళ్ల తరబడి పశువుల క్రయవిక్రయాలతో జీవనం సాగిస్తున్న పశువుల వ్యాపారస్తుల పొట్టకొట్ట వద్దని వ్యాపారస్తులను కొంతమంది కావాలని బజరంగ్దళ్ పేరుతో భయపెట్టి వాహనాలు ఆపి పోలీసులకు సమాచారం ఇచ్చి వాహనాలు పట్టించి రసీదులు ఉన్నప్పటికీ అక్రమ కేసులు పెట్టిస్తున్నారని లక్షల రూపాయల పెట్టి దూర ప్రాంతాల నుండి కొనుగోలు చేసిన పశువులను గోశాలలకు తరలిస్తున్నారని దానివల్ల చాలామంది గంగిరెద్దుల కుటుంబాలకు చెందినవారు రోడ్డున పడతారని వ్యాపారస్తులు రాక వ్యాపారం లేక సంత నడవక అభివృద్ధి చెందదని వారు తెలిపారు.కోదాడ సంత నుండి వచ్చే వాహనాలు మాత్రమే అడ్డగించటం జరుగుతుందని పలువురు రైతులు,గంగిరెద్దుల వ్యాపారస్తులు చైర్మన్ దృష్టికి తీసుకురావడంతో సమస్యను మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకువెళ్తావని హామీ ఇచ్చారు.మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి తోనే నియోజకవర్గలకు అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్ పర్సన్ తిరుపతమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్ బషీర్,గ్రేడ్ వన్ సెక్రటరీ రాహుల్ ,డైరెక్టర్లు వీరబాబు,మల్లు వెంకట్ రెడ్డి,చింతకుంట్ల సూర్యం,అభిరామ్,అమర్ సింగ్,నాగవేణు,శ్రీనివాస్,మణెమ్మ,వెంకటేశ్వర్లు,శ్రీను,నర్సిరెడ్డి,అకౌంటెంట్ శ్రీను,సూపర్వైజర్ రంజిత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.





# డబుల్ బెడ్ రూమ్ లు గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలి

**- తెలంగాణ బహుళ జన బీడి కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ముద్రకోల ఆంజనేయులు**






గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 19రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట్ మండల కేంద్రంలోనీ డబుల్ బెడ్ రూమ్ లు 38 నిల్వ ఉండగా వాటిని గ్రామ పంచాయతీ ద్వారా ఎంపిక చెయ్యాలనీ గురువారం రోజున గంభీరావుపేట తాహిసిల్దార్ కి తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ముద్రకోల ఆంజనేయులు వినతి పత్రం అందించారు అనంతరం ఆయన మాట్లాడుతూడబుల్ బెడ్ రూమ్ లు రాని నిరుపేద బాధితులు ఆందోళన చెందుతున్నారు. గతంలొ తహసిల్దార్ కలెక్టర్ కి ఎన్నోసార్లు వినతి పత్రాలు ఇచ్చిన సందర్భంలో పంచాయతీ పాలకవర్గం లేనిది డబుల్ బెడ్ రూమ్ లు ఎంపిక తీర్మాణం చేయరాదు రీ సర్వే చేయరాదు అంటూ ఆనాడు ఉన్నటువంటి అధికారులు స్పష్టంగా చెప్పడం జరిగినది ఇప్పుడు ఆకస్మాత్తుగా అధికారులు వచ్చి డబుల్ బెడ్ రూమ్ లో సర్వే చేయడం ఇది ఎంతవరకు న్యాయమని బాధితులు వేడుకుంటున్నారు గత ప్రభుత్వం టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులు చెప్పిన మాట గతంలో పంపిణీ చేసినటువంటి డబుల్ బెడ్ రూమ్ లు రీ సర్వే చేయాలన ఇప్పుడు ఉన్నటువంటి మంత్రులకు కలెక్టర్లకు పత్రికాల ద్వారా తెలియజేసినటువంటికాంగ్రెస్ నాయకులు మాట ఇప్పుడు ఏమైందని బాధితులు అడుగుతున్నారుపంచాయతీ పాలకవర్గం తీర్మానం లేకుండా డబుల్ బెడ్ రూమ్ లో పంపిణీ ఏ రకంగా చేస్తారనేది బాధితుల ఆవేదన ఇప్పటికైనా గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని తహసిల్దార్ కి వినతి పత్రం అందించడం జరిగింది దానికి సానుకూలంగా స్పందించిన తహసిల్దార్ గతంలో మాట ఇచ్చిన ప్రకారం గ్రామ సభ ద్వారానే ఎంపిక చేస్తానాని హామీ ఇచ్చారని ఆంజనేయులు తెలిపారు ఈ వినతి పత్రం కార్యక్రమంలో మహిళల తో పాటు ఇతరులు పాల్గొన్నారు తెలియజేసినారు ..ఈ కార్యక్రమంలొ ముద్రకొల ఆంజనేయులు తో పాటు బాధితులు. గోగు పోషవ్వ,కర్నాల భారతమ్మ. ముద్రకొల మంజుల. కట్ట లక్ష్మి. కావేటి శ్యామల. గౌసియా బేగం. షేమీమ్. జగ సుజాత.పుష్పలత. ఇరవేణి మౌనిక. దేవవ్వ.దశర్థం. చిరంజీవి. తదితరులు బాధితులు పాల్గొన్నారు

# అర్హులైన వారికి పూర్తి న్యాయం జరిగేలా పని చేయాలి

**- రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 19 (తెలంగాణ పత్రిక)అర్హులైన వారికి పూర్తి న్యాయం జరిగేలా సానుకూల దృక్పథంతో పని చేయాలని,అప్పుడే భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణకు సార్ధకత చేకూరి,భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి అన్నారు.గురువారం రోజు మినీ మీటింగ్ హాల్ లో రెవిన్యూ డివిజనల్ అధికారులు,అన్ని మండలాల తాసిల్దార్లతో రెవెన్యూ సదస్సులో ఎన్ని దరఖాస్తులు వచ్చాయని వాటిలో ఎన్ని పరిష్కరించారని మండలాల వారిగా సమీక్షిస్తూ వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేసి తద్వారా నోటీసులు జారీ చేయాలన్నారు.దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ,భూ సంబంధిత సమస్యల మార్పులు చేర్పులు తదితర భూ సమస్యలు పరిష్కరించుట కొరకు పాత ధ్రువపత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.సంబంధిత పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని సూచించారు.ఈ రెవెన్యూ సదస్సులు ముగియున్నందున క్షేత్రస్థాయిలో విచారణ జరపాల్సి ఉంటుందని,దీనిని దృష్టిలో పెట్టుకొని వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలన్నారు.సమావేశంలో భువనగిరి రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణారెడ్డి,చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి,అన్ని మండలాల తహసిల్దార్ లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ను కలిసి పటాన్చెరు రైతులకు రైతు భరోసా నిధులను విడుదల చేయాలని విజ్ఞప్తి



పటాన్చెరు జూన్ 19(తెలంగాణ పత్రిక)పటాన్చెరు నియోజకవర్గం లోని రైతులు వ్యవసాయాన్ని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా నిధులు పటాన్చెరు నియోజకవర్గంలోని రైతులకు జమ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. తక్షణమే నిధులు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని పటాన్చెరు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ కలిసి వినతి పత్రం అందచేశారు మూడు రోజుల క్రితం రాష్ట్రవ్యాప్తంగా రైతులందరికీ రైతు భరోసా నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు ప్రకటించిన నేపథ్యంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని 27,120 మంది రైతులకు నిధులు జమ కాలేదన్న విషయం తెలియడంతో గురువారం ఉదయం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేశారు.. రైతు భరోసా నిధులు జమ కాకపోవడంతో వ్యవసాయ పనులు ప్రారంభించడం కష్టతరంగా మారిందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాలు ఉండగా.. కేవలం గుమ్మడిదల మండల రైతులకు మాత్రమే నిధులు జమ అయ్యాయని తెలిపారు. మిగిలిన రామచంద్రపురం, అమీన్పూర్, పటాన్చెరు, జిన్నారం మండలాల పరిధిలోని 27,120 మంది రైతులు 43,302 ఎకరాల్లో వ్యవసాయం సాగు చేస్తున్నారని.. వీరందరికీ తొలి విడత రైతు భరోసా ద్వారా 12 కోట్ల 99 లక్షల రూపాయలు నిధులు విడుదల కావలసి ఉందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల అతి త్వరలో రైతులందరికీ రైతు భరోసా నిధులు అందజేస్తామని హామీ ఇచ్చారని కాటా శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ అంశంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా అందించే వరకు తాను అండగా ఉంటానని పటాన్చెరు రైతాంగానికి కాట శ్రీనివాస్ గౌడ్ హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ ద్వారా స్థలాలు ఇప్పిస్తానంటూ డబ్బులు తీసుకొని ప్రజలను మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

**- ఒక్కొక్కరి వద్ద లక్షన్నర తీసుకున్న నిందితుడు.**

**- ఇప్పటివరకు ఇతనిపై 7 కేసులు నమోదు**

**- అదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ- జూన్ 19 :-ప్రభుత్వం ద్వారా ఇళ్ల స్థలాలు ఇప్పిస్తానంటూ ప్రజల వద్ద డబ్బులు తీసుకొని మోసం చేసిన వ్యక్తి నిందితుడి అరెస్టు చేసినట్లు ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి పాత్రికా సమావేశంలో వివరాలను వెల్లడించారు. మహమ్మద్ తాజుద్దీన్..షాకీర్ ఖానాపూర్ నిర్మల్ జిల్లా కోర్టు నందు టైపిస్టు గా విధులు నిర్వర్తిస్తున్న వ్యక్తి. ఆదిలాబాద్ పట్టణంలో పదుల సంఖ్యలో బాధితులు ఒక్కొక్కరి వద్ద లక్షన్నర రూపాయలు తీసుకొని ప్రభుత్వ స్థలాలను పేరుతో సర్వేనెంబర్ 29/1లో ఇందిరమ్మ కాలనీ




ఖానాపూర్ శివారు నందు ఖాళీ ప్రదేశాలను చూపించి జిరాక్స్ నకిలీ పత్రాలను వారికి అందజేసి మోసం చేసిన సందర్భంలో ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో బాధితురాలు మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయబడిందని డిఎస్పి తెలిపారు. ఇతనిని ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ ద్వారా ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి బైంసా వద్ద అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఇతను పై గతంలో కూడా ఏడు కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ వ్యక్తి గతంలో సర్వేనెంబర్ 170 ప్రజలకు నకిలీ పత్రాలు చూపించి రిజిస్ట్రేషన్ చేసి ఇస్తాను అని చెప్పి మోసం చేసిన కేసులు నమోదు అయి ఉన్నాయని విషయాన్ని తెలిపారు. ప్రజలు గుడ్డిగా మోసగాళ్ల చేతిలో మోసపోకుండా ఉండాలని తెలిపారు. బాధితులు ఎక్కువ సంఖ్యలో ఉన్నందున ఇంకా తెలియని వారు ఇతని ద్వారా మోసపోయిన వారు జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ వన్ టౌన్ సీఐ బి సునీల్ కుమార్ పాల్గొన్నారు.

# భవిత కేంద్రంలో దివ్యాంగ బాలలకు ఉజ్వల భవిష్యత్తు







**- సామాన్య పిల్లలతో పోటీపడే విధంగా విద్యార్థులను తయారు చేయాలి**

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూన్ 19మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటుచేసిన భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో కలిసి ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో 25 సెంటర్లలో ఎక్కడ లేని విధంగా ఇంద్రభవనంలా చక్కటి వసతులతో ప్రత్యేక శ్రద్ధతో తీర్చి దిద్దిన మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. నల్గొండ జిల్లాలో 33 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.భవిత కేంద్రాల ద్వారా మానసిక వైకల్యం కలిగిన , విభిన్న సామర్థ్యాలు కలిగిన పిల్లలకు, మానసిక వైకల్యంతో బాధపడుతున్నా, జన్యుపరమైన లోపాల వల్ల కొంతమంది మానసిక వికలాంగులుగా జన్మిస్తే, మరికొందరు పుట్టిన తర్వాత వైకల్యం , మానసిక వైకల్యం, ఇతర వ్యాధులకు గురవుతున్నారని తెలిపారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన భవిత కేంద్రాల ద్వారా వారి మానసిక వైకల్యానికి చికిత్స అందించడంతో పాటు, వారిని సామాన్య ప్రజలతో పోటీపడేలా భవిత కేంద్రంలో విద్యార్థులను తీర్చిదిద్దాలని అన్నారు. భవిత కేంద్రంలో మానసిక వికలాంగుల వికలాంగతను దృష్టిలో ఉంచుకొని వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం, వారి ప్రత్యేక అవసరాలు దృష్టిలో పెట్టుకుని మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. గర్భధారణ సమయంలోనే కొన్ని లోపాలు ఉంటున్నాయని, మానసిక వైకల్యంతో పుట్టిన వారి మానసిక వికాసానికి చికిత్స చేయడం ఒక ఎత్తయితే, అసలు వారు ఇలాంటి మానసిక వైకల్యానికి గురి కాకుండా చూడాల్సిన బాధ్యత వైద్య ,శిశు సంక్షేమ శాఖల పై ఉందని అన్నారు. ఇందులో భాగంగా విద్యార్థి దశ నుండి విద్యార్థినులకు అన్ని విషయాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు తదుపరి విడతలో విద్యాశాఖ ద్వారా పెన్షన్లు ఇచ్చేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో బిక్షపతి, మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ ,ఎంపీడీవో శేషగిరి శర్మ, సూపరింటెంట్ కరుణాకర్,ఎంఈఓ లావూరి బాలు నాయక్, భవిత కేంద్ర సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ గంజాయి జోలికి వెళ్లొద్దు




**- డ్రగ్స్ గంజాయి విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు**

తెలంగాణ పత్రిక/కొల్చారం/కుల్చారం పోలీస్ స్టేషన్ లో గురువారం రోజు డ్రగ్స్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది అలాగే డ్రగ్స్ మహమ్మారి జోలికి పోకూడదని ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపారు మరియు ఎవరైనా గంజాయి గానీ మత్తు పదార్థాలు గానీ అమ్ముతే వెంటనే కొల్చారం పోలీస్ స్టేషన్ కు కొల్చారం ఎస్సైగాని పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేసి తెలియజేయాలని తెలిపారు .ఎవరైనా గంజాయి గానీ ఇతర మత్తు పదార్థాలు తీసుకున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని ఎస్ఐ గౌస్ తెలపడం జరిగింది . స్కూల్ కి వెళ్లి స్టూడెంట్స్ మరియు కాలేజీకి వెళ్లి స్టూడెంట్స్ గంజాయి గాని డ్రగ్స్ గాని ఇతర మత్తు పదార్థాలకు బానిస కాకూడదని వారి యొక్క వారి బంగారు భవిష్యత్తును పాడు చేసుకోకూడదని మరియు ఈ కార్యక్రమంలో కొల్చారం ఎస్సై మరియు ఎస్ఐ లక్ష్మి మరియు కానిస్టేబుల్ అశోక్ ,శంకర్ నాయక్ తదితరు పాల్గొన్నారు

# భూ సమస్యలు లేని మండలంగా తీర్చిదిద్దాలి

**- భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి 2025చట్టం..**

**- ముదిమాణిక్యం రెవెన్యూ సదస్సులో చైర్మన్ కంది తిరుపతిరెడ్డి..**

చిగురుమామిడి,జూన్19 (తెలంగాణ పత్రిక):రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతిలో భూ సమస్యలు లేని మండలంగా చిగురుమామిడి మండలాన్ని తీర్చిదిద్దాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి రెవిన్యూ అధికారులకు పిలుపునిచ్చారు. గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామంలో తహసిల్దార్ ముద్దసాని రమేష్ ఆధ్వర్యంలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చాలా ఏళ్లుగా భూ సమస్యలు పరిష్కారానికి నోచుకోక రైతులు రెవెన్యూ




కార్యాలయాల చుట్టూ తిరిగి విసిగిపోయారని,భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి చట్టం 2025ను తీసుకువచ్చిందని భూ సమస్యలు ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. రైతులకు ఎలాంటి భూ సమస్యలు ఉన్న రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని,దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని, రెవెన్యూ సదస్సుల అనంతరం మీ సేవల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తహసిల్దార్ సూచించారు.భూభారతి రెవెన్యూ సదస్సులు అనంతరం రైతులు ఇచ్చిన దరఖాస్తులను రెవెన్యూ బృందం సహకారంతో పూర్తిస్థాయిలో విచారణ జరిపి పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూతుబుద్దీన్,ఆర్ఐలు అరుణ్ కుమార్,తారా దేవి,మాజీ ఎంపిటిసి చీల లక్ష్మారెడ్డి,రైతులు పచ్చిమట్ల జగన్ గౌడ్,వంటకాల సంపత్ రెడ్డి,పచ్చిమట్ల లక్ష్మి,ముంజ ప్రకాష్ గౌడ్,బోయిని శ్రీనివాస్,మహమ్మద్ షాబుద్దీన్, పూల లచ్చిరెడ్డి, దొబ్బల బిక్షపతి,కాత తిరుపతి, పచ్చిమట్ల అజయ్ గౌడ్, పూదరి ఎల్ల గౌడ్, మహమ్మద్ రసూల్, కవ్వంపల్లి సంజీవ్, జిల్లెల రమేష్, నారాయణరెడ్డి,ఎండ్రా అనిల్, జేరిపోతుల వెంకట్ స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ బాక్స్ లను విదేశాలకు పంపిస్తారంటూ వార్తలు... కేంద్రం స్పందన

ఇటీవల ప్రమాదానికి గురైన ఏఐ171 విమానానికి చెందిన కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ (సివిఆర్), డిజిటల్ ఫ్లైట్ డేటా రికార్డర్ (డిఎఫ్‌డిఆర్)లను విశ్లేషణ కోసం విదేశాలకు పంపుతున్నట్లు వస్తున్న వార్తలపై కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ గురువారం స్పష్టత ఇచ్చింది. ఈ విషయంలో ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తేల్చి చెప్పింది.ప్రమాదానికి గురైన ఏఐ171 విమానం నుంచి సేకరించిన సివిఆర్/డిఎఫ్‌డిఆర్‌లను విశ్లేషణ కోసం విదేశాలకు పంపుతున్నట్లు కొన్ని మీడియా సంస్థల్లో వార్తలు వచ్చాయి. అయితే, ఈ ఫ్లైట్ రికార్డర్లను ఎక్కడ డీకోడ్ చేయాలనే దానిపై అన్ని సాంకేతిక, భద్రతాపరమైన అంశాలను క్షుణ్ణంగా అంచనా వేసిన తర్వాతే ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) నిర్ణయం తీసుకుంటుంది," అని మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది. ఇలాంటి సున్నితమైన విషయాలపై ఎలాంటి ఊహాగానాలకు తావివ్వవద్దని, దర్యాప్తు ప్రక్రియను నిబద్ధతతో, వృత్తి నైపుణ్యంతో కొనసాగేందుకు

# సైబర్ బాధితులకు తక్షణ పరిష్కారమే లక్ష్యంగా- సైబర్ వారియర్స్

**- జిల్లా పోలీసు కార్యాలయంలో సైబర్ వారియర్స్ కు సైబర్ నేరాలపై ప్రత్యేక శిక్షణ**

**-అడిషనల్ ఎస్పీ రమేష్**

తెలంగాణ పత్రిక,నల్లగొండ జూన్ 19:సైబర్ నేరాలకు గురైన బాదితులు తక్షణ పరిష్కారం అయ్యే విధంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్ లో శిక్షణ తరగతులు నిర్వహించారు.మారుతున్న కాలానుగుణంగా సైబర్ నేరగాళ్లు టెక్నాలజీని ఉపయోగించి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని,అడిషనల్ ఎస్పీ రమేష్ ,సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ల వారిగా నియమించిన సైబర్ వారియర్స్ కి జిల్లా లో జరుగుతున్న సైబర్ నేరాలు, ప్రజలు మోసపోతున్నారు తీరు, నమోదు అయిన కేసులలో ఫ్రీజ్ అయిన అమౌంట్, పోగొట్టుకున్న అమౌంట్ బాధితులకు తిరిగి అందజేసేందుకు తీసుకునే చర్యలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ డీఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే






లింకులు,మెసేజ్ లు క్లిక్ చేయకూడని, నకిలీ వెబ్ సైట్ల ద్వారా అమాయకులను నమ్మించి వారి వద్ద నుంచి డబ్బులు లాగేస్తున్నారు, అంతే కాకుండా వైద్య సహాయం,పేరు పొందిన కంపెనీలలో ఉద్యోగాల పేరుతో సులభంగా నమ్మే మోసాలను ఎంచుకొని మోసాలు చేస్తున్నారు అని అన్నారు. లోన్ యాప్ అంటూ సులభంగా లోన్ లు ఇస్తూ అధిక వడ్డీలు వసూలు చేస్తూ మీ యొక్క డేటా మొత్తం తమ అధీనం లోకి తీసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారు, కాబట్టి ఎవరు అలాంటి యాప్ లను డౌన్లోడ్ చేయకూడదు అన్నారు. ఈ మద్య కాలంలో మోసపూరితమైన ఆన్ లైన్ యాప్ లలో అధిక వడ్డీ ఆశా చూపి, పెట్టుబడికి రెట్టిపు సొమ్ము వస్తాయని అనేక మంది అమాయకులని మోసం చేస్తున్న కేసులు చాలా నమోదు అవుతున్నాయి అని,జిల్లా ప్రజలు ఇలాంటి అన్ లైన్ యాప్ లలో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దు అని, ఎవరైనా ఇలాంటి మోసాలకు గురి అయితే వెంటెనే సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించాలని లేని యెడల హెల్ప్ లైన్ నంబర్ 1930 కానీ ఎన్సిపిఆర్ పోర్టల్ (%షషష.ఎఎవతీఎతీఅఎవ.ౌశీజ.ఱఅ%) లో పిర్యాదు చేయగలరని అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తిప్పలు




**- ఒక్కో లబ్ధిదారుడిపై 2 లక్షల అదనపు భారం**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్, 19)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ఇసుక లేక నిలిచిపోతున్నాయని,దీన్ని ఆసరా చేసుకొని దళారులు అధిక ధరలకు ఇసుకను,బెందడి,మొరం,ఇష్టారీతిన విక్రయిస్తున్న అక్రమదారులపై చర్యలు తీసుకోవాలని ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు,ఇళ్లు లేకుండా స్థలం ఉన్న వారికి ఇందిరమ్మ పథకంలో ఇళ్లను మంజూరుచేసి నిర్మాణాలకు రూ.5లక్షలు మంజూరు చేయడంతో విలాసాగర్ గ్రామంలో 72 పైచిలుకు ఇళ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, అనుమతుల పత్రాలను అందించారు,ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఓకేసారి నిర్మాణాలను ప్రారంభించడంతో విలాసాగర్ గ్రామంలో ఇసుక కొరత ఏర్పడుతుంది,,ఇసుక లేక నిర్మాణాలు నిలిచిపోయాయి,దీనిని అసరగా చేసుకున్న దళారులు ఇసుకను అక్రమంగా తరలించేందుకు అక్రమదారులు ఇసుక ట్రాక్టర్‌కు 3వేల రూపాయల నుంచి 4 వేల రూపాయల వరకు పెంచడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు,జిల్లా కలెక్టర్ స్పందించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఉచితంగా ఇసుకను సరఫరా చేయడంతో పాటు వారంలో మూడు రోజులు ఇసుక వేబిల్ కు అనుమతులు ఇవ్వాలని,అలాగే ఇసుకను,ఇళ్లకు కావలసిన బెందడి,కంకర,ఇటుక,అధిక ధరలకు విక్రయిస్తున్న అక్రమదారులపై కలెక్టర్,మండల అధికారులు తక్షణం స్పందించాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కోరుతున్నారు

# క్రీడా పాఠశాలలో 4వ తరగతి ప్రవేశానికి విద్యార్థిని,విద్యార్థుల ఎంపిక పూర్తి



బోయినపల్లి(తెలంగాణ పత్రిక, జూన్, 19) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హకీంపేట,కరీంనగర్,ఆదిలాబాద్ క్రీడా పాఠశాలలో చేరుటకై 2025–2026 విద్యా సంవత్సరం నకు గాను 4వ తరగతి ప్రవేశానికి విద్యార్థిని,విద్యార్థుల ఎంపిక నిమిత్తం ఈ రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సింగపూర్ లో పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇట్టి పోటి పరీక్షలకు బాలురు (07) బాలికలు (01) మొత్తం 08 మంది హజరు అయినారు. వీరికి పరీక్షలు నిర్వహించి జిల్లా స్దాయి పోటీ పరిక్షలకు పంపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎన్. శ్రావణ్ కుమార్ మరియు వివిధ పాఠశాలల పి.ఈ.టి.లు పాల్గోనడం జిరిగింది.



# శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నిత్యాన్నదానం కు దాతల విరాళం



వేములవాడ, జూన్,19, తెలంగాణ పత్రిక. న్యూ ఢిల్లీ లో ప్రస్తుతం నివాసముంటున్న బోయినపల్లి మండలం వరదవెల్లి వాస్తవ్యులైన పీచర శ్రీహర్ష, సుప్రీంకోర్టు అడ్వకేట్ కుటుంబ సమేతంగా స్నేహితులైన శ్రీ కృష్ణ కుమార్ తో కలిసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనం అనంతరం ఆలయ నిత్యాన్నదానం ట్రస్టు కు పీచర శ్రీహర్ష రూ. ఒక లక్ష. వారి స్నేహితులు మరొక సుప్రీంకోర్టు అడ్వకేట్ శ్రీ కృష్ణ, ఒక లక్ష రూపాయలు విరాళం గా పరిపాలన విభాగ సహాయ కార్యనిర్వహణాధికారి శ్రవణ్ కు అందజేశారు. మొత్తంగా రెండు లక్షల రూపాయలు వేములవాడ ఆలయ నిత్యన్నదానం ట్రస్టుకు అందజేశారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

**- పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలి**
**- ప్రభుత్వ ఆసుపత్రిలో బయట మందులు, పరీక్షలు రాయవద్దు**
**- వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డయేరియా నియంత్రణ పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి,ప్రతినిధి జూన్ 19 ( తెలంగాణ పత్రిక ) సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డయేరియా నియంత్రణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.5 సంవత్సరాల లోపు పిల్లలకు డయేరియా నియంత్రణ పై తీసుకునే చర్యల గురించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు చిన్నప్పటి నుంచి వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కుని ఉండటం నువ్వంటే అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. డయేరియా నియంత్రణ పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు.రాబోయే 3 నెలల పాటు పారిశుధ్య నిర్వహణను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పారిశుధ్య కమిటీలలో వైద్య శాఖ సిబ్బంది భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఆశా కార్యకర్తల దగ్గర అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం గ్రామాలలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని, డ్రైనేజీలలో ఆయిల్ బాల్స్ వేయాలని అన్నారు. ప్రభుత్వ గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్ లలో ఒకరికి ఆరోగ్యం పాడైతే మిగిలిన పిల్లలకు కూడా త్వరగా వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున, వైజాగ్ అధికారులు వారి పరిధిలో ఉన్న హాస్టల్స్ ను రెగ్యులర్ గా విజిట్ చేయాలన్నారు.ప్రతి శుక్రవారం గ్రామంలో 30 ఇండ్లు తిరిగి పూర్తి స్థాయిలో డ్రై డే పాటించేలా చూడాలని, గ్రామాలలో రెగ్యులర్ గా ఫాగ్గింగ్ చేయాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు బయట మందులు, పరీక్షలు రాయడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. రామగుండం ప్రాంతంలో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరింత సమర్థవంతంగా వైద్య సేవలు అందించాలన్నారు. క్రిటికల్ కేసుల ను గోదావరిఖని జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేయాలన్నారు. ఎన్.సి.డి సర్వే ద్వారా షుగర్ బిపి ఉన్న ప్రజలను గుర్తించి వారికి ప్రతినెల మందులు అందించాలని, డయాబెటిస్ ను తేలికగా తీసుకుంటే వచ్చే నష్టాలను ప్రజలకు వివరించాలని అన్నారు. టీబి పేషెంట్ లకు ప్రతి నెలా మందులు, పౌష్టికాహారం కోసం స్వచ్ఛంద సంస్థల ద్వారా కిట్ లను అందించాలని జూన్ 25 నాటికి జిల్లాలోని అన్ని మండలాల్లో ఆర్.ఎం.ఓ లు సీజనల్ వ్యాధులకు అందించాల్సిన వైద్యం పట్ల సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రులలో అనుమతులు లేకుండా వైద్యులు, నర్సు, ఏఎన్ఏం గైర్హాజరు కావడానికి వీలు లేదన్నారు. విధులకు సకాలంలో హాజరు కావాలని, సమయ పాలన పాటించాలన్నారు.వైద్యశాఖ అధికారులు స్థానిక సంస్థల అధికారులతో సమన్వయం చేసుకుంటూ గతంలో అధికంగా కేసులు వచ్చిన ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు రహిత జిల్లాగా పెద్దపల్లి తీర్చిదిద్దాలి

**- గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టం పకడ్బందీగా అమలు**
**- ఆపరేషన్ ముస్కాన్ క్రింద రెస్క్యూ చేసిన పిల్లలకు సరైన పునరావాసం కల్పించాలి**
**- బాలల హక్కుల సంరక్షణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఎం చందన**





పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 19 ( తెలంగాణ పత్రిక ) మార్చి 2026 నాటికి బాల్య వివాహాలు రహిత జిల్లాగా పెద్దపల్లి ప్రకటించాలని, ఆ దిశగా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఎం.చందన తెలిపారు.గురువారం రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఎం.చందన సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బాలల హక్కుల సంరక్షణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు ద్వారా నడుస్తున్న అంగన్వాడీ కేంద్రాల నుంచి గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అమలు చేస్తున్న ఆరోగ్య లక్ష్మి పథకం, 6 సంవత్సరాల లోపు పిల్లలకు అందించే పౌష్టికాహారం, పూర్వ ప్రాథమిక విద్య తదితర అంశాలను అధికారులు వివరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఎం.చందన మాట్లాడుతూజిల్లాలో బాల్య వివాహాలను నివారించేందుకు పెద్దపెల్లి జిల్లాలో అధికారులు అద్భుతంగా పని చేస్తున్నారని,మార్చి 2026 నాటికి బాల్య వివాహాలు రహిత జిల్లాగా పెద్దపల్లి ప్రకటించాలని, ఆ దిశగా అధికారులు కృషి చేయాలని .గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టం జిల్లాలో పకడ్బందిగా అమలు చేయాలని, ఎక్కడా కూడా లింగ నిర్ధారణ పరీక్షలు జరగడానికి వీలు లేదని, ప్రజలలో అవగాహన కల్పించడంతో పాటు స్కానింగ్ సెంటర్ల పై గట్టి నిఘా పెట్టాలని ఆదేశించారు.ప్రతి గ్రామంలో బాలల హక్కుల పై ప్రజలకు అవగాహన కల్పించాలని, పంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతను అధికారులు నిరంతరం తనిఖీ చేస్తూ పిల్లలకు మంచి రుచికరమైన పౌష్టికాహారం నాణ్యతకు అందించేలాచూడాలన్నారు.ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం క్రింద బాల కార్మికుల పనిచేసే పిల్లలను గుర్తించి వారికి సరైన పునరావాసం కల్పించాలని అన్నారు.జిల్లాలో ఎక్కడా భిక్షాటనలో చిన్న పిల్లలు ఉండకుండా చూడాలని అన్నారు. తప్పి పోయిన పిల్లలను సోంత తల్లిదండ్రుల వద్దకు చేర్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.చిన్న పిల్లలకు అనారోగ్య సమస్యలు ఉన్నవారికి అవసరమైన శస్త్ర చికిత్సలు పూర్తి చేయడం, వినికిడి లోపం ఉన్న పిల్లలకు యంత్రాలు అందించడం వంటి మంచి పనుల వివరాలతో ఇతర జిల్లాలకు మార్గదర్శకంగా ఉండేందుకు రిపోర్ట్ అందించాలన్నారు జిల్లాలో అనాథ పిల్లలు, సెమీ ఆర్ఫన్ పిల్లల వివరాలు సేకరించి ఎటువంటి ప్రవేశ పరీక్ష లేకుండా గురుకులాలో చేర్పించామని అధికారులు తెలిపారు. పిల్లల పై జరిగే అఘాయిత్యాల నివారణకు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో డిసిపి కరుణాకర్, జిల్లా సంక్షేమ అధికారి పి. వేణు గోపాల్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, ఎ సి పి, లు కృష్ణ, రమేష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోడెలను నిత్యం పర్యవేక్షిస్తూ.. సంరక్షించాలి

**- జిల్లా పశువైద్యాధికారి రవీందర్ రెడ్డి**
**- గోశాలలకు ఎంపిక చేసిన సిబ్బందికి అవగాహన సదస్సు**



రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జూన్ 19 వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన రెండు గోశాలలోని కోడెలను నూతనంగా ఎంపిక చేసిన సిబ్బంది వాటిని నిత్యం పర్యవేక్షిస్తూ సంరక్షించాలని జిల్లా పశు వైద్యాధికారి రవీందర్ రెడ్డి సూచించారు. వేములవాడలోని రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ గోశాల, ఆలయానికి సమీపంలోని కట్టకింద గోశాలలో పనిచేసేందుకు ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వారిలో నుంచి పలువురిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా పశు వైద్యాధికారి రవీందర్ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పనాధికారి రాఘవేందర్ గురువారం అవగాహన కల్పించారు. అనంతరం ఆయా గోశాలలో నియామకమైన సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పశువైద్యాధికారి శ్రీధర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కోడెలు, ఆవుల సంరక్షణపై వివరించారు. ప్రతి రోజు జీవాలకు పచ్చి గడ్డి, ఎండు గడ్డి, దాణా మూడు సార్లు ఇవ్వాల్సి ఉంటుందని, వాటికి నిత్యం పరిశుభ్రమైన నీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. జీవాలు ఉండే పరిసరాలు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. అలాగే వాటి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ గోశాలలోని పశువైద్యాధికారి దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. గోశాలలో పశువైద్యాధికారి, సహాయకులు, అటెండర్ తదితరు అందుబాటులో ఉంటారని వెల్లడించారు గోశాలలోని జీవాలకు సీజనల్ గా అన్ని టీకాలు వేసేలా చూసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క సిబ్బంది బాధ్యతగా తమ విధులు నిర్వర్తించి జీవాలను సంరక్షించాలని స్పష్టం చేశారు.

# భూ బారతి చట్టం రైతులకు ఒక సువర్ణ అవకాశం

**- రెవెన్యూ సదస్సులో మామడ తాసిల్దార్ శ్రీనివాస్ రావు వెల్లడి**

మామడ మండల:– రిపోర్టర్ జూన్ 19 తెలంగాణ పత్రికరెవెన్యూ సదస్సుల్లో భాగంగా గురువారం మామడ మండలంలోని కోరిటికల్ గ్రామంలో మామాడ మండల తాసిల్దార్ డి. శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని రైతులు ఎలాంటి భూ సమస్యలు, భూ తగాదాలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ర భూభారతి చట్టం ద్వారా రైతులు పెద్ద ఎత్తున తమ వినతి పత్రాలు ఎమ్మార్వో కి అందించి అనేక సమస్యలు చెప్పుకున్నారు, ఎమ్మార్వో కూడా తమ సమస్యలను పరిష్కరిస్తామని రైతులందరికి హామీ ఇస్తూ పిర్యాదులు స్వీకరించినారు, పిర్యాదులాన్నింటిని ఆన్లైన్ లో పాత పహాణి లలో తనిఖీ చేస్తూ రెవిన్యూ సదస్సు ప్రశాంత వాతావరణం లో కొనసాగించారు, ఈ యొక్క సదస్సు లో ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరుగుతలేవని పత్రిక మిత్రులకు వివరించినారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది సైద్ మహారాజ్ సుష్మిత్ కుమార్, రాజకళ, శిరీష,వరలక్ష్మి,బాలరాజు హారీష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.





## కేజీబీవీ జమ్మికుంట పాఠశాలలో నైట్ వాచ్ ఉమెన్ దరఖాస్తులు



హుజురాబాద్ జూన్ 19 (తెలంగాణ పత్రిక) కేజీబీవీ జమ్మికుంట పాఠశాలలో తాత్కాలిక పద్ధతిలో పనిచేయుటకు గాను నైట్ వాచ్ ఉమెన్ (మహిళ)కు దరఖాస్తులు కోరబడుతున్నాయి.అప్లై చేయుటకు క్రింది అర్హతలు కలిగి ఉండవలెను.10వ తరగతి ఉత్తీర్ణులు వయోపరిమితి 40 సంవత్సరాలు లోపు జమ్మికుంట మండల పరిధిలో వాస్తవ్యులు అయి ఉండవలెను.ఎక్కడైనా సెక్యూరిటీ ట్రైనింగ్ తీసుకొని ఉంటే అదనంగా ప్రాధాన్యత ఇవ్వబడును.దరఖాస్తు చేసుకునేవారు తేదీ 21.06. 2025 రోజు వరకు తగిన వివరాలతో ఎంఈఓ జమ్మికుంట కార్యాలయం నందు అప్లికేషన్ అందజేయగలరు.

## సిపిఎం సానుభూతి పరుడు హాకీం మృతి



తెలంగాణ పత్రిక :జూన్ 19 ఖమ్మం స్టాపర్/వైరా మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన సిపిఎం సానుభూతి పరుడు సయ్యద్.హాకీం(40) కిడ్నీలు పాడై మృతి చెందాడు. హాకీం మరణ వార్త తెలుసుకున్న సిపిఎం మండల కార్యాదర్శి బాణాల.శ్రీనివాస్ రావు, ఆ పార్టీ సీనియర్ నాయకులు, హాకీం పార్థీవ దేహాన్ని సందర్శించి,పార్టీ జండా కప్పి నివాళులు అర్పించారు. మృతుడు హాకీం గతంలో సిపిఎం గ్రామస్థాయి కార్యకర్తగా పనిచేశాడు. గత కొన్నేళ్లుగా పక్షవాతం,కిడ్నీల సమస్యతో బాధపడుతు,ఇంటి వద్దనే ఉంటు చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలోనే వ్యాది తీవ్రమై, చికిత్సకు తరలిస్తుండగా మృత్యువాత పడ్డాడు. హాకీం అంత్యక్రియలు పాలడుగు గ్రామంలో జరిగాయి ఈ కార్యక్రమం లో విశ్రాంత ఉపాధ్యాయులు వనమా.సత్యం, సిపిఎం గ్రామ శాఖ సభ్యులు ఎస్.కె.మౌలాలి, ఎస్.కె అబ్దుల్ రహెమాన్, ఎస్.కె.మజీద్ బి పాల్గొన్నారు

# రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ

**- కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**- జిల్లాలో 1,41,727 మంది రైతుల ఖాతాల్లో రూ.119 కోట్ల 42 లక్షల రైతు భరోసా నిధులు జమ**

**- ప్రభుత్వం విడుదల చేసిన రైతు భరోసా నిధులతో రైతుల్లో ఆనందం**

వరంగల్ జిల్లా జూన్ 19 తెలంగాణ పత్రిక రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ప్రాధాన్యత మరోసారి రైతు భరోసా నిధుల విడుదలతో వెల్లడైంది. కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ 2025 వానాకాలం లో సాగుకు సిద్ధమవుతున్న ఈ సమయంలో రైతులకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచేలా ప్రభుత్వం రైతు భరోసా నిధులను జమ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిధుల ద్వారా విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు అవసరాలకు సంబంధించి రైతులకు మద్దతు లభించనుండటంతో, చాలా మంది రైతులు ముందుగానే అవసరమైన వ్యవసాయ సామాగ్రిని సిద్ధం చేసుకుంటున్నారు. ఈ విధంగా సాగుకు ముందు పెట్టుబడి సాయంగా రైతులకు రైతు భరోసా నిధులు అందడం ఎంతో మేలు జరుగుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.రైతు భరోసా నిధుల విడుదల ద్వారా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలిపారు. సాగులో జాప్యం కాకుండా సకాలంలో సహాయం అందించడం అభినందనీయమని రైతులు పేర్కొన్నారు. రైతు అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కొనసాగిస్తున్న చర్యలు భవిష్యత్తులో వ్యవసాయాన్ని మరింత స్థిరంగా, లాభదాయకంగా మార్చనున్నాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే జిల్లా వ్యవసాయ అధికారి రాజమణి మాట్లాడుతూ జిల్లాలో 2025 సంవత్సరం వానాకాలం సీజన్ కు గానూ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయడం సోమవారం నుంచి ప్రారంభించింది. ఎకరానికి సంవత్సరం కు 12 వేల రూ. ల చొప్పున వానాకాలం 2025 సీజన్ కు 6 వేల రూ ల చొప్పున రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుంది.జిల్లాలో ఇప్పటి వరకు జూన్ 19 వ తేదీ ఉదయం 10 గంటల వరకు1,41,727 మంది రైతుల ఖాతాల్లో రూ.119 కోట్ల 42 లక్షల నిధులు విజయవంతంగా జమయ్యాయని జిల్లా వ్యవసాయ అధికారి రాజమణి తెలిపారు. వానాకాలం 2025 రైతు భరోసా నిధుల పంపిణీపై మండలాల వారీగా వివరాలు జూన్ 19 ఉదయం 10 గంటల వరకు జిల్లాలో వానాకాలం 2025కు సంబంధించిన రైతు భరోసా నిధుల పంపిణీ విజయవంతంగా కొనసాగుతోంది. మొత్తం 13 మండలాల నుంచి 1,65,184 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధిపొందేందుకు అర్హులుగా గుర్తించబడ్డారు. ఇందుకోసం 166 కోట్ల 45 లక్షల రూపాయల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడానికి చర్యలు తీసుకోగా, అందులో 148 కోట్ల 65 లక్షల 11 వేల 141 రూపాయలు ఖజానా ద్వారా పంపిణీకి సంబంధించి నమోదయ్యారు. కాగా ఇప్పటి వరకు 1,41,727 మంది రైతులకు 119 కోట్ల 42 లక్షల రూపాయల నిధులు విజయవంతంగా జమయ్యాయి.ఈ కార్యక్రమం రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమని, వ్యవసాయ అధికారులు బ్యాంకర్ల సమన్వయంతో ఈ పంపిణీ సమర్థవంతంగా కొనసాగుతోందని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు.

**చెన్నారావుపేట మండలంలో 10,286 మంది రైతులకు 8 కోట్ల 81 లక్షల రూ.లు.**

**దుగ్గొండి మండలంలో 13,491 మంది రైతులకు 10 కోట్ల 81 లక్షల రూ.లు.**

**ఖానాపూర్ మండలంలో 8072 మంది రైతులకు 7 కోట్ల 2 లక్షలు.**

**నల్లబెల్లి మండలంలో 12,213 మంది రైతులకు 10 కోట్ల 68 లక్షల రూ.లు.**

**నర్సంపేట మండలంలో 11,275 మంది రైతులకు 8 కోట్ల 16 లక్షల రూ.లు.**

**నెక్కొండ మండలంలో 13,538 మంది రైతులకు 11 కోట్ల**




**85 లక్షల రూ.లు.**

**గీసుగొండ మండలంలో 11,850 మంది రైతులకు 9 కోట్ల 58 లక్షల రూ.లు.**

**ఖిలా వరంగల్ మండలంలో 4355 మంది రైతులకు 2 కోట్ల 81 లక్షల రూ.లు.**

**పర్వతగిరి మండలంలో 12,487 మంది రైతులకు 11 కోట్ల 6 లక్షల రూ.లు.**

**రాయపర్తి మండలంలో 16,644 మంది రైతులకు 15 కోట్ల 61 లక్షల రూ.లు.**

**సంగె%శీ% మండలంలో 13,562 మంది రైతులకు 11 కోట్ల 49 లక్షల రూ.లు.**

**వరంగల్ మండలంలో 1565 మంది రైతులకు 1 కోట్ల 41 10 లక్షల రూ.లు.**

వర్ధన్నపేట మండలంలో 12,049 మంది రైతులకు 10 కోట్ల 43 లక్షల రూ.ల రైతు భరోసా నిధులు వారి ఖాతాలలో జమ కావడం జరిగిందని ఆమె తెలిపారు.ప్రారంభంలోనే పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం అందజేసిన ఈ నగదును జిల్లాలను రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలుకు వాడుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులు పూర్తి చేయాలి

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హైమావతి.**

**- బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలన.**

హుస్నాబాద్ ప్రతినిధి జూన్ 19 తెలంగాణ పత్రికహుస్నాబాద్ పట్టణంలో ఎల్లమ్మ చెరువు సుందరికరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశించారు .ఎల్లమ్మ చెరువు కట్ట పై జరుగుతున్న పనులను అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు పనులలో నాణ్యత లోపిస్తే అధికారులపై కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామని పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు అనంతరం హుస్నాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న



భోజన పథకాన్ని పరిశీలించారు మధ్యాహ్న భోజనంలో అనుసరిస్తున్న మెనూ పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వ



ఉపాధ్యాయులు కృషి చేయాలని విద్యార్థుల సంఖ్యను పెంచడానికి కృషి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో అధికారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## డా,పి.జితేందర్ ను సన్మానించిన టియుడబ్ల్యూజె(ఐజేయు)పాత్రికేయులు

కొడిమ్యాల : జూన్ 19.తెలంగాణ పత్రిక. .గిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన డాక్టర్ డా,,పర్లపల్లి.జితేందర్ ఎంబిబిఎస్ ఎమ్మెస్. కరీంనగర్ లోని ప్రభుత్వ ఆస్పత్రి వైద్య వృత్తిలో ఉంటూ పది సంవత్సరాలుగా చేస్తున్న వైద్య సేవలో అరువెయిల ఆపరేషన్లకు పైగా సర్జరీలు విజయవంతంగా పూర్తి చేసి ఎంతోమంది ప్రాణాలను కాపాడినందుకు గవర్నమెంట్ ఆసుపత్రి వారి తరఫున అత్యున్నత ఘనత కనబరిచిన సర్జన్ డాక్టర్ పి జితేందర్ జనరల్ సర్జన్ వైద్య సేవలు గుర్తించి హైదరాబాదులో సుమన్ టీవీ సంస్థ ఆధ్వర్యంలో ప్రకటించారు. వైద్య రంగంలో నిరూపమాన వైద్య సేవలు అందించినందుకు సుమన్ టీవీ చానల్ సంస్థ వారు గుర్తించి బెస్ట్ డాక్టర్ అవార్డు ఇచ్చిన సందర్భంగా కొడిమ్యాలలో ఐజేయు, టి డబ్ల్యూ జే. మండల శాఖ యూనియన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పర్లపెల్లి




జలంధర్, పాత్రికేయుల ఆధ్వర్యంలో డాక్టర్ పి. జితేందర్ ను ఘనంగా శాలువాతో సన్మాన కార్యక్రమం చేశారు.

## ఇచ్చోడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- జూన్ 19 : ప్రియతమ నేత, ప్రజా నాయకుడు భావి భారత ప్రధాని రాహుల్ గాంధీలి కి జన్మదిన వేడుకలు ఇచ్చోడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్లెం నారాయణరెడ్డి బోథ్ నియోజవర్గ మైనార్టీ చైర్మన్ ముస్తఫా అధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో%ఎ%ఇచ్చోడ మండల జనరల్ సెక్రెటరీ చోలే ప్రభాకర్, ఇచ్చోడ మండల్ యూత్ అధ్యక్షులు క్రాంతి కిరణ్, సీనియర్ నాయకులు అక్క పెల్లి లక్ష్మణ్, మజీద్ ఖాన్,శంకర్ పటేల్, షేక్ సాదిక్, షేక్ క్కుదుష్ , ప్రవీణ్ పటేల్, షేక్ జహీర్, షేక్ వహీద్ తదితరులు పాల్గొన్నారు.




## సహాయ ఉపకరణాల దరఖాస్తు గడువు పొడిగింపు

**- జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్**

తెలంగాణ పత్రిక, మంచిర్యాల స్టాఫర్ జూన్ 19:అర్హులైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు కొరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువును ఈ నెల 18వ తేదీ నుండి 27వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని జిల్లా మహిళ-శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ, తెలంగాణ వికలాంగుల సహాయక సమితి ద్వారా జిల్లాలోని ప్రతి దివ్యాంగుడికి సహాయ ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని, జిల్లాకు 45 రెట్రోఫిట్మెంట్ స్కూటీలు, 14 బ్యాటరీ వీల్ చైర్స్, 18 మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిళ్లు, 1 బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్, 5 హైబ్రిడ్ వీల్ చైర్లు, 14 ల్యాప్ టాప్స్ (డిగ్రీ విద్యార్థులకు), 7 ల్యాప్టాప్స్ (ఉన్నత సాంకేతిక విద్య), 22 టాబ్స్, 2 5జి స్మార్ట్ ఫోన్, 11 చేతి కర్రలు, 3 వీల్ చైర్లు, 1 చెవిటి మిషన్, 6 ట్రై సైకిల్లు, 6 వీల్ చైర్స్, 23 క్రచెస్, 2 చెవిటి మిషన్లు, 23 వాకింగ్ స్టిక్స్, 11



స్మార్ట్ కేన్స్, 11 ఎం. సి. ఆర్. చెప్పల్ మంజూరయ్యాయని తెలిపారు.అర్హత కలిగిన వికలాంగులు ఆన్లైన్లో %ఫ్ట్రజూం:7/స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర స్త్రశీజ.ఱఅ% లో ఈ నెల 27వ తేదీలోగా పూర్తి వివరాలతో జాగ్రత్తగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు హెల్ప్ లైన్ నం. 155326 లో సంప్రదించాలని, అర్హత గల దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మృతుని కుటుంబానికి లక్ష రూపాయల చెక్కు అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్,19)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన కుంటల హరీష్,మృతి చెందగా రెండు రోజుల క్రితం స్థానిక నాయకులతో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి రెండు రోజులలోగా మృతుని కుటుంబాన్ని ఆదుకుంటా అని ఎమ్మెల్యే మాట ఇవ్వడం జరిగింది ఇచ్చిన మాట ప్రకారం ఈ రోజు స్వయంగా వారి ఇంటికి వెళ్లి లక్ష రూపాయల (1,00,000/-)చెక్కును వారి కుటుంబానికి అందించిన చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు డా" మేడిపల్లి సత్యం,ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.




## పైడిగుమ్మల్ ప్రాథమిక కోన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమం

జహీరాబాద్ ప్రతినిధి జూన్ 19 (తెలంగాణ పత్రిక)జహీరాబాద్ నియోజకవర్గం లోని కోహీర్ మండలం పైడిగుమ్మల్ గ్రామం లో ప్రాథమికోన్నత పాఠశాల నందు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి కోహీర్ మండల విద్యాధికారి జాకీర్ హుస్సేన్ పాల్గొని పిల్లలతో ఆట పోటీల్లో పాల్గొని పిల్లలకు ఉత్తేజాన్ని ఇవ్వడం జరిగింది క్రీడల యొక్క ఉపయోగాలు తెలియజేయడం జరిగింది అదేవిధంగా క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం అందించారు స్టాప్ మీటింగ్ నిర్వహించి పాఠశాల అభివృద్ధికి తీసుకోవాల్సిన అంశాలు తెలియజేసి ఎన్రోల్మెంట్ పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని పాఠశాల సిబ్బందికి తెలియజేయడం జరిగింది

# క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు రూ. 10 లక్షలు అందించిన మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి.



క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు రూ. 10 లక్షసంగారెడ్డి జూన్ 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....సంగారెడ్డి మండలంలో తాళ్లపల్లి లో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన హరి ప్రసాద్ కు సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి. రూ. పదిలక్షల ఆర్థిక సాయంని గురువారం అందజేశారు. జగ్గారెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబంలో ఎవరికైనా క్యాన్సర్ ఉంటే తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. జగ్గారెడ్డి గత కొన్ని రోజుల క్రితం కూడా ముగ్గురు క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు సహాయం అందజేశారు. పెద్ద మనసున్న జగ్గారెడ్డికి అందరూ రుణపడి ఉండా లని కోరుకుంటూ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వారందరూ తెలపడం జరిగినది. మంచి మనసుతో ఎవరికైనా క్యాన్సర్ ఉంటే తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు. అందించిన మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి.

# విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో టీచర్ మృతి



సంగారెడ్డి జూన్ 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.......సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ జీవశాస్త్రం స్కూల్ అసిస్టెంట్ అయినటువంటి, మధుసూదన్ గుండెపోటుతో గురువారం మృతి చెందాడు. గుండెపోటు రాగానే మధుసూదన్ ను సంగారెడ్డి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు రైతులు ధృవీకరించారు. పాఠశాలలో ఉపాధ్యాయుడు మృతి చెందడంతో విషాదఛాయలు అలుముకున్నాయి. ఒక మంచి టీచర్ను కోల్పోయామని విద్యార్థులు ఉపాధ్యాయుడు అలుముకున్నటువంటి విషాద ఛాయాలను విద్యార్థుల పాటు ఉపాధ్యాయులు కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణం అనేది ఈ రూపంలో వస్తుంది ఎవరికి తెలువదు కనుక మధుసూదన్ గుండెపోటు రావడం అందర్నీ ఆశ్చర్యపరిచే విధంగా ఉందని చెప్పుకోవచ్చు.

# మద్యం మత్తులో బైక్ దగ్నం...



మల్యాల, జూన్ 19(తెలంగాణ పత్రిక) బైక్ స్టార్ట్ కాకపోవడంతో విసిగి చెందిన యువకుడు బైక్ దగ్ధం చేసిన ఘటన మండలంలోని రాజారం గ్రామంలో చోటుచేసుకుంది. సలీం అనే యువకుడు మద్యం సేవించి మద్యం మత్తులో తన పల్సర్ బైక్ పై పెట్రోల్ పోసి నిప్పు అంటించాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. కట్టన స్థలానికి చేరుకున్న పోలీసులు బ్లూ కోర్టు సిబ్బంది సురేష్, నర్సింగరావు, ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పారు. ఈ ప్రమాదానికి గల కారణాలు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఇండస్ యూనివర్స్ స్కూల్ ని తక్షణమే సీజ్ చేయాలి

**- ప్రైవేట్ పాఠశాల కుమ్ముకొస్తున్నారు విద్యాధికారులపై చర్యలు తీసుకోవాలి ఏఐఎస్ఎఫ్ డిమాండ్**






జహీరాబాద్ ప్రతినిధి జూన్ 19 (తెలంగాణ పత్రిక)జహీరాబాద్ పట్టణంలోని ఇండస్ యూనివర్స్ పాఠశాల ముందు గురువారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తురెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు మరియు స్కూల్ బ్యాగ్స్ యూనిఫార్మ్ ఏదేచ్ఛగా వ్యాపారం చేస్తూ ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నప్పటికీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ప్రైవేటు పాఠశాలకు అండగా ఉంటూ విద్యావ్యవస్థను నిర్వీర్య పరుస్తున్నారని మండిపడ్డారు అంతేకాకుండా ప్రవేటు పాఠశాలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అడ్మిషన్ ఫీజు కూడా ఉండరాదని ఉన్నప్పటికీ లక్షల రూపాయలు ఫీజులు మరియు అడ్మిషన్ ఫీజులు యూనిఫాంలో పేర్లతో పేద విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద ముక్కు పిండి వసూలు చేస్తున్నారని మండిపడ్డారు మరియు అంతేకాకుండా ప్రైవేట్ పాఠశాల బస్సుల్లో ప్రతి బస్సులో మెడికల్ కిట్టు మరియు ఫైర్ కిట్టు సంబంధించినటువంటి మరియు క్లీనర్స్ కి లేబర్ సర్టిఫికెట్ ఉండాల్సిన నిబంధనలను పట్టించుకోకుండా ఎవరిని పడితే వారిని పెట్టుకుని విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు కావున పై అధికారులు స్పందించి ఈ పాఠశాలపై చర్యలు తీసుకొని పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అశోక్ అభిషేక్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు


# పట్టా పాస్ బుక్ కలిగిన ప్రతి రైతుకు రైతుబంధు



వెల్దుర్తిమండలం, జూన్, 19 (తెలంగాణ పత్రిక): మండల వేసే అధికారి ఝాన్సీ కొత్త పట్టా పాస్ పుస్తకం కలిగిన రైతులు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలని వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ సూచించారు. జూన్ 5వ తేదీ లోపు కొత్త పట్టా పాస్ పుస్తకం కలిగిన రైతులు 20వ తేదీ లోపు వ్యవసాయ శాఖ కార్యాలయంలో తమ వివరాలను అందజేయాలని సూచించారు. రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకున్నా రైతులకు ప్రభుత్వం నుండి ఎకరాకు 12 వేల రూపాయలు మంజూరు అవుతాయని

# నేటితో ముగిసిన రెవెన్యూ సదస్సులు

**భూ భారతిని సద్వినియోగం చేసుకోవాలి తాహశీల్దార్ పులి సాంబశివుడు,**




కల్లూరు జూన్ 19(తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంపై అవగాహన కల్పిస్తూ నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల గడువు నేటితో ముగియనున్నదని రైతులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాహశీల్దార్ పులి సాంబశివుడు కోరారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు జూన్ 3 నుండి 20వ తారీకు వరకు షెడ్యూల్ ప్రకారం గ్రామాల వారిగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులలో రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు.కానీ 20వ తారీఖుతో రెవెన్యూ సదస్సుల గడువు ముగియడంతో ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోనట్లయితే వెంటనే దరఖాస్తు చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం చేసుకోగలరని సూచించారు. ఇప్పటికే తమ గ్రామాల్లో రెవెన్యూ సదస్సు ముగిసినట్లయితే మండల కేంద్రంలోని తాహశీల్దార్ కార్యాలయానికి వచ్చి రెవెన్యూ అధికారులను సంప్రదించగలరని తెలియజేశారు.

# ముస్తాబాద్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన టాస్క్ ఫోర్స్ బృందం





ముస్తాబాద్ ప్రతినిధి జూన్ 19 (తెలంగాణ పత్రిక)ముస్తాబాద్ మండల కేంద్రములో టాస్క్‌ఫోర్స్ బృందం మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు, ముస్తాబాద్ మండల ఎస్ఐ గణేష్, తంగళపల్లి మండల వ్యవసాయ అధికారి సంజీవ్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయిన నేపథ్యంలో,మండలం లోని వివిధ విత్తనాలు,ఎరువులు మరియు పురుగుమందుల దుకాణాలని తనిఖీ చేసారు.ఈ సందర్భంగా లైసెన్స్‌లు, స్టాక్ రిజిస్టర్లు,బిల్ బుక్కులు తనిఖీ చేసారు మరియు సరిగ్గా నిర్వహించాలి అని హెచ్చరించారు.అదే విదముగా డీలర్లు నకిలి విత్తనాలు,ఎరువులు, పురుగుమందులు అమ్మకూడదని, రైతులకు ఉపయోగ పడేవి మాత్రమే అమ్మవలెను అని సూచించారు.రైతులు రశీదు లేకుండ ఎరువులు, విత్తనములు కొనకూడదు అని తెలియజేసారు మరియు ఎక్కడైనా అక్రమంగా ఎరువులు, విత్తనాలు నిల్వ చేసినా, విక్రయించినా తమ దృష్టికి తీసుకు రావాలి అని సూచించారు.

## దశ దిన కర్మ కార్యక్రమానికి బియ్యాన్ని అందచేసిన బిజెపి పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట జూన్ 19 తెలంగాణ పత్రిక ర్సంపేట మండలం ఆకుల తండా గ్రామానికి చెందిన గోపు సందీప్ తండ్రి గోపు దుడయ్య దశ దిన కర్మ కార్యక్రమానికి 50 కేజీల బియ్యాన్ని అందచేసి,దూడయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి .ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తాళ్ళపెల్లి రాము , బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ ,బానోత్ రమేష్ ,ఉపాధ్యక్షులు బోయిని సుధాకర్ ,బుసాని నితిన్ ,భూక్యా మల్లేష్ ,మహేందర్ ,బుర్ర శ్రీకాంత్ ,బోయిని రమేష్ తదితరులు పాల్గొన్నారు%ొ

# శిథిలావస్థకు చేరుకున్న వాటర్ ట్యాంక్



తల్లాడ,(తెలంగాణపత్రిక) జూన్ 19 తల్లాడ మండలం లో నారాయణపురం గ్రామంలో జింకలగూడెం కాలనీ పాత వాటర్ ట్యాంక్ శిధిలావస్థకు చేరుకుంది . దాని యొక్క పిల్లర్స్ మరియు ట్యాంక్ యొక్క పెచ్చులు ఊడి సువ్వలు కనిపిస్తున్నాయి వాటర్ కూడా లీక్ అవుతుంది. ఇలా ఉండడం వల్ల ట్యాంక్ పక్కన ఉన్న నివసిస్తున్న ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు, అలాగే వాటర్ ట్యాంక్ పైప్ లైన్స్ పగిలినందున వాటర్ లీకేజ్ అవటం వలన పక్కన ఉన్న ఇళ్లలోకి నీరు రావడం జరుగుతుంది. ఇలా నిరంతరం నీరు రావడం వల్ల అక్కడ అనారోగ్యన బారిన పడుతున్నారు . పక్కన అంగన్వాడి స్కూల్ ఉన్నందున చిన్న పిల్లలు తిరుగుతున్నారు . ఈ క్షణం ఎలాంటిదో ఊహించలే రు కాబట్టి అధికారులు విజిట్ చేసి వాటర్ ట్యాంక్ ను కూల్చివేయాలని అక్కడ ప్రజలు తెలియజేస్తున్నారు.

# పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేయాలి పాతూరి ప్రభాకర్ రెడ్డి



మేడ్చల్ జూన్ 19 (తెలంగాణ పత్రిక):– భారతీయ జనతా పార్టీ మేడ్చల్ మున్సిపాలిటీ నూతన కమిటీ సభ్యులను సన్మానించిన మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ మాజీ ప్రధాన కార్యదర్శి లవంగ శ్రీకాంత్ భారతీయ జనతా పార్టీ మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి ప్రధాన కార్యదర్శిగా కానుకంటి వంశీ విజయ్ వంజరి, జకట ప్రేమ్ దాస్, ఉపాధ్యక్షులుగా మైసరి రాజు, సర్వేశ్వర రెడ్డి, కోశాధికారిగా తాళ్ళపల్లి ఉపేందర్ గుప్త, కార్యవర్గ సభ్యులుగా శ్రీపాల్ రెడ్డి ఎన్నికైన సందర్భంగా వారిని శాలువాలతో సన్మానించి బిజెపి పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన కార్యవర్గ కమిటీ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోతూ హరిబాబు రెడ్డి, అవినాష్ చారీ, బొజ్జ రాఘవ రెడ్డి, బొజ్జ వంశీ రెడ్డి, జకట బాబు రాజు, ఎన్.ఎస్.గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 2 కోట్ల ఇరవై లక్షల రూపాయల నిధుల వ్యయంతో బీటీ రోడ్డు పనులు

**- శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**







అబ్దుల్లాపూర్ మెట్ జూన్19 ( తెలంగాణ పత్రిక):–అబ్దుల్లాపూర్ మెట్ మండలం బాటసింగారం గ్రామంలో కమాన్ నుండి కొత్తగూడెం చౌరస్తా వరకు సుమారు (2.20) రెండు కోట్ల ఇరవై లక్షల రూపాయల నిధుల వ్యయంతో చేపట్టిన బీటీ రోడ్డు పనులకు ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గురువారం రోజు శంకుస్థాపన చేశారు.కాంగ్రెస్ పార్టీ అగ్రనేత లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కేక్ ను కట్ చేసి రాహుల్ గాంధీ కి జన్మదిన శు భాకాంక్షలు తెలపడం జరిగింది.అనంతరం బాటసింగారం ప్రభుత్వ పాఠశాల పక్కన ఉన్న వాసవి సాయి శ్రీనివాస దేవాలయం 3 వ వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి విచ్చేసి ప్రత్యేక పూజలలో పాల్గొనడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,వైస్ చైర్మన్ భాస్కర చారి పలువురు మాజీ ప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.